


www.navabhoomi.in | epaper.navabhoomi.in
RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 15 ఆదివారం | జూన్, 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 271
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Kumarambheem, Warangal, Nalgonda, Mahabubnagar, Medak, Nizamabad, Krishna, Guntur, Easrt Godavari, West Godavari, Prakasam, Nellore, Srikakulam, Vizianagaram, Visakhapatanam, Kurnool, Chittoor, Kadapa, and Anantapur




# ఫీజుల దందాకు చెక్

- ఇంజినీరింగ్ కాలేజీలపై సీఎం రేవంత్ రెడ్డి కొరడా
- ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
- ప్రతిసారీ ఫీజులు పెంచడంపై అధికారులను ప్రశ్నించిన ముఖ్యమంత్రి
- ఫీజుల ఖరారుపై లోతైన, శాస్త్రీయ అధ్యయనం చేయాలని ఆదేశం
- గత ప్రభుత్వ విజిలెన్స్ నివేదికలపైనా ఆరా తీసిన సీఎం
- ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చట్టంపై సీఎం సానుకూలత
- జులైలో కౌన్సెలింగ్, నెలరోజుల్లో ఫీజుల ఖరారుపై నెలకొన్న సందిగ్ధత



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

ఈ రోజుల్లో పిల్లల చదువుకు అయ్యే ఖర్చు అంతా ఇంతా కాదు. ఈ చదువులకు అంతంత ఫీజులు కట్టలేక పిల్లలను స్కూలు కాలేజీలకు పంపడమే మానేస్తున్నారు తల్లిదండ్రులు. ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలలో ఫీజులు ఇష్టాను సారంగా ఆయా యాజమాన్యాలు పెంచుకుంటు పోతుండటంతో మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విద్య అందకుండా పోతోంది. నాణ్యమైన విద్య సంగతి అటుంచితే అసలు అధిక ఫీజులతో విద్యార్థులను పాఠశాలలకు పంపాలంటేనే తల్లిదండ్రులు జంకుతున్నారు. దీంతో లిటరసీ రేటు తగ్గే అవకాశాలున్నాయి. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చుదామంటే అక్కడి పరిస్థితులు ఇంకా మెరుగుపడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. తాజాగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రతి సంవత్సరం పెరుగుతున్న ఫీజుల పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఫీజుల పెంపు ఇలాగే కొనసాగితే, కన్వీనర్ కోటా సీట్లలో కూడా విద్యార్థులు చేరడానికి వెనుకాడతారని సీఎం వ్యాఖ్యానించినట్లు సమాచారం. శుక్రవారం విద్యాశాఖ అధికారులతో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో ఈ అంశంపై సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు.

**ప్రతీసారీ ఈ ఫీజు పెంపు ఏంటి..?**

శుక్రవారం విద్యాశాఖ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న మూడేళ్ల (2025-26, 2026-27, 2027-28)కు ఇంజినీరింగ్ కళాశాలలకు కొత్త ఫీజుల ఖరారుపై రూపొందించిన నివేదికను అధికారులు సీఎంకు అందజేశారు. నివేదికను పరిశీలించిన సీఎం, ఫీజుల పెంపునకు గల కారణాలపై సూటి ప్రశ్నలు సంధించారు. "ఫీజుల పెంపునకు ప్రాతిపదిక ఏమిటి? ప్రతీసారీ ఎందుకు పెంచుకుంటున్నారు? వారు (కళాశాలలు) అందిస్తున్న విద్యా నాణ్యత ఎంత? నిబంధనలు పాటిస్తున్నారా.. లేదా?" అని నిలదీసినట్లు తెలిసింది. విద్యార్థులపై భారం పడకుండా, కళాశాలల నాణ్యతకు రాజీ పడకుండా ఫీజుల విషయంలో ఒక స్పష్టమైన విధానాన్ని రూపొందించాలనేది సీఎం ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. ప్రైవేట్ పాఠశాలల ఫీజులపైనా చట్టం?

సమీక్షలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. దీనిపై అధికారులు మాట్లాడగా, ఇంజినీరింగ్ విద్య తరహాలోనే ప్రైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణపై కూడా ఒక సమగ్ర చట్టం రూపొందించాలని, దీనిపై లోతైన అధ్యయనం చేయాలని సీఎం సూచించినట్లు సమాచారం. విద్య అందరికీ అందుబాటులో ఉండాలనే ప్రభుత్వ ఆకాంక్ష దీని ద్వారా స్పష్టమవుతోంది. కేవలం ఆర్థిక అంశాలనే కాకుండా, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల అర్హతలు, ల్యాబ్స్, ప్లేస్‌మెంట్ రికార్డులు వంటి నాణ్యతా ప్రమాణాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీఎం ఈ సందర్భంగా సూచించినట్లు సమాచారం.

## మరోసారి సిట్ విచారణకు ప్రభాకర్ 2

## 274 విమాన ప్రమాద మృతుల సంఖ్య



2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదానికి గురైన విషయం అందరికీ తెలిసిందే. ఈ ఘటనలో ఇప్పటికే 265 మంది ప్రాణాలు కోల్పోయినట్లు శుక్రవారం రోజ తెలియగా.. ఇప్పుడా సంఖ్య మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గడిచిన 24 గంటల్లో 9 మంది మరణించగా.. ఆ సంఖ్య 274కు చేరుకున్నట్లు తాజాగా అధికారులు వెల్లడించారు. ఇందులో విమానంలో ప్రయాణించిన 229 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు, 10 మంది సిబ్బంది ఉన్నారు. అలాగే నివాస ప్రాంతాలకు, మెడికల్ కాలేజీ విద్యార్థులు కలుపుకుని 35 మంది చనిపోయారు.


274కి చేరుకున్న విమాన

### నేడు టాలీవుడ్ ప్రముఖులతో

# చంద్రబాబు భేటీ

- టాలీవుడ్ ప్రముఖుల భేటీకి సిద్ధమవుతున్న ఏపీ సీఎం చంద్రబాబు
- ముందుగా పవన్ కళ్యాణ్‌తో భేటీ
- థియేటర్ సమస్యలపై ప్రధానంగా చర్చ
- సినీ పరిశ్రమ - ప్రభుత్వం మధ్య సహకారం పెంపునకు కృషి

2



**అమరావతి-నవభూమి ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు రేపు (జూన్ 15, ఆదివారం) సాయంత్రం 4 గంటలకు భేటీ కానున్నారు. ఈ సమావేశానికి సినీ పరిశ్రమకు చెందిన 35 నుంచి 40 మంది ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది. సమావేశానికి ముందు వారు మొదట రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కలవనున్నారు. అనంతరం ఆయనతో కలిసి సీఎం చంద్రబాబు నివాసానికి వెళ్లి చర్చల్లో పాల్గొననున్నారు. ఈ భేటీలో ఏపీ చిత్ర పరిశ్రమకు సంబంధించిన పలు కీలక అంశాలు చర్చకు రానున్నట్టు తెలిస్తోంది. గత కొంతకాలంగా సినీ ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య పర్సంటేజీ వ్యవహారంపై చర్చలు నడుస్తున్నాయి. అద్దెల రూపంలో మూవీలను ప్రదర్శించడం సాధ్యం కావడం లేదని ఎగ్జిబిటర్లు అంటుంటే.. పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే సినిమా థియేటర్ల బంద్ కు పిలుపునివ్వడం.. ఆ తర్వాత బంద్ నిర్ణయాన్ని వాయిదా వేయడం జరిగాయి. %కూశ్రీంశీ =ము౦% "సంగారెడ్డిలోని పురాతన పాఠశాలలో పవన్ కుమారుడు అడ్మిషన్.. కారణం ఇదేనా..?" థియేటర్ల బంద్ అంశంపై పవన్ కళ్యాణ్ ఇప్పటికే తీవ్రంగా స్పందించారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారైనా సీఎం చంద్రబాబుని కలిశారా?" అని సినీ ప్రముఖులను ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే పవన్ సినిమాకి కావాలనే అడ్డంకులు సృష్టించడం కోసం ఆ నలుగురు అలా ప్లాన్ చేశారని కూడా టాలీవుడ్ లో గుసగుసలు వినిపించాయి. పలువురు నిర్మాతలు సైతం ఆ నలుగురం మేము కాదంటూ ఓపెన్ గానే స్టేట్ మెంట్స్ ఇచ్చారు. తర్వాత ముఖ్యంగా థియేటర్ల పరిస్థితి, మౌలిక సదుపాయాలపై ఇటీవల సినిమాటోగ్రఫీ శాఖ ఆదేశాల మేరకు అధికారులు పలు థియేటర్లలో తనిఖీలు చేపట్టారు. ఈ పరిస్థితుల్లోనే ఏపీలో చిత్ర పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య సహకారం పెంపొందించేందుకు ఈ సమావేశం కీలకం కానుంది. సీఎం సూచన మేరకు మంత్రి కందుల దుర్గేష్ సినీ ప్రముఖులకు ఆహ్వానం పంపారు. సమావేశం అనంతరం ఆయన ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఇక ఈ సమావేశానికి హాజరయ్యే వారిలో దర్శకులు బోయపాటి శ్రీనివాస్, త్రివిక్రమ్ శ్రీనివాస్, ఎస్.ఎస్. రాజమౌళి, నాగ అశ్విన్‌లు ఉంటారని సమాచారం. అలానే నిర్మాతల్లో అశ్వినీదత్, దిల్‌రాజు, అల్లు అరవింద్, డివివి దానయ్య, కేవీ రామారావు హాజరు కానున్నారు. నటుల్లో నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి వెంకటేశ్, మంచు మనోజ్, ఆర్.నారాయణమూర్తి, సీనియర్ నటుడు సుమన్, నేచురల్ స్టార్ నాని ఉంటారని భావిస్తున్నారు. అలానే ఇంకా పలువురు ప్రముఖులు సమావేశంలో

### గద్దర్ ఫౌండేషన్‌కు తెలంగాణ ప్రభుత్వం చేయూత..

# రూ.3 కోట్లు మంజూరు



- సీఎం రేవంత్ రెడ్డి నిధుల కేటాయింపునకు ఆమోదం
- గద్దర్ ఆశయాలు, సాంస్కృతిక సేవపై పరిశోధనలకు మద్దతు
- గద్దర్ జయంతి, స్మారక ప్రాజెక్టులకు ఈ నిధుల వినియోగం
- ప్రజా గాయకుడి పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యం

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

ప్రముఖ విప్లవ కవి, వాగ్గేయకారుడు, దివంగత గద్దర్ సేవలను గౌరవిస్తూ ఆయన ఆశయాలను సజీవంగా ఉంచే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గద్దర్ ఫౌండేషన్‌కు మూడు కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధుల కేటాయింపునకు ఇటీవలే ఆమోదముద్ర వేశారు. గద్దర్ భావజాలాన్ని పరిరక్షించడం, ఆయన ఆలోచనలు, సాంస్కృతిక ప్రభావంపై పరిశోధనలను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ నిధులను గద్దర్ ఫౌండేషన్ చేపట్టే వివిధ కార్యక్రమాలకు వినియోగించనున్నారు. ముఖ్యంగా గద్దర్ స్ఫూర్తిని కొనసాగించే పరిశోధన

# అంతరిక్షంలోకి శుభాంశు

- భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు సిద్ధం
- ఈనెల 19న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణం
- ఆగ్జియమ్-4 వాణిజ్య మిషన్‌లో పైలట్‌గా శుక్లా
- స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ ద్వారా నింగిలోకి
- సాంకేతిక సమస్యల వల్ల పలుమార్లు వాయిదా పడిన ప్రయోగం ఇస్రో సహకారంతో ఈ చారిత్రక మిషన్

2



**న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి**

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షంలోకి పయనం కానున్నారు. ఆగ్జియమ్-4 (యాక్స్-4) వాణిజ్య అంతరిక్ష యాత్రలో భాగంగా ఆయన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐ.ఎస్.ఎస్) వెళ్లనున్నారు. పలుమార్లు వాయిదా పడిన ఈ ప్రయోగాన్ని ఈనెల 19న చేపట్టేందుకు సర్వం సిద్ధమైంది. ఈ యాత్ర విజయవంతమైతే రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా శుభాంశు శుక్లా చరిత్ర సృష్టిస్తారు. ఆగ్జియమ్ స్పేస్ సంస్థ, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సహకారంతో ఈ యాత్రను నిర్వహిస్తోంది. స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ద్వారా ఈ ప్రయోగం జరగనుంది. నలుగురు సభ్యుల బృందంలో

# జీ7 సమ్మిట్‌కు ప్రధాని మోడీ

- 5 రోజుల పాటు 3 దేశాల పర్యటన
- ముందుగా సైప్రస్‌కు వెళ్లనున్న ప్రధాని
- కెనడాకు చేరుకుని జీ7 సమ్మిట్‌కు హాజరు
- 18న క్రొయేషియాకు వెళ్లి భారత్‌కు

2



**న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి**


ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపటి నుంచి ఐదు రోజుల విదేశీ పర్యటనకు బయలుదేరనున్నారు. 3 దేశాలలో పర్యటించనున్నారు. ప్రధాని ముందుగా సైప్రస్‌కు వెళ్తారు. అక్కడ వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఆ తర్వాత కెనడాకు చేరుకుని జీ7 సమ్మిట్‌లో పాల్గొననున్నారు. దీనితో పాటు ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం చర్చలు జరపనున్నారు. పర్యటన మూడో దశలో ప్రధాని మోడీ జూన్ 18న క్రొయేషియాకు వెళ్లి జూన్ 19న భారత్‌కు తిరిగి రానున్నారు.

ప్రధాని మోడీ జూన్ 15 నుంచి 19 వరకు విదేశీ పర్యటనలో ఉండనున్నారు. రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్, కెనడా, క్రొయేషియాను అధికారికంగా సందర్శించనున్నారు. ఈ పర్యటన మూడు దేశాలతో భారత ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి, యూరోపియన్

### ప్రపంచ టాప్-20 కుబేరుల జాబితాలో

# మనవాళ్లు

- తాజాగా ప్రపంచ కుబేరుల జాబితాను విడుదల చేసిన బ్లూమ్‌బర్గ్
- బ్లూమ్‌బర్గ్ ప్రపంచ కుబేరుల జాబితాలో 17, 20 స్థానాల్లో ముఖేశ్ అంబానీ, గౌతమ్ ఆదానీలు



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

ప్రపంచ కుబేరుల జాబితాలో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ మరోసారి సత్తా చాటారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ జాబితాలో టాప్ 20లో ముఖేష్ అంబానీ, ఆదానీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ గౌతమ్ ఆదానీలు స్థానాలు దక్కించుకోగా, టాప్ 100లో తొమ్మిది మంది భారతీయ వ్యాపార దిగ్గజాలు చోటు దక్కించుకున్నారు. ప్రతి ఏటా బ్లూమ్‌బర్గ్ ప్రపంచ కుబేరుల జాబితాను విడుదల చేస్తుంది. ఈ క్రమంలో ఈ ఏడాది బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ జాబితాను తాజాగా విడుదల చేసింది. బ్లూమ్‌బర్గ్ ఇండెక్స్ 500 అత్యంత ధనవంతుల జాబితాలో భారతదేశం నుంచి ముఖేష్ అంబానీ (17వ స్థానం), గౌతమ్ ఆదానీ (20), శివనాడార్ (41), షాపూర్ మిస్త్రీ (52), సావిత్రి జిందాల్ (59), అజీమ్ ప్రేమ్ జీ (69), సునీల్ మిట్టల్ (73), దిలీప్ సంఘ్వీ (79), లక్ష్మీ మిట్టల్ (86వ స్థానం)లు వంద స్థానాల్లోపు ఉన్నారు.

### నీట్ యూజీ

# ఫలితాలు

- 100లోపు ర్యాంకులతో సత్తాచాటిన తెలుగు రాష్ట్రాల విద్యార్థులు




2


**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు గత నెల నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్- యూజీ) ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శనివారం విడుదల చేసింది. అంతకు ముందు ఫైనల్ కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) శనివారం ఉదయం విడుదల చేసింది. ఆ తర్వాత కొన్ని గంటలకే తుది ఫలితాలను ఎన్టీఏ రిలీజ్ చేసింది. అభ్యర్థులకు మెయిల్స్ ద్వారా స్కోర్ కార్డులు అందుతున్నట్లు తెలుస్తోంది. నీట్ యూజీ 2025 పరీక్ష రాసిన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ https://neet.nta.nic. in/ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చని ఎన్టీఏ వెల్లడించింది. ఈ ఫలితాల్లో రాజస్థాన్‌కు చెందిన మహేశ్ కుమార్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఉత్కర్ష్ అవదియా రెండో ర్యాంకు, మహారాష్ట్రకు చెందిన క్రిషాంగ్ జోషి మూడో ర్యాంక్, ఢిల్లీ-ఎన్సీటీకి చెందిన మృణాల్ కిషోర్ ఝా నాలుగో ర్యాంక్, అవికా అగర్వాల్ ఐదో ర్యాంక్ సాధించారు. ఇక ఈ ఫలితాల్లో తెలంగాణ విద్యార్థులు టాప్ 100లో పలు ర్యాంకులను సాధించారు. జీవన్ సాయికుమార్ 18వ ర్యాంక్.. షణ్ముఖ నిషికాంత్ అక్షింతల 37వ ర్యాంక్, ఎం వరుణ్ 46వ ర్యాంక్, వై షణ్ముఖ్ 48వ ర్యాంక్, విదిశా మాజీ 95వ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఏపీకి చెందిన కార్తీక్ రామ్ కిరిటి 19వ ర్యాంకు, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంక్, దేశిన

# జీరో కరెప్షన్ ఏపీ లక్ష్యం..

- 10 ప్రధాన ప్రజా సమస్యలపై ఫోకస్
- అవినీతిపై యుద్ధం ప్రకటించిన చంద్రబాబు
- ఏ అధికారి అయినా చట్టానికి లోబడాల్సిందే
- ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో
- ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సీఎం సమీక్ష

2

**అమరావతి-నవభూమి ప్రతినిధి**



ప్రభుత్వం అవినీతిని అరికట్టేందుకు కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎవరు అవినీతికి పాల్పడినా వారిపై తక్షణ విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించారు.

జీరో కరెప్షన్ ఏపీ లక్ష్యంగా ప్రభుత్వం

# కేసీఆర్‌కు అస్వస్థత

- కేసీఆర్‌కు రెండో రోజూ ఏఐజీలో వైద్య పరీక్షలు
- ప్రముఖ వైద్యులు డా. నాగేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణ

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**



2

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శనివారం వైద్య పరీక్షల నిమిత్తం గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజీ) ఆసుపత్రికి వెళ్లారు. సాధారణ ఆరోగ్య తనిఖీలలో భాగంగా ఆయన

### 27 ఏళ్ల తర్వాత చరిత్ర

# సృష్టించిన సౌతాఫ్రికా

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

27 ఏళ్లుగా ప్రపంచ కప్‌లలో దక్షిణాఫ్రికా జట్టు ప్రతిసారి అన్‌లక్కీ టీం అనే పేరుతో కొనసాగింది. కానీ తాజాగా ఆ ట్యాగ్‌కు చెక్ పెట్టింది సౌతాఫ్రికా జట్టు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా తర్వాత తాజాగా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలుచుకున్న మూడో జట్టుగా సౌతాఫ్రికా చరిత్ర సృష్టించింది. ఇది కేవలం విజయం మాత్రమే కాదు. అనేక ప్రతి కూలతలను చీల్చేసి రికార్డుల్ని తిరగరాసింది.



2


# 30 వరకే రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తాం..



**హైదరాబాద్-నవభూమి:**ంషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి వనజాతారెడ్డిస్పష్టం చేశారు. శుక్రవారం బాలాపూర్‌లోని రేషన్‌షాపును సందర్శించిన ఆమె మాట్లాడుతూ ఈ సారి మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్నందున తమకు బియ్యం దొరుకుతుందో లేదోనని వినియోగ దారులు ఆందోళన చెందుతున్నారని, ఎవరికీ ఎలాంటి ఆందోళన అవసరం లేదని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ నెలాఖరు వరకు షాపుల్లో సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.

ఈనెల 15వ తేదీ వరకు మాత్రమే బియ్యం పంపి ణీ ఉంటుందంటూ జరుగుతున్న పుకార్లు నమ్మవద్దని, ఈ నెలంతా బియ్యం పంపిణీ కచ్చితంగా జరుగుతుందని వనజాతారెడ్డి తెలిపారు. వదంతులు నమ్మి ఒకేసారి షాపుల వద్దకు గుంపులుగా రావాల్సిన అవసరం లేదని, నెలాఖరు దాకా ఎప్పుడైనా సరకులు తీసుకోవచ్చని ఆమె చెప్పారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం బాలాపూర్ మండ ల అధ్యక్షుడు టేకుల శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నవ వార్త



# మహిళ మర్డర్ మిస్టరీ వీడింది..



**వరంగల్-నవభూమి:**వరంగల్‌లో జరిగిన ఓ వృద్ధురాలి మర్డర్ మిస్టరీని పోలీసులు చేధించారు. కొడుకే సవతితల్లిని హత్య చేసినట్లుగా గుర్తించారు.. ఆస్తి వివాదమే హత్యకు కారణమని తేల్చిన పోలీసులు నిందితుడని అరెస్టు చేసిన రిమాండ్‌కు పంపారు. ఈ హత్య హనుమకొండ శివారులోని పెగడపల్లి గ్రామంలో జరిగింది.. రెండు రోజుల క్రితం సరోజన అనే మహిళ పై గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో దాడిచేసి అతికిరాతంగా నరికిచంపారు. వృద్ధురాలిని ఎవరు చంపి ఉంటారో విచారణ చేపట్టిన పోలీసులు.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.. చివరకు కొడుకే ఆస్తికోసం పథకం ప్రకారం సవతి తల్లిని హత్య చేశాడని గుర్తించారు.. నిందితుడు జైపాల్ రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.అయితే ఆస్తి కోసం సవతితల్లి పట్ల కొడుకు ప్రవర్తించిన తీరే ఈ హత్యకు కారణమని పోలీసులు గుర్తించారు.. నిందితుడు జైపాల్ రెడ్డి తల్లి వనమ్మ అతని చిన్నతనంలోనే చనిపోయింది.. ఆ తర్వాత తండ్రి శ్రీనివాసరెడ్డి సరోజన అనే మహిళను రెండో పెళ్లి చేసుకున్నాడు.. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు. మొదటిభార్య కొడుకు జైపాల్ రెడ్డి పట్ల పట్టింపు లేకపోవడంతో ఈ కుటుంబంలో కలహాలు కొనసాగుతున్నాయి.తండ్రి శ్రీనివాస్ రెడ్డి పేరిట ఉన్న ఆస్తిలో మూడున్నర ఎకరాలు తన ఇద్దరు బిడ్డల పేరిట రాసి ఇచ్చినట్లుగా పోలీసులు గుర్తించారు. మిగిలిన కొంతభాగం భూమి కనీసం తనకు కౌలు చేసుకోవడానికి కూడా సవతి తల్లి అంగీకరించకపోవడంతో కక్షపెంచుకున్న జైపాల్ రెడ్డి సవతితల్లిని పక్కా ప్లాన్ ప్రకారం గొడ్డలితో నరికి చంపినట్లు పోలీసులు గుర్తించారు. హత్య అనంతరం పరారీలో ఉన్న జైపాల్ రెడ్డిని పోలీసులు అరెస్టుచేసి మీడియా ముందు హాజరుపరిచారు. సవతితల్లి తనను పట్టించుకోకపోవడం, ఆస్తి మొత్తం తన బిడ్డలకే రాసి ఇవ్వడం వల్లనే జైపాల్ రెడ్డి హత్యకు పాల్పడినట్లుగా హనుమకొండ ఏసీపీ నరసింహరావు ప్రకటించారు.. నిందితుడు ఉపయోగించిన గొడ్డలి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

# నాడు ఒకే ఒక్క విద్యార్థిని.. నేడు అదే స్కూలుకు బ్రాండ్ అంబాసిడర్..!



**ఖమ్మం-నవభూమి:**నాడు స్కూలులో ఒకే ఒక విద్యార్థిని.. ఒక్క విద్యార్థితో నడుస్తున్న ఆ ప్రభుత్వ పాఠశాలను మూతపడకుండా కాపాడి నిలిపింది. నేడు అదే పాఠశాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. నాడు ఆ పాఠశాలలో ఒకే ఒక విద్యార్థిని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సహకారంతో ఆ పాఠశాలకు మహర్దశ కలిగించింది. ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా కలెక్టర్ ఆ పాఠశాలకు మౌలిక వసతులు కల్పించి కార్పొరేట్ స్థాయిలో పాఠశాలను తీర్చిదిద్దారు. దీంతో బడిబాట కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు గ్రామస్తులను ఒప్పించి 12 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించడంతో ఆ పాఠశాలకు పూర్వవైభవం సంతరించుకుంది. ఆ పాఠశాలలో చదివే విద్యార్థినిని బ్రాండ్ అంబాసిడర్‌గా స్కూలు గోడలపై చిత్రాన్ని సైతం తీర్చిదిద్దారు.ఖమ్మం జిల్లా వైరా మండలం నారపనేనిపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలకు జిల్లా కలెక్టర్ సహకారంతో మహర్దశ సంతరించుకుంది. గత సంవత్సరం ఒకే ఒక విద్యార్థినితో నడిచిన పాఠశాల నేడు జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సహకారంతో పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించారు. పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది విద్యార్థులను ఆకర్షించే విధంగా పాఠశాల గోడలపై పలు చిత్రాలను వేయించారు. కోతుల బెడద నుంచి కాపాడేందుకు స్కూల్ గోడలపై సోలార్ ఫెన్సింగ్ వేయించారు. కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పాఠశాలలో ప్రారంభం రోజు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు కలిసి 12 మంది విద్యార్థులను చేర్పించారు.నారపనేనిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గత సంవత్సరం ఒకే ఒక విద్యార్థినితో ఒకే ఒక టీచర్ తో పాఠశాలను నడిపించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయకూడదని ఆదేశాలు ఇవ్వటంతో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సహకారంతో కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించడంతో గ్రామస్తుల సహకారంతో 12 మంది విద్యార్థులను చేర్పించడం జరిగిందని విద్య శాఖ అధికారి తెలిపారు. గ్రామంలోని విద్యార్థులంతా ప్రైవేట్ పాఠశాలలకు ఆకర్షితులవటంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కొరత ఏర్పడింది. జిల్లా కలెక్టర్ సహకారంతో పాఠశాలను తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు దీంతో గ్రామస్తులు సహకారంతో 12 మంది విద్యార్థులను స్కూల్లో చేర్పించడం జరిగిందని అధికారులు తెలిపారు.మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు లేకపోయినా తమ కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఉద్దేశంతోటే కుమార్తె చేర్పించామని విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు. ఒక్కరి కోసం అయినా స్కూలును నడిపించాలని మీడియా ద్వారా పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో జిల్లా కలెక్టర్ సహకారంతో స్కూలును నడిపించారని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లా కలెక్టర్ సహకారంతో 12 మంది విద్యార్థులు పాఠశాలలో నూతనంగా చేరటం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.పాఠశాలలో గత సంవత్సరం ఒక్కదానినే నాలుగవ తరగతి చదువుకున్నానని విద్యార్థిని తెలిపింది. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్యను అందిస్తారని తెలిపింది. జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సహకారంతో తమ స్కూలును కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించారని, దానివలన ఈ సంవత్సరం ప్రారంభంలో మరో 11 మంది విద్యార్థులు కొత్తగా పాఠశాలలో చేరారని తెలిపింది. కొత్తగా విద్యార్థుల చేరటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

## మరోసారి సిట్ విచారణకు ప్రభాకర్ రావు

**హైదరాబాద్-నవభూమి:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారనే కేసులో ఇప్పటికే రెండుసార్లు ఆయనను సిట్ సుదీర్ఘంగా విచారించింది. ఈ క్రమంలో మరోసారి విచారణకు రావాల్సిందిగా సిట్ నోటీసులు పంపగా.. ఈరోజు (శనివారం) జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు ప్రభాకర్ రావు చేరుకున్నారు. అనంతరం సిట్ విచారణ మొదలైంది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావు అత్యంత కీలకంగా ఉన్నారు. ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకే పనిచేశామంటూ కిందస్థాయి సిబ్బంది ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, తిరుపతి రావు, భుజంగరావు కన్ఫెషన్ స్టేట్‌మెంట్‌లో స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఎన్ని ట్రాక్టర్ల ఇసుక ఫ్రీగా ఇస్తారు?



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలోని నిరుపేదలందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద సొంత స్థలం ఉండి, ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, ఇతర బలహీన వర్గాలకు ఈ పథకంలో ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 3,500 ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. ప్రస్తుతం లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు మ్మొదలు పెట్టారు.అయితే రూ.5 లక్షలతో ప్రస్తుతం ఇంటి నిర్మాణం చేపట్టడం చాలా కష్టమైన పని. నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. నిర్మాణ భారం తగ్గించేలా.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని డిసైడ్ అయింది. ప్రతి లబ్ధిదారుడికి 8 ట్రాక్టర్ల ఇసుకను ఉచితంగా ఇవ్వనున్నారు. అయితే ఈ ఇసుకను పొందాలంటే గ్రామ కార్యదర్శి ఆమోదం తప్పనిసరి. లబ్ధిదారులు గ్రామ కార్యదర్శి నుంచి ఆమోద పత్రం తీసుకెళ్లి మండల ఎమ్మార్వో కార్యాలయంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఆ పత్రాన్ని పరిశీలించి ఎమ్మార్వో టోకెన్లు జారీ చేస్తారు. ఆ టోకెన్ల ద్వారా సమీప వాగుల్లో, ఇసుక రీచ్‌ల ద్వారా ఉచితంగా 8 ట్రాక్టర్ల ఇసుకను తీసుకోవచ్చు. అయితే ట్రాన్స్‌పోర్టు ఛార్జీలను లబ్ధిదారుడే భరించాల్సి ఉంది.ఇక ఇందిరమ్మ ఇండ్ల ఇంటి నిర్మాణానికి కేటాయించిన రూ. 5 లక్షలను నాలుగు దశల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. పునాది పూర్తయిన తర్వాత రూ. 1 లక్ష, గోడలు నిర్మించిన తర్వాత రూ. 1.25 లక్షలు, స్లాబ్ దశలో రూ. 1.75 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన మొత్తం లబ్ధిదారులకు ఇస్తారు. వచ్చే మూడున్నరేళ్లలో మరో 20 లక్షల ఇళ్లను కేటాయించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. నిర్మాణ పనులు ప్రారంభించడానికి నిధులు లేని లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గించడానికి గ్రామ సమాఖ్యలు, స్త్రీనిధి, బ్యాంక్ లింకేజీ ద్వారా రూ. 1 లక్ష వరకు రుణం అందించే ప్రణాళికలు కూడా ఉన్నాయి. కాగా, సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని తక్కువ ధరకే లభించేలా చూస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# బంగారం ఆశ చూపించి.. లక్షలు కొట్టేశారు



**కరీంనగర్-నవభూమి:** ప్రస్తుత సమాజంలో రకరకాల మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. మనిషి అత్యాశ, అమాయకత్వమే పెట్టుబడిగా కొందరు కేటుగాళ్లు నిలువుదోపిడీకి పాల్పడుతున్నారు. తాజాగా.. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ కుటుంబ పరిస్థితిని ఆసరాగా చేసుకొని ఓ ముఠా మోసానికి పాల్పడింది. ఇంటి వెనకాల బంగారం ఉందని..దాన్ని తీస్తే కష్టాలు తొలిగిపోతాయని నమ్మించి రూ.15 లక్షలతో ఉడించారు. ఈ ఘటన కరీంనగర్ జిల్లా కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. శ్రీరాములపల్లికి చెందిన గజ్జి ప్రవీణ్ తండ్రి కనకయ్య ఆర్టీసీ వేములవాడ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. పదిహేను రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో ఎడమ కాలు విరిగింది. ప్రవీణ్ తల్లి కూడా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలను గమనించిన ఓ వ్యక్తి స్వామి వేషంలో పది రోజుల క్రితం ప్రవీణ్‌ను కలిశాడు. ప్రవీణ్ ఇంట్లో పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకుని, ఇంటి పక్కనే క్వింటాల్ బంగారం ఉందని, దానిని బయటకు తీసి పూజలు చేస్తే కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగుపడుతుందని నమ్మబలికాడు. లేకపోతే తండ్రి నెల రోజులలోపు చనిపోతాడని భయపెట్టాడు. పూజల కోసం పూజా సామాగ్రి కొనుగోలు చేయాలని చెప్పి, విడతలవారీగా రూ. 3 లక్షలు, 5 లక్షలు, 10 లక్షలు... ఇలా మొత్తం రూ. 15 లక్షలు నగదును ప్రవీణ్ నుంచి ఫేక్ బాబా ముఠా వసూలు చేసింది.

ఇంటి కింద బంగారం ఉందని మాయమాటలు.. రూ. 15 లక్షలు కొట్టేసిన ఫేక్ బాబాలుడబ్బులు తీసుకున్న తర్వాత నిందితులు కొంత పూజా సామాగ్రి కొనుగోలు చేసి ఇంటి పక్కనే ఒక గొయ్యి తవ్వి, కుంకుమ, పసుపు చల్లి, అందులోంచి ఒక డబ్బాను బయటకు తీశారు. అది ప్రవీణ్‌కు ఇచ్చి, అందులో కిలో బంగారం ఉంటుందని నమ్మించారు. ఆ డబ్బాను ఇప్పుడే ఓపెన్ చేయకూడదని దేవుడి గదిలో పెట్టి పూజలు చేయాలని నమ్మించారు. అయితే, అక్కడితో ఆగకుండా, నిందితులు మరింత డబ్బు కావాలని బెదిరింపులకు పాల్పడ్డారు. లేకపోతే మీ నాన్నను ఇక్కడే చంపి పాతిపెడతామని హెచ్చరించారు. వారి బెదిరింపులకు భయపడిన ప్రవీణ్ చుట్టుపక్కల వారి వద్ద నుంచి అప్పు చేసి మరీ కొంత డబ్బు వారికి ఇచ్చాడు. అయితే ఆ డబ్బాలో ఉంది బంగారం కాదని తెలుసుకున్న ప్రవీణ్ తాను మోసపోయినట్టు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. బాధితుడు ఇచ్చిన వివరాల ఆధారంగా ఈ మోసానికి పాల్పడిన ఈర్నాల రాజు, మిరియాల దుర్గయ్య, పెనుగొండ రాజు, చల్లా అజయ్, ఈర్నాల సతీష్‌ను అరెస్ట్ చేశారు. పూజలు చేస్తామంటూ వేషాలు వేసుకుని తిరిగే నకిలీ స్వాముల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. మూఢనమ్మకాలను వీడనాడాలని, అలాంటి వారిని నమ్మవద్దని సూచించారు.

# గద్దర్ ఫౌండేషన్‌కు తెలంగాణ ప్రభుత్వం చేయూత..

**(1వపేజీ తరువాయి)**కార్యక్రమాలు, ఆయన స్మారకార్థం చేపట్టే ప్రాజెక్టులు, గద్దర్ జయంతి వంటి కార్యక్రమాల నిర్వహణకు ఈ ఆర్థిక సహాయం ఉపయోగపడనుంది. గద్దర్ రచించిన పాటలు, ఆయన చేసిన పోరాటాలు, అందించిన సృజనాత్మక సందేశాన్ని భవిష్యత్ తరాలకు చేరవేయాలనేది ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ, అణగారిన వర్గాల హక్కుల కోసం గద్దర్ చేసిన నిరంతర పోరాటానికి గుర్తింపుగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

గద్దర్ తన జీవితాంతం కుల వివక్ష, సామాజిక అన్యాయాలపై తన గళాన్ని బలంగా వినిపించారు. తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక విభాగంలో ఆయన పోషించిన పాత్ర అత్యంత కీలకమైనది. తన పాటలు, ప్రసంగాల ద్వారా సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం రగిలించడంలో గద్దర్ ముందున్నారు. 2023 ఆగస్టులో ఆయన మరణం ఒక శకానికి ముగింపు పలికినప్పటికీ, గద్దర్ ఫౌండేషన్ ద్వారా ఆయన ప్రభావం కొనసాగుతోంది. ఇప్పటికే హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో గద్దర్ స్మారక చిహ్నం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే.

గద్దర్ ఫౌండేషన్‌కు ఈ మూడు కోట్ల రూపాయల కేటాయింపు ద్వారా ఆయన ప్రబోధించిన సమానత్వం, న్యాయం, సాంస్కృతిక వైభవం వంటి విలువలను పరిరక్షించి, రాబోయే తరాలకు అందించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయంగా కనిపిస్తోంది.

# 274..విమాన ప్రమాద మృతుల సంఖ్య

**(1వపేజీ తరువాయి)**ప్రమాద మృతుల సంఖ్య.. ఇందులో ఎవరెవరున్నారంటే?

274కి చేరుకున్న విమాన ప్రమాద మృతుల సంఖ్య.. గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం మృతుల సంఖ్య 274కు చేరినట్లు అధికారులు శనివారం రోజు అధికారికంగా ప్రకటించారు. ఈ ఘోర విషాదంలో విమానంలో ప్రయాణిస్తున్న వారితో పాటు నేలపై ఉన్న స్థానిక నివాసితులు, బీజే మెడికల్ కాలేజీ ప్రాంగణంలోని వ్యక్తులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా గడిచిన 24 గంటల్లో 9 మంది మరణించగా.. మృతుల సంఖ్య 274కు చేరుకుంది. మృతుల్లో.. విమానంలో ఉన్న 241 మంది సహా నేలపై ఉన్న 35 మంది ఉన్నారు. భారత దేశ విమానయాన చరిత్రలోనే ఇది అత్యంత ఘోరమైన ప్రమాదాల్లో ఒకటిగా నిలిచింది.

గురువారం రోజు మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే కుప్పకూలింది. అయితే ప్రమాదం సమయంలో విమానంలో మొత్తంగా 242 మంది ఉన్నారు. ఇందులో 230 మంది ప్రయాణికులు కాగా.. ఇద్దరు పైలెట్లు, 10 మంది సిబ్బంది. అయితే వీరిలో ఒకే ఒక్క వ్యక్తి ప్రాణాలతో బయట పడగా.. మిగతా వారంతా చనిపోయారు. మరోవైపు విమానం నేరుగా వచ్చి జనావాసాలు, బీజే మెడికల్ కాలేజీ ప్రాగంణంలో పడిపోగా.. నేలపై ఉన్న వైద్యులు, విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు కూడా ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా కింద ఉన్న వాళ్లలో 35 మంది మరణించారు.

ఇదిలా ఉండగా ప్రమాదం జరిగిన స్థలంలో శిథిలాలను తొలగించే పనులు చురుగ్గా సాగుతున్నాయి. విమాన ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడంలో కీలకమైన బ్లాక్ బాక్స్ (ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్) శుక్రవారం రోజే లభ్యం కాగా.. అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి అసలు కారణం ఏంటనే తెలుసుకునేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ముఖ్యంగా సాంకేతిక లోపం, మానవ తప్పిదం, లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు. అలాగే మృతదేహాలన్నీ గుర్తు పట్టలేని విధంగా మారిపోగా.. వారిని గుర్తించేందుకు అధికారులు పరీక్షలు చేయిస్తున్నారు.

ందుకోసం మృతుల కుటుంబ సభ్యులు, బంధువుల దగ్గరి నుంచి శుక్రవారం రోజు పెద్ద ఎత్తున %ణచీూ% శాంపిల్స్ సేకరించారు. అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రిలో అనేక మంది వైద్య సిబ్బంది ఈ శాంపిల్స్ సేకరించగా.. బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రిలో క్యూ కట్టారు. అయితే రెండు రోజుల పాటు ఈ ప్రక్రియ కొసాగుతుందని.. శాంపిల్స్ సేకరించిన 72 గంటల తర్వాత మృతదేహాలను అప్పగించేందుకు వీలవుతుందని సిబ్బంది వెల్లడించారు.

# జీరో కరెప్షన్ ఏపీ

**(1వపేజీ తరువాయి)**కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు న్యాయం చేయాలనే సంకల్పంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవినీతిపై యుద్ధం ప్రకటించారు. ఏ శాఖనైనా, ఏ స్థాయి అధికారి అయినా చట్టానికి లోబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అవినీతికి పాల్పడిన వారిపై తక్షణ విచారణ జరిపించాలన్న ఆయన ఆదేశాలు, పాలనలో పారదర్శకతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

10 అంశాలకు ప్రాధాన్యత..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై ప్రజల సంతృప్తి స్థాయిలను పరిశీలించారు. ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ క్రమంలో ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని ముఖ్యంగా సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**ఉద్యోగాల కల్పనపై దృష్టి**

వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణ ద్వారా ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలని ముఖ్యమంత్రి కోరారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించాలని స్పష్టం చేశారు.

వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి అందించేందుకు మరింత మెరుగ్గా ఆలోచించాలని ముఖ్యమంత్రి సూచించారు.

# కేసీఆర్‌కు అస్వస్థత

**(1వపేజీ తరువాయి)** వరుసగా రెండో రోజు ఆసుపత్రికి వెళ్లడం గమనార్హం.కేసీఆర్ నిన్న మధ్యాహ్నం కూడా ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఏఐజీ ఆసుపత్రికి వెళ్ళిన విషయం తెలిసిందే. శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2:30 గంటలకు ఆసుపత్రికి వచ్చిన కేసీఆర్, దాదాపు గంటసేపు అక్కడే ఉన్నారు.ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్, ప్రఖ్యాత గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు డాక్టర్ నాగేశ్వరరెడ్డి పర్యవేక్షణలో కేసీఆర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. కేసీఆర్‌కు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు లేవని వైద్యులు తెలిపారు. అయితే, ఆయన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారని సమాచారం.

# నేడు టాలీవుడ్ ప్రముఖులతో చంద్రబాబు భేటీ

**(1వపేజీ తరువాయి)** పాల్గొననున్నట్టు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వీరిలో పలువురు సినిమా థియేటర్ వ్యాపారంలోనూ ఉన్న కారణంగా, థియేటర్ సమస్యలపై చర్చలు మరింత బలంగా జరిగే అవకాశం ఉందని అంటున్నారు.

# జీ7 సమ్మిట్‌కు ప్రధాని మోడీ

**(1వపేజీ తరువాయి)** యూనియన్, ప్రపంచ వేదికలలో భారత పాత్రను మరింత చురుకుగా చేయడానికి ఒక కీలక అడుగుగా పరిగణించబడుతుంది.

రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోడీ జూన్ 15-16న సైప్రస్‌కు అధికారిక పర్యటనకు వెళ్లారు. గత రెండు దశాబ్దాలలో భారత ప్రధానమంత్రి సైప్రస్‌కు వెళ్లడం ఇదే మొదటిసారి అవుతుంది.నికోసియాలో ప్రధానమంత్రి మోడీ అధ్యక్షుడు క్రిస్టోడౌలైడ్స్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. లిమాసోల్‌లో వ్యాపార నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య బలమైన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తుంది. మధ్యధరా ప్రాంతం, యూరోపియన్ యూనియన్‌తో భారతదేశ భాగస్వామ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఉపయోగపడుతుంది.

# నీట్ యూజీ ఫలితాలు

**(1వపేజీ తరువాయి)**సూర్య చరణ్ 59వ ర్యాంక్, పి. అవినాశ్ 64వ ర్యాంక్, వై. సమీర్ కుమార్ 70వ ర్యాంక్, టి. శివమణిది 92వ ర్యాంక్ సాధించారు. తెలంగాణ రాష్ట్రంలో 33 ప్రభుత్వ మెడికల్, రెండు డీమ్డ్, 29 ప్రైవేట్ మెడికల్ కాలేజీలున్నాయి. వీటిలో మొత్తంగా 8,515 ఎంబీబీఎస్ సీట్లున్నట్లు సమాచారం.గత నెల మే 4వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ పరీక్షకు 20.8 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. 5,400కు పైగా కేంద్రాల్లో పటిష్ఠ భద్రత మధ్య ఈ పరీక్షను నిర్వహించారు. విదేశాల్లోని 14 కేంద్రాల్లోనూ నీట్ యూజీ పరీక్ష జరిగింది. ఈ సారి నీట్ యూజీ పరీక్షకు హాజరయ్యే వారి సంఖ్య తగ్గింది. నిరుడు జాతీయంగా 23లక్షలకుపైగా అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు కాగా, ఈ సారి 20లక్షల మంది మాత్రమే రాశారు. ఈ సారి తెలంగాణ రాష్ట్రం నుంచి 72,507 మంది అభ్యర్థులు నీట్ యూజీ పరీక్షను రాశారు.

# 27 ఏళ్ల తర్వాత చరిత్ర సృష్టించిన సౌతాఫ్రికా

**(1వపేజీ తరువాయి)**1998లో ఐసీసీ నాకౌట్ ట్రోఫీ గెలిచిన తర్వాత దక్షిణాఫ్రికాకు తొలి మేజర్ టైటిల్ ఇదే. గత ఏడాది టీ20 వరల్డ్‌కప్‌లో ఫైనల్‌కు చేరుకుని భారత్ చేతిలో ఓడిన బాధ ఈ విజయంతో తీరిందని చెప్పవచ్చు. ఇప్పుడు దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఓడించింది. ఐడెన్ మార్క్రమ్ సెంచరీ, టెంబా బావుమా కెప్టెన్సీ ఇన్నింగ్స్ దక్షిణాఫ్రికాకు ఈ విజయాన్ని అందించేలా చేశాయి. లండన్‌లోని చారిత్రాత్మక లార్డ్స్ క్రికెట్ మైదానంలో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో దక్షిణాఫ్రికా గెలవడానికి 282 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది ఆస్ట్రేలియా.

ఆట నాల్గో రోజు మొదటి సెషన్‌లో సౌతాఫ్రికా 5 వికెట్ల నష్టానికి 285 పరుగులు చేసి విజయం సాధించింది. ఆ క్రమంలో ఐడెన్ మార్క్రమ్ 207 బంతుల్లో 136 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. మార్క్రమ్ తొలి ఇన్నింగ్స్‌లో తన ఖాతా కూడా తెరవలేకపోయాడు. అతను ఔటైనప్పుడు జట్టు గెలవడానికి కేవలం 6 పరుగులు మాత్రమే అవసరం. మరోవైపు కెప్టెన్ టెంబా బావుమా, నాల్గో రోజు మొదటి సెషన్‌లో ఎక్కువసేపు క్రీజులో ఉండలేకపోయాడు. 66 పరుగులు చేసిన తర్వాత అవుట్ అయ్యాడు. దక్షిణాఫ్రికా జట్టు కాస్త ఇబ్బందికరంగా కనిపించినప్పటికీ చివరికి లక్ష్యాన్ని ఛేధించి చరిత్ర సృష్టించింది.

టెస్టు క్రికెట్‌లో దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియాపై మరోసారి అద్భుత విజయాన్ని అందుకుంది. 2008లో పెర్త్‌లో 414 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన దక్షిణాఫ్రికా, 2002లో డర్బన్‌లో 335 పరుగుల ఛేజింగ్‌ను కూడా విజయవంతంగా పూర్తి చేసింది. తాజాగా, లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియాపై మరోసారి గొప్ప పరుగుల వేటను పూర్తి చేస్తూ, తమ టెస్ట్ చరిత్రలో ఈ జట్టుపై మూడో అత్యధిక ఛేజింగ్ విజయాన్ని సాధించింది. ఇది లార్డ్స్‌లో సంయుక్తంగా రెండో అత్యధిక టార్గెట్ ఛేజింగ్ కావడం విశేషం. అంతేకాకుండా, ఈ మైదానంలో టెస్టులలో 200 కంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించడం ఇది ఐదోసారి.

# అంతరిక్షంలోకి శుభాంశు

**(1వపేజీ తరువాయి)** శుభాంశు శుక్లా పైలట్‌గా వ్యవహరించనున్నారు. మిషన్ కమాండర్‌గా నాసా మాజీ వ్యోమగామి పెగ్గీ విట్సన్, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ ప్రాజెక్ట్ వ్యోమగామి స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నీవ్స్కీ (పోలాండ్), టిబోర్ కాపు (హంగేరి) ఇతర సభ్యులుగా ఉన్నారు.

వాస్తవానికి ఈ మిషన్ మే 29న ప్రారంభం కావాల్సి ఉండగా.. ఫాల్కన్-9 రాకెట్‌లో ద్రవ ఆక్సిజన్ లీక్ సమస్య తలెత్తడంతో పలుమార్లు వాయిదా పడింది. తొలుత ఈనెల 8కి, ఆపై 10, మళ్లీ 11వ తేదీలకు మార్చినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. దీనికి తోడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని రష్యన్ జ్వెజ్డా మాడ్యూల్‌లో పీడన సమస్య కూడా తలెత్తడంతో నాసా, ఆగ్జియమ్ స్పేస్ సంస్థలు వ్యోమగాముల భద్రత దృష్ట్యా ప్రయోగాన్ని మరింత ఆలస్యం చేశాయి. అయితే, ఇటీవల జరిగిన సమన్వయ సమావేశంలో అన్ని సాంకేతిక సమస్యలను విజయవంతంగా పరిష్కరించినట్లు ఇస్రో ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో జూన్ 19న ప్రయోగానికి మార్గం సుగమమైందని పేర్కొంది. శుభాంశు శుక్లా యాత్రకు సంబంధించిన ఏర్పాట్లలో ఇస్రో చురుగ్గా పాలుపంచుకుంటోంది.

ఈ ఆగ్జియమ్-4 మిషన్ విజయవంతమైతే వాణిజ్య అంతరిక్ష ప్రయాణ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవడమే కాకుండా, అంతర్జాతీయ మానవసహిత అంతరిక్ష యాత్రలలో భారతదేశ పాత్రను మరింత బలోపేతం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ ఆదివారం 15 । జూన్ । 2025

## భారత్‌లో 7,400కి పెరిగిన కరోనా యాక్టివ్ కేసులు.. 87కు చేరిన మరణాలు



**న్యూఢిల్లీ-నవభూమి:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. నిత్యం వందలాది కేసులు వెలుగు చూస్తున్నాయి. గత 24 గంటల్లో 200కి పైగా కొత్త కేసులు నమోదయ్యాయి.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి శనివారం ఉదయం 8 గంటల వరకూ దేశంలో 269 కొత్త కేసులు బయటపడ్డాయి. అత్యధికంగా కర్ణాటకలో 132 కేసులు వెలుగు చూశాయి. దీంతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7,400కి పెరిగింది. అత్యధికంగా కేరళ రాష్ట్రంలో 2,109 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 1,437, పశ్చిమ బెంగాల్‌లో 747, ఢిల్లీలో 672, మహారాష్ట్రలో 613, కర్ణాటకలో 527 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి.

ఇక నిన్న ఒక్కరోజే తొమ్మిది మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో నలుగురు, కేరళలో ముగ్గురు, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం తొమ్మిది మంది మరణించారు. దీంతో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ కరోనాతో మరణించిన వారి సంఖ్య 87కు పెరిగింది. ఇక కరోనా వైరస్ నుంచి కోలుకున్న వారి సంఖ్య 11 వేలు దాటింది. ఇప్పటి వరకూ 11,967 మంది వైరస్ నుంచి కోలుకున్నారు.

## ఒళ్ళు జలదరింపచేసే ఘోరం

తీవ్ర విషాదాన్ని కలిగించిన ఈ విమాన ప్రమాదం శతాబ్దపు మిగుల విషాదకర ఘట్టాల్లో ఒకటిగా నిలిచింది. నిక్షేపంగా గమ్యానికి చేరాల్సిన విమానం, టేకాఫ్ దశలోనే కుప్పకూలడం అత్యంత విషాదకరం.ఈ విమాన ప్రమాదం సాంకేతిక లోపమా? లేదా మానవ తప్పిదమా? అనేది విచారణకై ఉంది. టేకాఫ్ దశలో ఇంజిన్ పై తీవ్ర భారం పడే క్షణాల్లో ఇంధన సరఫరాలో లోపం, లేదా పక్షి ఢీకొనడం వంటి అంశాలు అనుమానాలుగా ఉన్నప్పటికీ, నివేదికలు వచ్చిన తరువాతే స్పష్టత వస్తుంది. విమానం వైద్యవిద్యార్థుల హాస్టల్‌పై పడటం వల్ల మరింత మంది అమాయకుల ప్రాణాలు కోల్పోయారు. ఇంత భారీ శోకానికి కేంద్రంగా మారిన ఈ ఘటనపై పరిశీలన జరగాల్సిన అవసరం ఉంది.ఈ ఘోరమైన ఘటనను బట్టి, దేశీయ విమానయాన సంస్థలు, ప్రత్యేకించి ఎయిర్ ఇండియా ం తన మౌలిక సదుపాయాలపై సమీక్ష జరిపి, వృద్ధమైన విమానాల ఆధునికీకరణపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం కూడా వ్యయభారం ఉన్నప్పటికీ, దేశీయ విమానయాన భద్రత కోసం అంతర్జాతీయ సహకారంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. శల్యపరీక్షలు, బాధ్యుల గుర్తింపు, బాధితుల కుటుంబాలకు న్యాయం కల్పించడంతోపాటు, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.

ఆ భయానక ఘటన ఒళ్ళు జలదరింపచేస్తోంది. ఆ పెనువిషాదం గుండెలను నలిపేస్తున్నది. అలవోకగా సముద్రాలను అధిగమించి, సునాయాసంగా వేలాదికిలోమీటర్లు దూసుకుపోవాల్సిన ఆ లోహవిహంగం నింగిని తాకకముందే నేలవాలిపోయింది. తల్లిగర్భంలో శిశువులా భద్రంగా ఉన్నామని, గమ్యాన్ని నిక్షేపంగా చేరుకుంటామన్న ప్రయాణికుల నమ్మకాన్ని ఈ ఇనుపరెక్కల పక్షి వమ్ముచేసింది. అనేక ఆశలనూ, ఆశయాలను, ఊసులనూ గుండెల్లో నింపుకొని, నేలవాలగానే ముంచెత్తబోయే సన్నిహితుల, ఆత్మీయుల ఆలింగనాల కోసం ఆనందంగా ఎదురుచూస్తున్నవారు అర్థంతరంగా, అతివిషాదంగా తమ జీవితాన్ని ముగించాల్సివచ్చింది. మహాశక్తిమంతమైన ఇంజన్, అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు ఉన్న ఒక గొప్ప కంపెనీ విమానం రివ్వున ఎగిరి, లండన్‌లో నిక్షేపంగా దిగడానికి బదులు వందల అడుగులు లేవడానికే వేదనపడటం, క్షణాల్లో కూలి భగ్గుమనడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఏం జరిగిందన్నది కళ్ళకు కనిపిస్తోంది. ఎందుకు జరిగిందన్న ప్రశ్న మాత్రం నిర్దిష్టమైన, నమ్మశక్యమైన సమాధానం దొరికేవరకూ మనలను నిలవనివ్వదు. మాటలకు అందని మహావిషాదం ఇది. పట్టుమని తొమ్మిదివందల అడుగులు కూడా లేవలేక విమానం కుప్పకూలింది. విమాన ప్రమాదాల్లో సగానికి పైగా టేకాఫ్, లాండింగ్ సందర్భాల్లోనే జరుగుతాయి కనుక, పక్షి ఢీకొన్నదేమోనన్న అనుమానాలూ ఉన్నాయి. టేకాఫ్ సక్రమంగా జరగలేదని, అందుకు తగినంత శక్తి సమకూరలేదని అర్థమవుతూనే ఉంది. పొట్టనిండా ఇంధనం ఉన్నా, సరఫరా వ్యవస్థల్లో లోపం ఉంటే, ఇంధనం సరిగా చేరక ఇంజన్ విఫలమవుతుంది. ఇంజన్ మీద అత్యంత భారం పడే టేకాఫ్ సందర్భం పైలట్ల నైపుణ్యానికీ, అనుభవానికీ కూడా ఓ విషమపరీక్ష. నిండుగా ఉన్న ఇంధనం నిక్షేపంగా గమ్యానికి చేర్చాల్సింది పోయి విమానం మొత్తం క్షణాల్లో భగ్గుమనిపోయేందుకు ఉపకరించడం విషాదం. కాపాడమంటున్న ఆ మేడేకాల్ క్షేత్రస్థాయికి చేరి, ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది స్పందించేలోగానే విమానం మరింత కిందకు జారింది, అంతిమంగా కుప్పకూలింది. దురదృష్టకరమైన ఈ పరిణామానికి తోడు, ఆ విమానం వైద్యవిద్యార్థుల హాస్టల్ మీద పడి, అనేక మంది ప్రాణాలు తీసింది. తాను కుప్పకూలుతూ అన్నం తింటున్నవారిని పొట్టనబెట్టుకుంది. ఈ హాస్టల్ భవనం సహా విమానాశ్రయానికి చేరువలో ఉన్న ప్రాంతాలన్నీ ఈ విధ్వంసం తీవ్రతకు ప్రత్యక్షసాక్ష్యాలు. డీఎన్ఏ పరీక్షతో తప్ప మృతులను గుర్తుపట్టలేని రీతిలో ఈ వినాశనం జరిగింది.అందరినీ పొట్టనబెట్టుకున్న ఆ విమానంలో నుంచి ఒకే ఒక్కడు నిక్షేపంగా బయటపడటం ఓ అద్భుతం. విమానంలో నుంచి ఎవరో విసిరివేసినట్టుగా, ఒంటిమీద పెద్ద గాయాలు లేకుండా బతికి బయటపడిన ఈ వ్యక్తి తనకు తానుగా నడిచిపోతున్న ఆ దృశ్యం ఎన్నటికీ చెరిగిపోనిది. ఇప్పుడు ప్రమాదానికి గురైన విమానానికి వయసెక్కువనీ, సాంకేతిక సమస్యలతోనూ, పలుమార్లు డీజీసీఏ హెచ్చరికలతో దానిని పక్కనబెట్టారని కొన్ని వార్తలు వస్తున్నాయి. నిజానిజాలు అటుంచితే, శల్యపరీక్షలు చేయనిదే, ప్రయాణానికి నూరుశాతం అర్హమైనదని నిర్ధారణ కానిదే ఏ విమానమూ గాలిలోకి ఎగరదు. అత్యంత అనుభవజ్ఞులైన పైలట్, కోపైలట్‌కు ఏ మాత్రం అనుమానం కలిగినా ఈ ప్రయాణానికి అంగీకరించేవారే కాదు. ఇంతటి ఘోర ప్రమాదం జరిగిన తరువాత, మొత్తంగా బోయింగ్‌మీద, ప్రత్యేకించి ఈ తరహా విమానాలమీద కొన్ని సత్యాసత్యాలు ప్రచారంలోకి రావడం సహజం. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఈ విమానాలు నిక్షేపంగా తిరుగుతున్నమాటా నిజం. ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన సందర్భంలో టాటా సంస్థకు సంక్రమించిన విమానాల్లో కొన్నింటి?కి వయసు మీదపడటంతో వాటి ఆధునికీకరణ కూడా సాగుతోందని అంటారు. గత నెలలోనే నాలుగు వందల మిలియన్ డాలర్ల వ్యయంతో అది మలిదశ కార్యక్రమానికి నడుంబిగించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో, ఎయిర్ ఇండియా తన విమానాల సంపూర్ణ ప్రక్షాళనకు సిద్ధపడక తప్పదు. విమానాల ఆధునికీకరణకు సంబంధించి దేశీయ విమానయానసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకొని వాటి తరఫున విదేశాలతో వ్యవహరించడం అవసరం. సాంకేతిక వైఫల్యాల నుంచి మానవ నిర్లక్ష్యం వరకూ ఈ ప్రమాదానికి దోహదం చేసిన అంశాలన్నింటినీ నిజాయితీతో గుర్తించి, కఠినమైన చర్యలను చేపట్టడంతో పాటు, సరైన పరిష్కారాలను సాధించడం అవసరం.

# విమానం విషాదం



జూన్ 12, 2025 భారత దేశపు వైమానిక చరిత్రలో మరచిపోలేని రోజుగా నిలిచింది. అదే రోజు ఉదయం, లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా ఫ్లైట్ AI171 అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కేవలం 40 సెకన్లలోనే భూమిపై కూలిపోయింది. బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ రూపంలో ఉన్న ఆ విమానం ఆ క్షణానికి "తరించే నౌక"గా మారిపోయింది. 242 మంది ప్రయాణికుల కలలు.. క్షణాల్లోనే మంటల్లో మాడి మసైయిపోయాయి.



క్షణాల వ్యవధిలో కలవరం...! ఎన్ని ఆశలు, ఎన్నెన్ని కోరికలు, మరెన్ని సాధనలో కలవాలనుకునే వాళ్ళు ఆత్మీయమైన చూపుల కోసం పయనిస్తున్న ఎన్ని ప్రేమైక హృదయాలో.. కలలో నైన అనుకుంటారా.. అలా అంబర వీధినుండి తెగి అగ్నిగుండంలో ఆహుతైపోతామని. విధి వక్రించిందా? నిర్లక్ష్యంబలిగొందా?

లండన్‌లో విశ్వవిద్యాలయాల్లో అడుగుపెట్టబోయే విద్యార్థులు, వాళ్ల చేతుల్లో దేశ భవిత ఉన్నదని తల్లిదండ్రులు గర్వంగా చెప్పుకున్న తల్లిదండ్రులు,ఇంకొందరు ఉద్యోగులుగా, వ్యాపార వేత్తలు, మరికొందరు తమ కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లేందుకు పరితపించిన వారు... ఎవరూ.. ఇవే చివరి క్షణాలవుతాయనేది ఊహించి ఉండరు కదా!

భయానక శబ్దం... కాలికి మంటలు...టీవీ లో చూస్తుంటే గుండెలోంచి కన్నీటి అలలు పొంగుకొచ్చాయి.

ఎంత కర్మ కాకుంటె... ఈ విమానయానంతో సంబంధమే లేకుండా భూమిపైన ఒక కళాశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న మెఘాని నగర్ ప్రాంతంలోని %డీ.జీ%. మెడికల్ కళాశాల హాస్టల్‌పై విమానం పడిపోవడం ఏమిటీ శాపం. భూమి కంపించింది. మంటలు గాలి లోకి ఎగసిపడ్డాయి. విద్యార్థులు భయంతో పరుగులు తీయగా, కొందరికి జీవితం అక్కడే ముగిసిపోయింది. కిటికీలోంచి బయటకు చూడ్డానికి ప్రయత్నించిన వారు నిప్పుల్లో చిక్కుకున్నారు. మెడికోలు అంతా..!! ఎందరో ప్రాణాలు కాపాడాల్సిన వారు. వాళ్లే ప్రాణభయంతో పరుగులిడుతూ శలబాల్లా కాలి మసైపోయారు.

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, అగ్నిమాపక దళం, మరియు సహాయక బృందాలు అక్కడికి చేరుకున్నా, అప్పటికే చాలామంది మంటలకే బలయ్యారు. శరీరాలు పూర్తిగా గుర్తించలేని స్థితిలో ఉండటంతో, కుటుంబ సభ్యుల కోసం ఎదురుచూస్తున్న వారు డీఎన్ఏ పరీక్షలే దిక్కైనాయంటే.. ఎంతటి భయంకరమైన మరణమది.

యే చిన్న లోపమో ఏమో ... కానీ ఎంతో మంది జీవితాలు నాశనం అయిపోయాయి.

అసలు ప్రమాదానికి కారణం ఏమిటనేది ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉందని అంటున్నా.. మొదటిసారి డ్రీమ్‌లైనర్ బోయింగ్ 787 ఇలాంటి ఘోర ప్రమాదానికి గురవడం, దీనిలో మానవ లోపమా లేక సాంకేతిక లోపమా అనే అనుమానాలను రేకెత్తిస్తుందని చెబుతున్నా . విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మంటలు రావడం, శరీర భాగాలు దూరంగా పడిపోవడం మాత్రం వర్ణనాతీతమైన బాధనే!

విమానంలో ఉన్న వారంతా భవిష్యత్తు పట్ల ఆశతో జీవిస్తున్నవారే. వారి ప్రతి ప్రయాణం వెనక కుటుంబాల కలలు, ఆశలు, ఆశ్రితుల భవితవ్యాలుంటాయి.

శోకసంద్రమైన కుటుంబాలకు ఓదార్పు ఎలా!? ఎక్స్‌గ్రేషియా లు తిరిగి కోల్పోయిన వారినైతే అందించలేవు కదా.

విమానంలో ఉన్న వారిలో 169 మంది భారతీయులు. ఒక్కో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోతూ "అలాగే బయటకు వెళ్లాడు కానీ తిరిగి శవమై రావాల్సి వస్తుందని ఊహించలేదు" అని విలపిస్తోంది. ఒక తల్లి తన కుమారుడికి టిఫిన్ పెట్టిన తీరునే తలుచుకుంటూ, "అంతేనా కన్నా నీ నవ్వులు?!" అని ఏడుస్తుంటే.. నీ కన్న హృదయం మాత్రం తపించదు.

అంతర్జాతీయ స్థాయిలో 53 మంది బ్రిటన్ పౌరులు, 7 పోర్చుగీసు, 1 కెనడా పౌరుడు ఉన్నారట. విదేశీ ప్రభుత్వాలు స్పందిస్తూ తమ దేశీయులకు మద్దతు ప్రకటించాయి. భారత ప్రభుత్వం తక్షణంగా సహాయక చర్యలు చేపట్టి, డీజీసీఏ, ఎయిర్ ఇండియా, బోయింగ్ సంస్థలతో కలిసి విచారణ చేపట్టిందట.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ కూడా స్పందిస్తూ ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మీడియా వేదికగా దేశవ్యాప్తంగా ప్రజలు తమవంతు బాధను, దుఃఖాన్ని తెలియజేశారు. స్వల్ప సమయంలోనూ సహాయ చర్యలు ప్రారంభించడమే కాక, ప్రయాణికుల కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటించడం జరిగింది... కానీ... కానీ... కానీ...

కాలిన దేహంనుండి నేనింకా బతకాలని తల్లడిల్లుతున్న ఆత్మఘోషకు సమాధానం ఏమిటి??

మిగిలిందేమిటి?.. కాలిపోయిన మసిబొగ్గు లాంటి దేహాలు, తమ వారిని తాము గుర్తించలేని దయనీయమైన హృదయ విదారక సంఘటనలుఅన్నీ కాలిపోయాయి. అంగీకారాలు, అభిమతాలు, ఆశలు, అపూర్వమైన క్షణాలు%ెూ% అన్నీ మంటల్లో కాలిపోయాయి. కానీ%ెూ% మిగిలింది ఒక సందేశం ం జీవితం చాలా చిన్నది, కానీ విలువైనది. ఒక్క నిర్లక్ష్యం, ఒక్క సాంకేతిక లోపం కొన్ని వందల కుటుంబాల భవితవ్యాన్ని బూడిద చేస్తుంది.ఈ ప్రమాదం ఎవరికి సందేశాన్ని ఇచ్చింది? వైమానిక భద్రత విషయంలో రాజీపడే అవకాశం ఉండదట. ప్రతి చిన్నవిషయంలో పరిశీలన, పరీక్ష, మరియు సిద్ధత తప్పనిసరి అట. ఏమో..ప్రాణం ఒకసారి పోయిన తరువాత తిరిగి రావటం ఉండదు కదా నేస్తం.!

వారి ప్రయాణం ఆకాశంలోకి కాదుమృత్యు లోకానికి చేరిపోయింది. మిగిలింది కన్నీటి తడిగా రాసుకున్న చెరపలేని గాథలు మాత్రమే.

"విధి ఆడే వింత నాటకం ' అన్న పెద్దవాళ్ళ మాట అక్షర సత్యం అని ఈసారి కూడా అనిపించింది మృత్యుంజయుడై అంత భయంకరమైన అగ్నిప్రమాదం నుంచి బయటపడ్డ అతను ఆరోగ్యంగా జీవించాలని ఆశిస్తున్నాను. అంతటి ప్రమాదం నుండి అదే విమానంలో ప్రయాణం చేస్తున్న ఒకతను బతికి బయటపడడం ఏమిటి? దీనితో సంబంధం లేని మెడికల్ విద్యార్థులు చనిపోడం ఏమిటి?

మనస్సు కకావికలమైంది. ఒక్కటే చేయగలిగేది. ప్రాణాల విలువను గుర్తించి, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం. బాధితుల కుటుంబాలకు మన శ్రద్ధాంజలి ఇదే.

ఓం శాంతి.

'

**రమాదేవి కులకర్ణి**
హైదరాబాద్
8985613123

# విమర్శలు ప్రతి విమర్శల మధ్య గద్దర్ అవార్డుల ప్రధానం

## పుష్ప టు సినీ హీరోకు అవార్డు పట్ల పౌర సమాజం ఆందోళన









ప్రజా యుద్ధనౌక సాంస్కృతిక దిగ్గజం తాను ఎప్పుడూ ప్రజల పక్షమేనని ప్రకటించిన గద్దర్ సినీ అవార్డులు విమర్శలు ప్రతి విమర్శలు ప్రభుత్వ సమర్థనల మధ్యన అవార్డుల పంపిణీకి ఎట్టకేలకు తేది ఖరారైంది. గద్దర్ ఒక సామాజిక ప్రళయంగా ఒక చైతన్య మూర్తి గా భావోద్వేకమైన తన రచనలు పాటలతో నిరంతరం ప్రశ్నించే గొంతు గా పాటలనే తూటాలుగా పేల్చి గద్దర్ ప్రజల పక్షాన నిలిచాడు . తెలంగాణ రావడం కోసం ఎంత శ్రమించాడో వచ్చిన తెలంగాణ దొరల తెలంగాణ గా మారిందని తిరుగుబాటు చేసి సామాజిక తెలంగాణ కావాలంటూ ప్రతి వేదికల పైన ప్రచారం చేసిన వ్యక్తి గద్దర్ . మరోవైపు బిజెపి ప్రభుత్వంలో రాజ్యాంగం హననానికి గురవుతుందని రాజ్యాంగ రక్షణ కోసం సుమారు పది సంవత్సరాలు పాటు రాజ్యాంగం యొక్క గ్రంథాన్ని చేత పట్టుకొని రాజ్యాంగ లో ని హక్కుల రక్షణకు కై నిరంతరం కృషి చేశారు . అందులో భాగంగానే ప్రతిపక్షంలో ఉన్న యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లతో కలిసి ప్రయాణం చేయడానికి నిర్ణయించారు . గద్దర్ తర్వాత ప్రస్తుతం లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ గ్రంథాన్ని చేత పట్టుకొని కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర లో రాజ్యాంగం ఉల్లంఘన పైన సమావేశాల్లో ప్రసంగాలు చేస్తున్నారు.

అనుకోకుండా అనారోగ్యానికి గురైన ప్రజాయుద్ధ నౌక గద్దర్ 6 ఆగస్టు 2023 నా మృతిచెందిన సంఘటన అందరికి తెలిసిందే. డిసెంబర్ 2023 ఏడున తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరిగి అధికార మార్పిడి జరిగి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చింది. 31 జనవరి 2024 న గద్దర్ జయంతి వేడుకలను గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించారు . సమావేశానికి హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తాను గద్దర్ గురించి మాట్లాడుతూ ఒక్కసారిగా భావోద్వేగానికి గురైనాడు .రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉగాది పురస్కారాల పేరు మీద సినిమా కళాకారులకు, సినిమా ఇండస్ట్రీకి ఇచ్చే నంది అవార్డు స్థానంలో గద్దర్ పేరు మీద అవార్డులను ఇస్తామని తన మాటనే శాసనమని ప్రకటించారు.

వేదికపై ఉన్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణాలు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి ప్రకటనకు ఆలింగనం చేసుకొని అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఒక్కసారిగా సినీ పరిశ్రమ పెద్దలు ఉలిక్కిపడ్డారు సినిమా పరిశ్రమకు గద్దర్ కు ఎనలేని సంబంధం ఉన్నది . 1979 -80 దశకంలోనే ' మాభూమి సినిమాకు ' పాడిన బండెనుక బండి కట్టి 16 బండ్లు కట్టి ఏ బండ్లో వస్తావు కొడుకో నైజాము సర్కరోడా... అని పాడిన పాట చరిత్రలో నిలిచిపోయింది . అంతకుముందే గద్దర్ జానపద, సాంస్కృతిక , అనేక పాటలు పాడడంతో పాటు ఆయన పాఠశాల విద్యా నుండే బుర్రకథలు ఒగ్గు కథలు ఎల్లమ్మ కథలు చెప్తూ ప్రావీణ్యం పొందాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గద్దర్ పేరు మీద సినీ అవార్డులు ఇస్తామని ప్రకటించడంతో సినీ పరిశ్రమ నుండి మిశ్రమ స్పందన వచ్చింది . గద్దర్ అంటే ప్రజలందరితోపాటు సినిమా పరిశ్రమకు కూడా అనుబంధంగా ఉన్న పరిశ్రమ పెద్దలు ఎవరు కూడా వెంటనే స్పందించలేదు.. ఇదే అంశాన్ని సినీ పరిశ్రమ పెద్దల సమావేశంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆందోళన కూడా వ్యక్తం చేశారు. కానీ పట్టు విడవని విక్రమార్కుడి లాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాట వెనక్కి తీసుకోకపోవడంతో సినీ పెద్దలు తప్పనిసరి స్థితిలో ముందుకు వచ్చారు . ఇదే తరుణంలో కార్యచరణ రూపొందించడానికి కమిటీ కూడా వేశారు. అవార్డుల కోసం 2014 నుండి 2023 వరకు మురళీమోహన్ , 2024 సంవత్సరానికి జయసుధతో కమిటీలు వేశారు . ఎట్టకేలకు గద్దర్ సినీ అవార్డులను 2024 గాను పుష్ప టు సినిమా హీరో అల్లు అర్జున్ కు ప్రకటించడం పట్ల పూర్తిస్థాయిలో వ్యతిరేకత వచ్చింది. దీంతో ప్రజా సంఘాలు ఒక్కసారిగా ఆందోళనకు దిగాయి. గద్దర్ జీవితకాలమంతా కూడా పేద బడుగు బలహీన వర్గాల కోసం తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసి ప్రజల కోసమే బ్రతికిన గద్దర్ అవార్డును ఒక ఎర్ర గంధపు చెక్కల స్మగ్లర్ సంబంధించిన కథకు ఆ కథా నాయకుడికి అవార్డు ప్రకటించడం పట్ల విమర్శలు ఆందోళన లు వచ్చాయి. గద్దర్ సినిమాల కోసం రాసిన పాటలకు నంది అవార్డులు వచ్చాయి ఒకటి ఒరేయ్ రిక్షా సినిమాలో ' మల్లెతీగకు పందిరి వో లే నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మ ' అనే పాటకు జై బోలో తెలంగాణ సినిమాలో ' పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా ! అంటూ పాడిన రెండు పాటకు నంది అవార్డులు వచ్చాయి . కాని నైతిక విలువలు పాటించిన సాంస్కృతిక శిఖరం గద్దర్ అవార్డులను సున్నితంగా తిరస్కరించారు . నంది అవార్డునే తిరస్కరించిన గద్దర్ పేరు మీద ఉన్న అవార్డులను సామాజిక చైతన్యం, విలువలు కల్గా సినిమాలకు పాత్రలకు, పాటలకు ఇస్తే బాగుండేదని గద్దరు అభిమానులు పౌర సమాజం కోరుకుంటుంది. 2023 ఎన్నికల కన్ను ముందు గద్దర్ కొంత కాంగ్రెస్ పార్టీకి దగ్గరై అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీపై తిరుగుబాటు చేసి కాంగ్రెస్ పక్షాన నిలిచారు . అందులో భాగంగానే ప్రస్తుతం డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉన్న బట్టి విక్రమార్క నాడు కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ లీడర్ గా ఉన్నారు . ఆయన ఆధ్వర్యంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్రను ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు నిర్వహించారు. పీపుల్స్ మార్చ్ కార్యక్రమ రూపకల్పన చేయటంతో పాటు మధ్య మధ్యలో భట్టి విక్రమార్క పాదయాత్రలో అనేకసార్లు పాల్గొన్నారు గద్దర్. కాంగ్రెస్ పక్షాన నిలవడంతో ప్రజల్లో చైతన్యం మార్పు వచ్చి బిఆర్ఎస్ పార్టీని కాదని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఆయన సేవలను గుర్తించిన నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిరకాలం గుర్తుండే విధంగా గద్దర్ సినీ అవార్డులను ప్రకటించారు. కానీ ఆగస్టు 2023 లో గద్దర్ ఆకస్మికంగా మృతి చెందటంతో మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని ప్రజా సంఘాలు అనేక సంతాప సభలో ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాయి . కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి తిరుగులేకుండా గద్దర్ సినీ అవార్డులను ప్రకటించడంతోపాటు జూన్ 14 న సాయంత్రం ప్రధానం చేయనున్నారు . 10 సంవత్సరాల అవార్డుల ప్రకటనలో గద్దర్ ఆలోచన విధానానికి దగ్గరగా ఒకటి కూడా లేదని ఆయన అభిమానులు నేటికీ ఆందోళన చెందుతున్నారు . ప్రభుత్వ నిర్ణయాన్ని కాదనలేక గద్దర్ పేరు వద్దనే ధైర్యం సినిమా పరిశ్రమ కూడా చేయలేదు...

**అస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9440037196**

భక్తి

## కోరికను కోపాన్ని వదులుకోవాలంటే



ప్రతి తుపానుకు దాని కేంద్రంలో ఒక ప్రశాంతమైన నేత్రం ఉంటుంది. అలాగే మన కోరికలు, కోపం అనే తుపానుకు కూడా... కోరికలు, క్రోధం లేని ఒక కేంద్రం మన మనసులోనే ఉంటుంది. ఆ కేంద్రాన్ని చేరుకోవడమే మోక్షం. ఈ ప్రక్రియలో... కోరికలకు మూల కారణమైన 'నేను' అనే భావనను తృణీకరించడానికి ఎంతో ధైర్యం కావాలి. రోజువారీ జీవితంలో ఈ విషయాన్ని ఆచరణలోకి తీసుకురావడానికి రెండు సులభమైన పద్ధతులను పాటించవచ్చు. మొదటిది... గతంలో మనం కోరికతో నిండిన అవస్థను గాని, కోపం తెప్పించిన ఒక పరిస్థితిని గాని గుర్తుకు తెచ్చుకొని, ఒక సాక్షిగా గమనించాలి. 'అన్ని జీవుల్లో ఉన్న ఆత్మ ఒక్కటే. కానీ ప్రతి ఒక్కరూ ఒకే సత్యాన్ని అనేక విధాలుగా గ్రహిస్తారు' అనే మెరుగైన అవగాహనతో పరిస్థితిని విశ్లేషించాలి."కామ క్రోధ రహితులకు, చిత్తవృత్తులను జయించినవారికి, పరబ్రహ్మమైన పరమాత్మ సాక్షాత్కారాన్ని పొందిన జ్ఞానులకూ అన్నిటిలోనూ ఆ పరమాత్మే గోచరిస్తాడు" అని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు చెప్పాడు. మరి 'కోరికలు' అనే వ్యాధి నుంచి, 'కోపం' అనే వెర్రితనం నుంచి స్వేచ్ఛ పొందడం ఎలా? భారతీయ సంప్రదాయాలు జీవితాన్ని 'లీల' అంటే 'కేవలం ఒక నాటకం' అని చెప్పాయి. అందులో ఏ విషయాన్నీ తీవ్రంగా పరిగణించవలసిన అవసరం లేదు. ఏడు నుంచి పది రోజుల పాటు మనం ఒక నాటకంలో నటిస్తున్నట్టు భావించి... దేన్నీ తీవ్రంగా తీసుకోకుండా... ఉల్లాస మనఃస్థితిలో ఉండడం అనేది రెండో మార్గం. ఇది ఒక నటుడు నాటకం కోసం కోరికను, కోపాన్ని అరువు తెచ్చుకొని, వాటిని అనుభూతి చెందడం లాంటిదే. ఒకసారి వాటిపై పట్టు సాధించిన తరువాత... మనం సుఖదుఃఖాల్లాంటి ఇంద్రియాల జాలంలో చిక్కినా కూడా... నెమ్మదిగా కోరికను, కోపాన్ని అప్పటికప్పుడే వదులుకోవడం నేర్చుకుంటాం. అంటే వర్తమానంలోనే పరమ స్వేచ్ఛను పొందడం, లేదా మోక్షాన్ని పొందడం ఎలాగో తెలుసుకుంటాం.

ఛానల్ ఫాలో అవ్వండి

చివరి అడుగు పరమాత్మను శరణువేడడం. "భగవంతుడు యజ్ఞాలకు, తపస్సులకు భోక్త, సమస్త లోకాలకు, లోకేశ్వరులకు అధిపతి, సమస్త ప్రాణులకు ఆత్మీయుడు, అంటే అవ్యాజమైన దయ కలిగినవాడు, పరమ ప్రేమ స్వరూపుడు. ఈ భగవత్ తత్త్వాన్ని ఎరిగిన భక్తులకు పరమ శాంతి లభిస్తుంది" అని శ్రీకృష్ణుడు చెప్పాడు.



## మాజీ సీఎం ప్రాణం తీసిన సెంటిమెంట్

**న్యూఢిల్లీ-నవభూమి:** దాదాపుగా ప్రతి ఒక్కరు లక్కీ నెంబర్‌గా ఏదో ఒక సంఖ్యను పెట్టుకుంటారు. ఆ నెంబర్‌నే తమ వాహనాలకు సైతం పెట్టుకొంటారు. ఈ నెంబర్ తమకు చాలా బాగా కలిసి వచ్చిందని అందరికీ చెబుతుంటారు. అయితే ఆ లక్కీ నెంబరే గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ప్రాణం తీసిందంటే ఓ చర్చ అయితే ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్ రూపానీ లక్కీ నెంబర్ 1206. ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా.. ఈ నెంబర్‌ని తన అధికారిక వాహనానికి పెట్టుకున్నారు. అలాగే ఆయన సొంత వాహనాలు.. కారు, స్కూటర్‌లకు సైతం ఇదే నెంబర్ వచ్చేలా ఆయన చూసుకున్నారు. అయితే ఆయన తన లండన్ ప్రయాణాన్ని సైతం లక్కీ నెంబర్ వచ్చేలా చూసుకున్నారు. కానీ తాను ఒకటి తలిస్తే దైవం ఒకటి తలిచినట్లుగా.. ఆ రోజు ప్రయాణమే ఆయనకు చివరి ప్రయాణం కావడం గమనార్హం.రెండు సార్లు టికెట్ కొనుగోలు చేసి.. ఈ లక్కీ నెంబర్ రోజు తన ప్రయాణాన్ని ఆయన వరుసగా రెండు సార్లు టికెట్ బుక్ చేసుకుని మరీ రద్దు చేసుకున్నారు. మాజీ సీఎం విజయ్ రూపానీ కుమార్తె లండన్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తోంది. ఈ నేపథ్యంలో విజయ్ రూపానీ భార్య ఇప్పటికే లండన్‌లో కుమార్తె వద్ద ఉన్నారు. దీంతో కుమార్తె వద్ద కొన్ని రోజులు ఉండి.. తిరుగు ప్రయాణంలో భార్యను తన తోడుగా తీసుకుని రావాలని మాజీ సీఎం విజయ్ రూపానీ భావించారు. అందులో భాగంగా తొలుత లండన్ వెళ్లేందుకు మే 19న తేదీన ఆయన విమాన టికెట్ బుక్ చేసుకున్నారు. ఆ తర్వాత దీనిని రద్దు చేసుకున్నారు.



# శోకసంద్రంలో మైథిలీ కుటుంబం.. ఆ భగవద్గీత తనదే!



**అహ్మదాబాద్-నవభూమి:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం గురించి అందరికీ తెలిసిందే. గురువారం రోజు టేకాఫ్ అయిన కాసేపటికే విమానం కుప్పకూలిపోగా.. ఈ ఘటనలో 274 మంది ప్రాణాలు కోల్పోయారు. మరెంతో మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే విమానం కూలిపోయిన సమయంలో దాదాపు 1.25 లక్షల లీటర్ల ఇంధనానికి కూడా మంటలు అంటుకోగా.. వెయ్యి డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయినట్లు ఇప్పటికే అధికారులు అంచనా వేశారు. ఇంత పెద్ద ప్రమాదంలో అన్నీ కాలి బూడిద అయిపోగా.. ఓ భగవద్గీత పుస్తకం మాత్రం చెక్కుచెదరకుండా దొరికింది. అయితే ఆ పుస్తకం తమ కుమార్తెదేనని.. ఇదే ప్రమాదంలో చనిపోయిన ఎయిర్ హోస్టెస్ మైథిలీ తల్లిదండ్రులు చెబుతున్నారు. ఆమె కృష్ణ భక్తురాలంటూ కన్నీళ్లు పెడుతున్నారు.గురువారం రోజు జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లా పన్వేల్ తాలూకా న్హావా గ్రామానికి చెందిన 22 ఏళ్ల మైథిలి మోరేశ్వర్ పాటిల్ కూడా కన్నుమూశారు. మైథిలి చాలా కష్టాలను ఎదుర్కొంటూ తన చదువును పూర్తి చేసింది. ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి అంత బాగా లేకపోయినప్పటికీ.. సాధారణ పరిస్థితులలో చదువు పూర్తి చేసి, ఆపై ఎయిర్ ఇండియాలో పనిచేయడం ప్రారంభించింది. మైథిలి పాటిల్ తండ్రి పన్వేల్ సమీపంలోని ° కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.

అయితే అతిచిన్న గ్రామం నుండి ఎయిర్ హోస్టెస్ అయిన మైథిలీ.. హఠాత్తుగా చనిపోవడంతో ఆమె కుటుంబం సహా గ్రామమంతా తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ముఖ్యంగా విమానం కూలిపోయి అందులో చెలరేగిన మంటల వల్ల పూర్తి స్థాయిలో మృతదేహాలు ధ్వంసం అయ్యాయి. అలాగే విమాన శిథిలాలు కూడా కాలి బూడిద అయిపోయాయి. కానీ ఓ భగవద్గీత పుస్తకం మాత్రం చెక్కుచెదరకుండా లభ్యం అయింది. దీంతో అంతా ఆశ్చర్య పోయారు. ముఖ్యంగా 1000 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయినప్పటికీ పుస్తకం బయటపడం నిజంగా ఆశ్చర్యమే అంటూ కామెంట్లు చేశారు.

అయితే ఈ పుస్తకం మైథిలీదే అయి ఉంటుందని ఆమె తల్లిదండ్రులు సహా గ్రామస్థులు అంతా భావిస్తున్నారు. ఆమె శ్రీకృష్ణుడికి గొప్ప భక్తురాలని చెబుతున్నారు. అలాగే ఇస్కాన్ పూజారి కూడా ఆమెకు తులసి మాల ఇచ్చారని గుర్తు చేశారు. ఆ మాల సహా శ్రీకృష్ణుడి విగ్రహం, భగవద్గీత పుస్తకాన్ని ఎప్పుడూ ఆమె తనతోనే ఉంచుకునేదని తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు. అలాగే నిత్యం మంత్రాలు జపిస్తూ.. శ్రీకృష్ణుడిని తలుచుకునేదని వెల్లడిస్తున్నారు. అంతేకాకుండా గత రెండేళ్లుగా ఆమె పూర్తిగా మాంసాహారం మానేసిందని.. వీలు దొరికినప్పుడల్లా భజనలు చేస్తూ పాటలు పాడేదని, గంటల తరబడి గుడుల్లోనే ఉండేదని స్పష్టం చేశారు.అంతటి కృష్ణ భక్తురాలు అయిన తమ కుమార్తె విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోగా.. ఆమె భగవద్గీత పుస్తకం మాత్రం చెక్కు చెదరకుండా దొరకిందంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఆ కృష్ణ పరమాత్ముడే తన కుమార్తెను కాపాడితే బాగుండని అంటున్నారు. అంతేకాకుండా సంఘటనా స్థలంలో కృష్ణ విగ్రహం దొరికే అవకాశం ఉందని.. అవేవీ కనిపించినా తమకు అప్పగించాలని చెబుతున్నారు. వీటన్నిటినీ తమ కుమార్తె గుర్తులుగా దాచుకుంటామని పేర్కొం టున్నారు.

**రెండు నెలల కిందటే పాఠశాలకు..**

మరోవైపు మైథిలి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డైసీ పాల్.. ఆమెను గుర్తుచేసుకున్నారు. ఆమె చాలా ప్రశాంతంగా, క్రమశిక్షణతో ఉండేదని తెలిపారు. ఆమె తెలివైన విద్యార్థి అని చెప్పారు. ఎప్పుడూ సంతోషంగా ఉండేదని, తోటి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేవిధంగా చదివేదని గుర్తుచేశారు. 'రెండు నెలల క్రితం పాఠశాల పూర్వ విద్యార్థులను సమ్మేళనం జరిగింది. అప్పుడు ఆమె (మైథిలి) పాఠశాలకు వచ్చింది. విమానయాన రంగంలో కెరీర్ అవకాశాల గురించి చెప్పింది. విద్యార్థులకు మార్గనిర్దేశం చేసింది' అని పాల్ చెప్పుకొచ్చారు.

## నేడు రమేశ్ విశ్వాస్.. నాడు థాయ్ యాక్టర్.. ప్రాణాలు నిలిపిన 11A సీటు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఎయిరిండియా విమాన ప్రమాదంలో ఆ విమానంలో ఉన్న 242 మందికిగాను 241 మంది ప్రాణాలు కోల్పోయారు. కానీ భారత సంతతికి చెందిన బ్రిటిషర్ రమేశ్ విశ్వాస్ కుమార్ ఒక్కడే బతికి బయటపడ్డాడు. విమానం మంటల్లో కాలిపోతుంటే రమేశ్ విశ్వాస్ మాత్రం దాని నుంచి బయటపడి గాయాలతో నడుచుకుంటూ రావడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.యితే రమేశ్ విశ్వాస్ ఎమర్జెన్సీ ఎగ్జిట్ దగ్గర ఉండే 11%ూ% సీటులో కూర్చుని ప్రయాణించడమే అతడి ప్రాణాలు దక్కడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఆ సీటుకు ముందే ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉండటంతో అతడు ఆ డోర్ తెరుచుకుని బయటికి రాగలిగాడని అంటున్నారు. కాగా 11%ూ% సీటులో ప్రయాణించి విమాన ప్రమాదానికి గురైనా వ్యక్తి ప్రాణాలతో బయటపడటం ఇదే తొలిసారి కాదు.1998లో కూడా ఇలాంటి సమ్మశక్యంకాని ఘటనే చోటుచేసుకుంది. థాయ్‌లాండ్‌కు చెందిన నటుడు, గాయకుడు రువాంగ్‌సాక్ లోయ్‌చుసాక్ కూడా అచ్చం రమేశ్ విశ్వాస్ మాదిరిగానే విమాన ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఆయన కూడా ఎమర్జెన్సీ ఎగ్జిట్ దగ్గరి 11%ూ% సీటులోనే ప్రయాణించారు. నాడు ప్రమాదానికి గురైన థాయ్ ఎయిర్‌వేస్‌కు చెందిన $TG$261 విమానంలో మొత్తం 146 మంది ఉండగా 101 మంది మరణించారు.రువాంగ్‌సాక్ లోయ్‌చుసాక్ ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి బయటికి వచ్చారు. నాడు దక్షిణ థాయ్‌లాండ్‌లో విమానాన్ని ల్యాండింగ్ చేస్తుండగా అదుపుతప్పి బురదనీటిలో పడిపోయింది. ఇదిలావుంటే తాజాగా ఎయిరిండియా ప్రమాదం నుంచి రమేశ్ ఒక్కడే ప్రాణాలతో బయటపడటంపై రువాంగ్ సాక్ స్పందించారు. ఈ విషయం తనకు ఒళ్లు గగుర్పొడిచేలా చేసిందని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. తాను 27 ఏళ్ల క్రితం జరిగిన ఘటన గుర్తుకొచ్చిందని చెప్పారు. తాను 20 ఏళ్ల వయసులో ఉండగా ఇలాగే ప్రమాదం నుంచి బయటపడ్డానని చెప్పారు. తాను కూడా 11%ూ% సీటులోనే ప్రయాణించానని తెలిపారు. నాడు ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడటం తనకు పునర్జన్మ లాంటిదని అన్నారు. కాగా ప్రమాదం నుంచి బయటపడిన తర్వాత రువాంగ్ సాక్ దాదాపు పదేళ్లపాటు మళ్లీ విమానం ఎక్కలేదని తెలిసింది.

## విమాన ప్రమాదంపై దర్యాప్తునకు ఉన్నతస్థాయి కమిటీ




**అహ్మదాబాద్-నవభూమి:** అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదంపై దర్యాప్తు జరిపేందుకు కేంద్రం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనుంది. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయాన శాఖ శనివారం వెల్లడించింది. ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై దర్యాప్తు జరిపేందుకు ఉన్నత స్థాయి మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.ఈ కమిటీ ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులను అంచనా వేయనుంది. అంతేకాదు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు, భద్రతా మార్గదర్శకాలను కూడా తనిఖీ చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఓ కఠినమైన ఫ్రేమ్‌వర్క్‌ను ఈ కమిటీ ప్రతిపాదించనుంది. అయితే, ఈ కమిటీ స్వతంత్రంగా పనిచేయనుందని.. ప్రస్తుత ఘటనపై సంబంధిత అధికారులు సాంకేతిక దర్యాప్తు చేపట్టనున్నట్లు పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.ఈ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడంలో కీలకమైన బ్లాక్ బాక్స్ లభ్యమైంది. ప్రమాద స్థలంలో రెసిడెంట్ డాక్టర్ల హాస్టల్ భవనం పైకప్పు మీద విమాన శకలాలలో బ్లాక్‌బాక్స్‌ను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సాధారణంగా విమానం తోక భాగంలో బ్లాక్‌బాక్స్‌ను అమర్చుతారు. ప్రమాదాల్లో పేలుడు ద్వారా ఉత్పన్నమయ్యే మంటల తట్టుకునేలా, 1100 డిగ్రీ సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద గంటపాటు ఉన్నా దెబ్బతిన కుండా వీటిని రూపొందిస్తారు.ఇందులో విమానానికి సంబంధించిన ఫ్లైట్ డాటా రికార్డర్(ఎఫ్‌డీఆర్) వంటి సాంకేతిక సమాచారం, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్(సీవీఆర్) సంభాషణల సారాంశం నిక్షిప్తమై ఉంటుంది. ఇందులో విమానంలోని ఇద్దరు పైలట్‌ల మాటలు రికార్డవుతాయి. ప్రమాదానికి ముందు వారు ఏం మాట్లాడుకున్నారనేది తెలిస్తే దర్యాప్తు సులభమవుతుంది. బ్లాక్‌బాక్స్ పక్కనే డీవీఆర్‌లు ఉంటాయి. విమానంలోని సీసీటీవీ కెమెరాల ద్వారా రికార్డయిన దృశ్యాలు ఇందులో ఉంటాయి. బ్లాక్‌బాక్స్, డీవీఆర్‌లోని డాటాని ఫోరెన్సిక్ బృందాలు విశ్లేషిస్తాయి. ఇందులోని సమాచార వివరాలు దర్యాప్తులో కీలక ఆధారాలుగా నిలుస్తాయి.గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి లండన్‌లోని గాట్విక్ ఎయిర్‌పోర్ట్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియాకు చెందిన డ్రీమ్‌లైనర్ ఫ్లైట్ టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే ఓ బిల్డింగ్‌పై కూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో 265 మంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఆ సంఖ్య ఇప్పుడు 274కు చేరిందని తెలిపారు. వీరిలో 241 మంది విమాన ప్రయాణికులు, సిబ్బంది కాగా.. ఇతరులు 33 మంది ఉన్నట్లు చెప్పారు. ఈ ఘటనలో విమానంలోని ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం అతను అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## ఊపిరి ఉన్నంతవరకూ పార్టీ అధ్యక్షుడు నేనే..

**చెన్నై- నవభూమి:** వచ్చే యేడాది శాసనసభ ఎన్నికల తర్వాత అన్బుమణిని పార్టీ అధ్యక్షుడిగా చేద్దామని నిర్ణయించానని, అయితే పార్టీలో 99 శాతం మంది దానిని వ్యతిరేకిస్తుండటంతో ఊపిరున్నంతవరకూ తానే పార్టీ అధ్యక్షుడిగా ఉండాలని నిర్ణయం తీసుకున్నానని పీఎంకే వ్యవస్థాపకుడు డాక్టర్ రాందాస్ ప్రకటించారు. దిండివనం తైలాపురం గార్డెన్ నివాసంలో ఆయన మాట్లాడుతూ పార్టీ మహానాడు తర్వాత అన్బుమణి ప్రవర్తనలో ఊహించని మార్పులు జరిగాయని, తనను వెన్నుపోటు పొడిచాడని, పార్టీపై ఆధిపత్యం చెలాయించాలని ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు.ఇదిలా ఉండగా.. శుక్రవారం ఉదయం పీఎంకే జిల్లా కార్యదర్శులతో సమావేశమైన అన్బుమణి.. డీఎంకే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీని అభివృద్ధి పరిచే దిశగా జూలై 25 నుండి వంద రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర జరపాలని నిర్ణయం తీసుకున్నారు.

## ఇరాన్‌తో ఉద్రిక్తతల వేళ భారత్‌కు ఇజ్రాయెల్ క్షమాపణ



ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే శుక్రవారం రోజు ఇజ్రాయెల్ టెహ్రాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకు పడగా.. ఇరాన్ సైతం గట్టిగానే సమాధానం చెప్పింది. ఈక్రమంలోనే ఇజ్రాయెల్.. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టు పెట్టింది. ఇరాన్ ప్రపంచ దేశాలకే ముప్పు అని చెబుతూ ఆయా దేశాల పటాలను విడుదల చేసింది. అందులో ఇండియా పటంలో జమ్మూ కాశ్మీర్ లేదు. ముఖ్యంగా పాక్ భూభాగంలో జమ్మూ కాశ్మీర్ దర్శనం ఇచ్చింది. దీంతో భారతీయులు అంతా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్ము కశ్మీర్ లేకుండా ఇండియా ఉండదని తేల్చి చెప్పారు. దీంతో తన తప్పును గుర్తించిన ఇజ్రాయెల్ భారత దేశానికి క్షమాపణలు చెప్పింది. ఎక్స్ వేదికగానే తన తప్పును ఒప్పుకున్నట్లు వివరించింది.ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (%×ణఖీ%) షేర్ చేసిన పటంలో భారతదేశ ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసే విధంగా కొన్ని లోపాలు కనిపించాయి. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాలను మ్యాప్‌లో కనిపించలేదు. అలాగే అరుణాచల్ ప్రదేశ్‌ను కూడా తప్పుగా వర్ణించింది. ఇది మాత్రమే కాకుండా జమ్మూ కాశ్మీర్ పాకిస్థాన్ భూభాగంలో దర్శనం ఇచ్చింది. దీంతో భారతీయ నెటిజన్ల తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. వెంటనే ఈ పోస్టును డిలీట్ చేయాలంటూ భారతీయ నెటిజెన్లు డిమాండ్ చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ట్యాగ్ చేస్తూ ఇందుకు సంబంధించి పోస్టులు పెట్టారు. ముఖ్యంగా దేశ సార్వభౌమత్వానికి సంబంధించిన సున్నితమైన విషయాలలో ఇలాంటి పొరపాట్లు అంగీకరించలేమని చెప్పారు.అంతర్జాతీయ స్థాయిలో ఇలాంటి చిత్రాలను ప్రచురించేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని ఇజ్రాయెల్ అధికారులకు సూచించారు. అయితే తాజాగా దీనిపై ఐడీఎఫ్ స్పందించింది. అది కేవలం ఇరాన్ ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలను ఉదరహించడం కోసం చేసిన పోస్టు మాత్రమేనని వెల్లడించింది. అయితే అందులో ఉపయోగించిన మ్యాప్ ఫొటో.. దేశాల సరిహద్దును కచ్చితంగా చూపించడంలో విఫలం అయిందంటూ తన తప్పును ఒప్పుకుంది. ఈ తప్పిదానికి మేము క్షమాపణలు తెలియజేస్తున్నామంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది.ఇరాన్‌తో భీకర ఉద్రిక్తతల నడుమ ఇజ్రాయెల్ ఇలా భారత దేశానికి క్షమాపణలు చెప్పడంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఇజ్రాయెల్ ఇటీవల ఇరాన్ అణు సౌకర్యాలు, సైనిక కమాండర్లను లక్ష్యంగా చేసుకుని "రైజింగ్ లయన్" అనే పేరుతో పెద్ద ఎత్తున ఆపరేషన్ నిర్వహించింది. దీనికి ప్రతీకారంగా ఇరాన్.. బాలిస్టిక్ క్షిపణులను టెల్ అవీవ్, ఇతర ఇజ్రాయెల్ నగరాలపైకి ప్రయోగించింది. ఈ దాడులు ప్రతిదాడులతో మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న సమయంలో.. పోస్ట్ చేసిన తప్పుడు పటం అనవసరమైన వివాదానికి కారణమైంది.

## అహ్మదాబాద్ టూ పహల్గామ్ ఎటాక్ 6 నెలల్లో అనేక విషాదాలు..

**అహ్మదాబాద్-నవభూమి:** 2025 సంవత్సరం సగం కూడా పూర్తికాకముందే భారతదేశం అనేక సవాళ్లను ఎదుర్కొంది. తాజాగా చోటు చేసుకున్న అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాద ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. దీంతో పాటు గత 6 నెలల్లో అనేక ప్రమాదాలు దేశాన్ని కుదిపేశాయి. ఈ ప్రమాదాలు మనం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, భద్రతా లోపాలు, సహాయక చర్యల లోపాలపై ఆలోచించేలా చేస్తున్నాయి. భారతదేశంలో గత ఆరు నెలల్లో జరిగిన విషాదాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**ఎయిర్ ఇండియా ప్రమాదం..**

అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాలలో అంతులేని విషాదాన్ని నింపింది. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌లోని గాట్విక్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కేవలం కొన్ని సెకన్లలోనే కూలిపోయింది. ఈ ఘటనలో విమానంలో ఉన్న 242 మందిలో కేవలం ఒకే ఒక్కడు ప్రాణాలతో బయటపడగా మిగతా 241 మంది దుర్మరణం పాలయ్యారు. భారీ ప్రమాదం కావడంతో ప్రయాణికుల మృతదేహాలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. అంతేకాకుండా, ఈ విమానం మెడికల్ కాలేజీ హాస్టల్లోకి దూసుకెళ్లడంతో 33 మంది మెడికోలు కూడా దుర్మరణం చెందారు. మొత్తానికి ఈ ఘోర ప్రమాదంలో 274 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఇంకా కొంత మంది ఆస్పత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

**చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట**

బెంగళూరులో జూన్ 4న తలపెట్టిన ఆర్‌సీబీ విజయోత్సవ వేడుకల్లోనూ ఘోర విషాదం చోటుచేసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 18 ఏళ్ల తర్వాత తొలిసారి %ఖూా% కప్ గెలుచుకోవడంతో పరిమితికి మించి వేలాదిగా క్రికెట్ అభిమానులు చిన్నస్వామి స్టేడియం వద్దకు తరలి వచ్చారు. ఈ క్రమంలో అక్కడ భారీ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో 11 మంది మృత్యువాతపడ్డారు. అంతేకాకుండా 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై విచారించిన అధికారులు.. విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించిన పలువురిని సస్పెండ్ చేశారు.

**పహల్గామ్ ఎటాక్..**

పహల్గామ్ ఎటాక్.. ఈ ఏడాది జరిగిన అతి పెద్ద విషాద ఘటనల్లో ఇది కూడా ఒకటి. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్ర దాడిలో 27 మంది అమాయక పౌరులు చనిపోవడంతో దేశవ్యాప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి. ఇందుకు ప్రతీకారంగా భారత బలగాలు ఆపరేషన్ సిందూర్ పేరుతో మే 7న పాక్, పీఓకేలోని 9 ఉగ్రవాద స్థావరాలపై మెరుపుదాడులు చేశాయి. ఈ దాడుల్లో దాదాపు 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టారు. 11 పాక్ ఎయిర్‌బేస్‌లకు చెందిన ఎయిర్‌ఫీల్డ్‌లను కూడా మన బలగాలు ధ్వంసం చేశాయి. దీంతో బెంబేలెత్తిన పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదనతో ముందుకు రావడంతో భారత్ అందుకు అంగీకరించింది.

**మహా కుంభమేళా తొక్కిసలాట**


ఈ ఏడాది జనవరి 29న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభమేళాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. మౌని అమావాస్య సందర్భంగా పవిత్ర త్రివేణి సంగమస్థలి వద్ద బ్రహ్మ ముహూర్తంలో అమృత స్నానాలు ఆచరించేందుకు దేశం నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అయితే, అక్కడ తొక్కిసలాట జరిగి 40 మంది మృతి చెందారు. అంతేకాకుండా మరో 60 మందికి పైగా గాయాలపాలయ్యారు.

## రూ.2 కోట్లు ఇస్తే.. మా నాన్నను తిరిగి తీసుకొస్తారా.. కూతురు ఆవేదన

**అహ్మదాబాద్-నవభూమి:** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం వందల కుటుంబాల్లో విషాదం నింపింది. ఈ ఘటనలో 270మందికి పైగా మృతిచెందారు. గత దశాబ్ద కాలంలో జరిగిన విమాన ప్రమాదాల్లో అత్యంత తీవ్రమైన సంఘటనగా నిలిచింది. అయితే ఈ ప్రమాదంలో కొందరు ప్రయాణికుల మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా ఉన్నాయి. దీంతో మృతదేహాలను గుర్తించేందుకు డీఎన్ఏ శాంపిళ్లు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఓ బాధితురాలు బీజే మెడికల్ కాలేజీలో డీఎన్ఏ నమూనాలు ఇవ్వడానికి వచ్చి కన్నీటి పర్యంతమయ్యారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ క్రమంలో ఆ మహిళ అన్న మాటలు గుండెల్ని పిండేస్తున్నాయి.అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా ఏఐ-171 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన ఫల్గుణి అనే మహిళ.. తన ఆవేదనను వ్యక్తం చేశారు. టాటా గ్రూప్‌నకు రూ.2 రెండు కోట్లు ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని.. తన తండ్రిని తిరిగి తీసుకువస్తారా అని ప్రశ్నించారు. అక్కడికి వచ్చిన బాధితుల కుటుంబాలను కూడా ఫల్గుణి మాటలు తీవ్ర ఆవేదనకు గురిచేశాయి.మరోవైపు.. ప్రమాదం జరిగిన తర్వాత టాటా గ్రూప్ బాధితులకు ఒక్కొక్కరికి రూ.1 కోటి ఎక్స్ గ్రేషియా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, డబ్బుతో తన తండ్రిని తిరిగి తీసుకురాలేమ ని వాపోయారు ఫల్గుణి. "పరిహారంతో నా తండ్రిని తిరిగి తీసుకురాగలరా? మా అమ్మకు ఆరోగ్యం సరిగా లేదు. ఆమెకు మా నాన్న అవసరం ఉంది. నాకు ఆయన ప్రేమ, ఆప్యాయతలు కావాలి. ఎప్పుడూ ఎయిర్ ఇండియాలో ప్రయాణించడానికి ఇష్టపడే నా తండ్రిని తిరిగి తీసుకొస్తే.. నేను వారికి రూ. 2 కోట్లు ఇస్తాను" అని ఫల్గుణి కన్నీటిపర్యంతమయ్యారు. ఆమె తన రక్తం నమూనా ఇవ్వడానికి వేచి ఉన్న సమయంలో భావోద్వేగానికి గురయ్యారు.

విమానంలో బ్లాక్ బాక్స్ అంటే ఏంటి.. ప్రమాద కారణాలు ఎలా తెలుస్తాయి?ఇప్పటివరకు 219 మంది నుంచి నమూనాలు సేకరించామని సివిల్ హాస్పిటల్ అధికారులు తెలిపారు. విదేశీయుల నుంచి కూడా నమూనాలు తీసుకున్నామని చెప్పారు. మృతదేహాల అవశేషాల డీఎన్ఏ విశ్లేషణ జరుగుతోందని.. శాంపిళ్లతో అవి సరిపోలిన జరిగిన తర్వాత గుర్తింపు మొదలవుతుంది తెలిపారు. ఫలితాలు వచ్చాక మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అధికారులు వెల్లడించారు.డీఎన్ఏ విశ్లేషణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియకు 48 నుంచి 72 గంటల సమయం పట్టే అవకాశం ఉంది. శనివారం నుంచి ప్రాథమిక గుర్తింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని భావిస్తున్నారు. కాగా, గుజరాత్ ఫోరెన్సిక్ నిపుణులకు ఇది ఒక పెద్ద సవాలుగా మారింది. గతంలో రాజ్‌కోట్ గేమ్ జోన్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి అవశేషాలను గుర్తించడంలో ఈ బృందాలు పనిచేశాయి.

## అప్పులిచ్చి బలవంతంగా వసూలు చేస్తే
# 5 ఏళ్ల జైలుశిక్ష, రూ.5 లక్షల జరిమానా




**న్యూఢిల్లీ-నవభూమి:** సాధారణంగానే అనేక మంది అప్పులు ఇస్తూ.. వాటిపై వడ్డీలు వసూలు చేస్తూ జీవిస్తుంటారు. మన దగ్గరే ఉంటే డబ్బు పెరగదని భావిస్తూ ఇలా తెలిసిన వాళ్లకు, తెలియని వాళ్లకు డబ్బులు ఇస్తుంటారు. ఆపై వారి కట్టలేని పరిస్థితి ఉంటే బలవంతంగా వారి వద్ద నుంచి వసూలు చేస్తుంటారు. కొన్నిసార్లు వారిచ్చిన డబ్బుకు సరిపడే ఆస్తిని కూడా స్వాధీనం చేసుకుంటారు. ఇలాంటి వారికే తమిళనాడు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ముఖ్యంగా బలవంతంగా రుణాలు వసూళ్లు చేస్తే కఠిన శిక్షలు వేసేందుకు సిద్ధం అయింది. బెదిరించి మరీ అప్పులు వసూలు చేసినట్లు తేలితే.. ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల జరిమానా విధించబోతున్నట్లు సర్కారు వివరించింది. ఇటీవలే ఇందుకు సంబంధించిన బిల్లును ప్రవేశ పెట్టగా.. తాజాగా ఈ బిల్లుకు గవర్నర్ ఆర్.ఎన్ రవి ఆమోదం తెలిపారు.తమిళనాడులో ఇకపై బలవంతపు రుణ వసూళ్లకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని సర్కారు తెలిపింది. రుణగ్రహీతలను వేధించడం, బెదిరించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడానికి ఉద్దేశించిన కీలక బిల్లుకు గవర్నర్ ఆర్.ఎన్. రవి తాజాగా ఆమోదం తెలిపారు. రాష్ట్రంలోని చిరు వ్యాపారులు, సామాన్య ప్రజలు అప్పులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్న రుణదాతల నుంచి తీవ్రమైన వేధింపులను ఎదుర్కొంటున్నట్లు ఇటీవలే పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా రాష్ట్రంలోని కొన్ని ఫైనాన్స్ సంస్థలు బెదిరింపులకు పాల్పడుతున్నాయని చెప్పారు. అప్పులు కట్టమని బలవంతం చేస్తున్నారని ప్రజలు వివరించారు.దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్.. ఏప్రిల్ 26వ తేదీన ఒక కొత్త బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అప్పు ఇచ్చిన సంస్థలు ఎవరినీ బెదిరించకూడదని, బలవంతంగా డబ్బు వసూలు చేయకూడదని ఆయన అన్నారు. అయితే డీఎంకే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'తమిళనాడు నిషేధిత బలవంతపు రుణ వసూలు బిల్లు 2024'కు గవర్నర్ ఆమోద ముద్ర వేయడంతో.. ఇప్పుడు ఇది చట్టంగా మారింది. ఈ చట్టం ప్రకారం అప్పు ఇచ్చిన సంస్థలు అప్పు తీసుకున్న వారిని లేదా వారి కుటుంబ సభ్యులను బెదిరించకూడదు. వారి ఆస్తులను స్వాధీనం చేసుకోకూడదు.అలా చేస్తే 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 5 లక్షల జరిమానా విధించబడుతుంది. అలాగే ఎవరైనా బలవంతంగా అప్పు వసూలు చేయడం వల్ల ఆత్మహత్య చేసుకుంటే, అప్పు ఇచ్చిన సంస్థే ఆత్మహత్యకు కారణమని భావిస్తారు. ఇలాంటి కేసుల్లో నిందితులకు బెయిల్ కూడా ఇవ్వరు. ఈ చట్టం రుణగ్రహీతలకు రక్షణ కల్పించడమే కాకుండా, రుణ వసూలు పద్ధతులలో పారదర్శకతను, చట్టబద్ధతను తీసుకువస్తుంది.ఈ బిల్లుతో పాటు, 'తమిళనాడు పంచాయతీలు (రెండో సవరణ) బిల్లు 2024'కు కూడా గవర్నర్ ఆమోదం తెలిపారు. ఇది పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన కొన్ని నిబంధనలను సవరించడానికి ఉద్దేశించబడింది. రెండు బిల్లుల ఆమోదంతో రాష్ట్రంలో పరిపాలన, పౌర సంబంధిత విషయాలలో మరిన్ని సంస్కరణలకు మార్గం సుగమం అయినట్లయింది. బలవంతపు వసూళ్ల నివారణ చట్టం, రుణ సంక్షోభంలో కూరుకుపోయిన ఎంతో మందికి ఊరటనిస్తుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇది రుణ వసూళ్ల ప్రక్రియలో మానవత్వాన్ని, చట్టపాలనను పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

## యువ కామరాజర్ అంటూ.. పొగడ్తలు వద్దు

**చెన్నై-నవభూమి:** వచ్చే యేడాది జరుగనున్న ఎన్నికల గురించి ప్రస్తావించవద్దని, తనను 'యువనేత కామరాజర్' అంటూ తనపై పొగడ్తల వర్షం కురిపించకూడదని తమిళగ వెట్రి కళగం (టీవీకే) నేత, సినీ నటుడు విజయ్ విద్యార్థులకు హితవు పలికారు. శుక్రవారం ఉదయం మూడో విడతగా పదో తరగతి, ప్లస్-2 పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు విద్యా అవార్డులు, నగదు కానుకలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ మాట్లాడుతూ.. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో 240 మంది మృతిచెందిన దుర్ఘటన దేశ ప్రజలందరినీ శోకసముద్రంలో పడేసిందన్నారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ కాసేపు మౌనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత విజయ్ టెన్త్, ప్లస్-2 లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఆ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విజయ్‌తో ఫొటోలు తీసుకునేందుకు పోటీపడ్డారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు వచ్చే యేడాది జరుగనున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించి, తమ పార్టీ గురించి ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని,అదే విధంగా తనపై ఆదరాభిమానాలు వ్యక్తం చేస్తున్న విద్యార్థులు తనను యువ కామరాజర్‌గా పిలువకూడదని హితవు పలికారు. విద్యార్థులు ఎల్లప్పుడూ విద్యపైనే దృష్టిసారించాలని, అప్పుడే వారంతా ఉన్నతస్థితికి చేరుకుంటారని అన్నారు.



# 15 ఏళ్ల తర్వాత కలిశారు.. విమానం విషాదం మిగిల్చింది..



**అహ్మదాబాద్-నవభూమి:**అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో 242 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ 242 మందిలో జావెద్ కుటుంబం కూడా ఉంది. ప్రమాదంలో జావెద్, జావెద్ భార్య మరియం.. వారి ఐదేళ్ల కుమారుడు, నాలుగేళ్ల కూతురు చనిపోయారు. జావెద్ చదువుల నిమిత్తం ఇండియా నుంచి 11 ఏళ్ల క్రితం లండన్ వెళ్లిపోయాడు. అక్కడ మరియం అనే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ప్రస్తుతం అతడికి బ్రిటీష్ పౌరసత్వం ఉంది. బక్రీద్ సందర్భంగా జావెద్ తన కుటుంబంతో పాటు అహ్మదాబాద్ వచ్చాడు. జావెద్ తోబుట్టువులు 15 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. కుటుంబం మొత్తం ఎంతో సంతోషంగా బక్రీద్ జరుపుకుంది. జావెద్ తల్లి సంతోషానికి హద్దులు లేకుండా పోయాయి. కొన్ని రోజులు ఫ్యామిలీతో గడిపిన తర్వాత.. జూన్ 12వ తేదీన జావెద్ ఫ్యామిలీ లండన్ బయలు దేరింది. ఏఐ 171 విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే కుప్పకూలిపోయింది. జావెద్ ఫ్యామిలీ మొత్తం చనిపోయింది.ఈ విషయం అతడి తల్లికి చెప్పలేదు. ఆమె గుండె సంబంధిత సమస్యతో బాధపడుతోంది. ఇది వరకే స్టంట్ వేశారు. మరికొన్ని రోజుల్లో మరో స్టంట్ వేయాల్సి ఉంది. అందుకే ఆమెకు చెప్పలేదు. జావెద్ సోదరుడు ఇంతియాజ్ మీడియాతో మాట్లాడుతూ.. 'అతడు నా తమ్ముడు. మాతో సంతోషంగా గడపడానికి అహ్మదాబాద్ వచ్చాడు. ఈ ప్రమాదంలో మా కుటుంబసభ్యుల్ని కోల్పోయాము. దీనికి బాధ్యత ఎవరిది. 240 మందికి పైగా చనిపోయారు. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే కూలిపోయింది.




## ఒడిశాలో పేలిన ఐఈడీ.. సీఆర్పీఎఫ్ అధికారి మృతి



**భువనేశ్వర్-నవభూమి::** ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలో శనివారం ఉదయం ఘోరం జరిగింది. మావోయిస్టుల కోసం కూంబింగ్ నిర్వహిస్తుండగా ఐఈడీ పేలింది. ఈ పేలుడు ధాటికి సీఆర్పీఎఫ్ అధికారి ప్రాణాలు కోల్పోయాడు.అప్రమత్తమైన ఒడిశా పోలీసులు.. ఐఈడీ పేలిన పరిసర ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. మృతి చెందిన సీఆర్పీఎఫ్ ఆఫీసర్‌ను ఏఎస్ఐ సత్యబాన్ కుమార్ సింగ్(34)గా గుర్తించారు. తీవ్ర గాయాలపాలైన కుమార్ సింగ్‌ను రూర్కేలాలోని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. కుమార్ సింగ్ స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని ఖుషినగర్ జిల్లా.రూర్కేలాలోని కే బాలంగ్ గ్రామ సమీపంలోని అడవుల్లో సీఆర్పీఎఫ్ జవాన్లు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ పోలీసులు కలిసి కూంబింగ్ నిర్వహిస్తుండగా ఐఈడీ పేలింది. ఈ ఘటన శనివారం ఉదయం 6 గంటలకు జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.

## విజయ్ రూపానీకి నివాళి.. రాజ్‌కోట్‌లో మార్కెట్‌లు బంద్..




**అహ్మదాబాద్-నవభూమి:** అహ్మదాబాద్ లో ఎయిరిండియా విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ కి రాజ్‌కోట్‌లోని వ్యాపారులు నివాళులు అర్పించారు. ఆయన మృతికి సంతాపంగా ఇవాళ రాజ్‌కోట్‌లోని మార్కెట్‌లు అన్నింటిని బంద్ చేశారు.రాజ్‌కోట్ ప్రజలను విజయ్ రూపానీ ఎంతో ప్రేమగా చూసుకునేవారని, ఎప్పుడూ ప్రజలతో మమేకమయ్యేవారని స్థానికుడు నవనీత్ గుర్తుచేసుకున్నారు. రాజ్‌కోట్‌లో ఆయన ఎన్నో అభివృద్ధి పనులు చేశారని చెప్పారు. రూపానీ ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన ప్రమాదాన్ని రాజ్‌కోట్ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని అన్నారు.కాగా గత గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో విమానంలో ఉన్నవారు 241 మంది కాగా, బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంలో ఉన్నవాళ్లు 33 మంది. మరణించిన 241 మంది విమాన ప్రయాణికుల్లో విజయ్ రూపానీ కూడా ఒకరు.

## ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం.. సీసీఎస్ భవన్‌లో మంటలు



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశ రాజధాని ఢిల్లీ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. జన్‌పథ్ రోడ్డు లో ఉన్న సీసీఎస్ భవనంలో శనివారం ఉదయం మంటలు చెలరేగాయి. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుంది. దాదాపు 13 ఫైరింజన్లతో మంటలను అదుపుచేసేందుకు ప్రయత్నిస్తోంది. 'జన్‌పథ్ రోడ్డులోని సీసీఎస్ భవనంలో అగ్నిప్రమాదం సభవించింది. 13 ఫైరింజన్లు ప్రమాద స్థలికి చేరుకున్నాయి. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం' అని అగ్నిమాపక శాక అధికారులు తెలిపారు. అయితే, ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఎలాంటి సమాచారం రాలేదు. కాగా, ఇటీవలే ఢిల్లీలో వరుస అగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నివాస, వ్యాపార సముదాయాల్లో ఎక్కడో ఒకచోట మంటలు వ్యాపిస్తున్నాయి. ఇటీవలే ద్వారకా ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో తండ్రి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## భగ్గుమంటున్న భానుడు.. స్కూళ్లకు ఈ నెల 30 వరకు సెలవులు పొడిగింపు



**న్యూఢిల్లీ-నవభూమి:**ఉత్తరప్రదేశ్ లో భానుడి భగభగలు కొనసాగుతు న్నాయి. జూన్ రెండో వారం ముగుస్తున్నా ఎండలు దంచికొడుతున్నాయి. దాంతో యూపీ ప్రాథమిక విద్యా మండలికీలక నిర్ణయం తీసుకున్నది. ఒకటి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థుల సెలవుల ను జూన్ 30 వరకు పొడిగించారు.ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 16 నుంచి పాఠశాలలు ఓపెన్ కావాల్సి ఉంది. కానీ ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో సెలవులను మరో 15 రోజులు పొడిగించారు. అయితే పాఠశాలల టీచర్‌లు, ఇతర సిబ్బంది మాత్రం విధులకు హాజరుకావాల్సి ఉంటుందని యూపీ ప్రాథమిక విద్యామండలి ఒక ప్రకటనలో పేర్కొన్నది.ఒకటి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు జూన్ 30తో సెలవులు ముగుస్తాయని, జూలై 1న తరగతులు ప్రారంభమవుతాయని యూపీ ప్రాథమిక విద్యామండలి తెలిపింది.

## విమానం టేకాఫ్‌కు ముందే ఈ సమస్యలు కనిపించాయి.. ఆకాష్ సెన్సేషనల్ కామెంట్స్..



**అహ్మదాబాద్-నవభూమి:**జూన్ 12న గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ సమీపంలో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురి చేసింది. ఢిల్లీ నుండి అహ్మదాబాద్‌కు వచ్చిన ఈ విమానం అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన కేవలం కొద్ది నిమిషాల్లోనే కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మందిలో 241 మంది మృతి చెందారు. కేవలం ఒకే ఒక్క ప్రయాణికుడు మాత్రం లక్కీగా బయటపడ్డాడు.అయితే, ఢిల్లీ నుండి అహ్మదాబాద్ చేరుకున్నప్పుడు అందులో కూర్చున్న ప్రయాణికుడు ఆకాష్ వత్స ఒక వీడియో తీసి విమానం నుండి దిగిపోయాడు. ఈ వీడియోలో విమానంలో కొన్ని లోపాలు కనిపించాయని పేర్కొన్నాడు. విమానం టేకాఫ్ అయ్యే ముందు దాదాపు 15 నిమిషాలు రన్‌వేపై ఆగి ఉందని, విమానంలో ఏసీ పనిచేయడం లేదని, క్యాబిన్ సిబ్బందిని పిలవడానికి బటన్‌లు పనిచేయడం లేదని ఆకాష్ వివరించాడు.

# ట్రంప్ వార్నింగ్ లెక్కచేయని ఇరాన్



**న్యూఢిల్లీ-నవభూమి:**ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌లోని అణు స్థావరాలపై ఇజ్రాయెల్ వందకు పైగా బాంబులతో విరుచుకుపడింది. అదే స్థాయిలో ఇరాన్ ప్రతిస్పందించింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్న సమయంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఇప్పటికైనా తమతో అణు ఒప్పందంపై చర్చలకు రావాలని చెప్పారు. లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా ఇరాన్ స్పందించింది. తమ అణు కార్యక్రమంపై అమెరికాతో చర్చలు జరపడం ఇక అర్థరహితమని పేర్కొంది. తమపై దాడి చేసేందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు పలికిందని ఆరోపించింది.

**అమెరికా వైఖరిపై ఇరాన్ అభ్యంతరం..**

అమెరికా ఒకవైపు ఇరాన్‌పై దాడులకు మద్దతునిస్తూనే.. మరోవైపు అణు ఒప్పందంపై చర్చలకు ఆహ్వానించడం సరైన చర్య కాదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘై పేర్కొన్నారు. అమెరికా అనుమతి లేకుండా ఇజ్రాయెల్ తమపై దాడి చేసే అవకాశమే లేదని అన్నారు. అమెరికా, ఇరాన్ మధ్య ఒమన్ మధ్యవర్తిత్వంలో చర్చలు జరుగుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు ఇరుదేశాల మధ్య 5 సార్లు చర్చలు జరిగినప్పటికీ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు. ఆదివారం ఆరోసారి చర్చలు జరగాల్సి ఉంది. అయితే, ప్రస్తుత యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఈ చర్చలు జరుగుతాయా లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొంది.అయితే, ఇరాన్, అమెరికా మధ్య అణు ఒప్పందంపై సుదీర్ఘ కాలంగా చర్చలు జరుగుతున్నాయి. తమ అణు కార్యక్రమం శాంతియుత ప్రయోజనాలు, విద్యుత్ ఉత్పత్తి కోసమే అని ఇరాన్ వాదిస్తుండగా.. పశ్చిమ దేశాలు (ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్) అణ్వాయుధాల తయారీకి రహస్య ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించాయి. ఫలితంగా ఐక్యరాజ్యసమితి, అమెరికా, యూరోపియన్ యూనియన్ ఇరాన్‌పై తీవ్ర ఆర్థిక ఆంక్షలు విధించాయి. ఈ క్రమంలో 2000ల మధ్యలో ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రాంపై ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడి వచ్చింది. దీంతో %ూ%5ం1 దేశాలతో (చైనా, ఫ్రాన్స్, జర్మనీ, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా) పాటు యూరోపియన్ యూనియన్ ఇరాన్‌తో చర్చలు ప్రారంభించాయి. సుదీర్ఘ చర్చల తరువాత 2015లో ఇరాన్, 5ం1 దేశాల మధ్య జాయింట్ కాంప్రెహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందం ప్రకారం.. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని గణనీయంగా తగ్గించుకోవాలి. యురేనియం శుద్ధి పరిమితులను పాటించాలి. సెంట్రిఫ్యూజ్‌ల సంఖ్యను తగ్గించుకోవాలి. ఇరాన్ అణు కేంద్రాలపై అంతర్జాతీయ అణుశక్తి సంస్థ తనిఖీలను నిర్వహించడానికి అనుమతించాలి. దీనికి ప్రతిగా ఇరాన్‌పై విధించిన ఆర్థిక ఆంక్షలను పాక్షికంగా లేదా పూర్తిగా ఎత్తివేయాలి. అయితే 2018లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో %జీజూూూ% నుంచి అమెరికా బయటకు వచ్చింది. అనంతరం ఇరాన్‌పై ఆంక్షలు విధించారు. దీంతో ఇరాన్ కూడా ఒప్పందాన్ని బేఖాతరు చేస్తూ.. యురేనియం శుద్ధి స్థాయిని పెంచడం, కొత్త సెంట్రిఫ్యూజ్‌లను తయారు చేయడం మొదలు పెట్టింది.

**మళ్లీ మొదటికొచ్చిందా..**

2021లో బైడెన్ అధికారంలోకి వచ్చి ఇరాన్‌తో చర్చలను మళ్లీ కొనసాగించాలని చూశారు. అయితే తమపై ఉన్న ఆంక్షలను పూర్తి ఎత్తివేయాలని ఇరాన్ డిమాండ్ చేసింది. ఇటీవల, ఒమన్ వంటి దేశాల మధ్యవర్తిత్వంతో ఇరాన్, అమెరికా మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్.. ఇరాన్ అణు స్థావరాలపై దాడులు చేయడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చినట్లు అయింది. ఇరాన్ తాజా ప్రకటనతో ఈ చర్చలు పూర్తిగా ఆగిపోయే అవకాశమూ లేకపోలేదు. దీంతో ఇరాన్ మళ్లీ తన అణు కార్యక్రమన్న మొదలుపెట్టే చేసే అవకాశం కూడా ఉంది. ఇరాన్ అణు ఒప్పందంపై ప్రస్తుతం అనిశ్చితి కొనసాగుతోంది.

# 'తిరిగొస్తానని అమ్మ చెప్పింది'

### విమాన ప్రమాద మృతురాలి కుమార్తె ఎదురుచూపులు..కన్నీరు పెట్టిస్తున్న చిన్నారి మాటలు



**అహ్మదాబాద్-నవభూమి:**అహ్మదాబాద్ లో గత గురువారం మధ్యాహ్నం జరిగిన విమాన ప్రమాదం వందల ఇళ్లలో విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది, బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ బిల్డింగులో ఉన్న 33 మంది ప్రాణాలు కోల్పోయారు. మెడికల్ కాలేజీకి చెందిన మరో 20 మంది తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.విమానంలోని 241 మంది మృతుల్లో 229 మంది ప్రయాణికులు కాగా.. 10 మంది సిబ్బంది, ఇద్దరు పైలట్‌లు ఉన్నారు. ఆ 10 మంది సిబ్బందిలో మహారాష్ట్రకు చెందిన అపర్ణ మహాదిక్ ఒకరు. ఆమె ఎన్సీపీ ఎంపీ సునీల్ తట్కరేకు బంధువు. మహారాష్ట్ర మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ఆదితి తట్కరే.. అపర్ణకు వదిన అవుతుంది. ప్రమాదంలో ఆదితి మరణించడంతో.. ఇటీవలే ఓ బర్త్‌డే పార్టీలో ఆమెను కలిసిన విషయాన్ని ఆదితి తట్కరే గుర్తుచేసుకున్నారు.అయితే ప్రమాదంలో ఆదితి తట్కరే ప్రాణాలు కోల్పోయినా ఈ విషయాన్ని చిన్నారి అయిన ఆమె కూతరుకు ఇంకా తెలియజేయలేదు. దాంతో తల్లితో మాట్లాడేందుకు ఆ చిన్నారి మాటిమాటికి తన తల్లికి ఫోన్ చేస్తుండటం చూపరులను కంటతడిపెట్టిస్తోంది. 'తిరిగొస్తానని అమ్మ చెప్పింది' అంటూ ఆ బాలిక అమాయకంగా ఎదురుచూస్తుండటం కలచివేస్తుంది. డీఎన్ఏ శాంపిల్స్ సరిపోలే వరకు బాలికకు విషయం చెప్పవద్దనే ఉద్దేశంతోనే చెప్పలేదని ఆదితి తట్కరే తెలిపారు.

## ముందు భూకంపం అనుకున్నాం..

### ఎక్కడ చూసినా పొగ, మంటలే.. విమాన ప్రమాద ఘటనపై స్థానికులు



**అహ్మదాబాద్-నవభూమి:** అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియాకు చెందిన డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో టేకాఫ్ అయిన నిమిషాల్లోనే సమీపంలోని ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిపోయింది. దీంతో పెద్ద శబ్దంతో మంటలు వ్యాపించాయి. ప్రమాదంలో ప్రయాణికులు, స్థానికులు మొత్తం 274 మంది వరకూ ప్రాణాలు కోల్పోవడంతో యావత్తు దేశం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది.మరోవైపు ఈ ప్రమాద ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తమకు ఎదురైన భయంకరమైన అనుభవాన్ని తాజాగా మీడియాతో పంచుకున్నారు. భారీ శబ్దం రావడంతో మొదట భూకంపంగా, బాంబు పేలుడుగా భావించినట్లు ఓ స్థానిక మహిళ తెలిపింది. 'మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో పెద్ద శబ్దం వినిపించింది. ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఉన్న మాకు భారీ శబ్దాలు సాధారమే.కానీ, ఈ సారి మా చెవులు పగిలిపోయేంతగా శబ్దం వచ్చింది. ముందుగా భూకంపం అనుకున్నాం. ఇల్లు, డైనింగ్ టేబుల్, వస్తువులు తీవ్రంగా ఊగిపోయాయి. తర్వాత బాంబు పేలిందేమే అనుకున్నాం. వెంటనే ఇంటి బయటకు వెళ్లి చూడగా.. విమానం కూలిపోయి కనిపించింది. ఆకాశం మొత్తాన్ని నల్లటి పొగ కమ్ముకుంది. ఎక్కడ చూసినా విమాన శిథిలాలు, మంటలే కనిపిస్తున్నాయి' అంటూ ఓ మహిళ తమకు ఎదురైన భయంకరమైన అనుభవాన్ని మీడియాతో పంచుకుంది.మరో మహిళ మాట్లాడుతూ.. 'నేను ఇంట్లో ఉండగా.. పెద్ద శబ్దం వచ్చింది. బయట మొత్తం నల్లటి పొగ కమ్ముకుంది. మంటలు ఒక భవనం నుంచి మరో భవనం వరకూ వ్యాపించాయి. భూకంపమో, లేక బాంబు పేలుడు సంభవించినట్లు అనిపించింది' అని తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి దాదాపు 500 మీటర్ల దూరంలో నివాసం ఉంటున్న బహదూర్ క్షత్రి అనే నివాసి ఘోర ప్రమాదం గురించి వివరించారు.'మా ఇల్లు ప్రమాదం జరిగిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలోనే ఉంది. నాకు పెద్ద శబ్దం వినిపించింది. మొదట ఇది భారీ తుఫాను, భూకంపమో అనుకున్నా. ఇంతలో బయట నుంచి పెద్ద పెద్దగా కేకలు వినిపించాయి. విమానం కూలిపోయిందంటూ ప్రజలు అరుస్తున్నారు. దీంతో బయటకు వెళ్లి చూడగా.. మొత్తం పొగే కనిపించింది. చుట్టూ మంటలే. హాస్టల్‌లోని మెస్‌లో ఉన్న విద్యార్థులు సహాయం కోసం అర్థనాదాలు చేస్తున్నారు. వెంటనే మేము వారిని కాపాడేందుకు అక్కడికి వెళ్లాము. ఆర్మీ సిబ్బందితోపాటు, శిథిలాల నుంచి ఐదుగురు విద్యార్థులను సజీవంగా రక్షించాము. కానీ వారి పరిస్థితి విషమంగా ఉంది. భయంకరమైన స్థితిలో ఉన్న మృతదేహాలను కూడా గుర్తించాము' అని చెప్పుకొచ్చారు.

# 3వ రోజు శిథిలాల నుంచి మృతదేహం లభ్యం



**అహ్మదాబాద్-నవభూమి:**అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత, సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. దీని తర్వాత, వరుసగా మూడవ రోజు శిథిలాల నుండి ఒక మృతదేహం కనుగొనడం జరిగింది. విమానం తోక భాగంలో ఒక మృతదేహాన్ని గుర్తించారు. శనివారం(జూన్ 14) ఎయిర్ ఇండియా %AI%-171 విమానం వెనుక భాగం శిథిలాల నుండి సహాయక సిబ్బంది మరొక మృతదేహాన్ని వెలికితీశారు. విమాన ప్రమాదం తర్వాత కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ సభ్యులు శనివారం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వీటన్నింటి మధ్య, శిథిలాలను తొలగించే పని సంఘటనా స్థలంలో జరుగుతోంది.శనివారం ఉదయం, విమానం వెనుక భాగంలో ఒక మృతదేహాన్ని గుర్తించారు. %చీణ=ఖీ% బృందం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుంది. ప్రస్తుతం, మృతదేహాన్ని ఫోరెన్సిక్ దర్యాప్తు కోసం పంపారు. అదే సమయంలో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో సభ్యులు కూడా అక్కడే ఉన్నారు. సంఘటన జరిగిన ప్రదేశం మొత్తాన్ని సురక్షితంగా ఉంచారు.దర్యాప్తు ప్రారంభించామని చెప్పారు. దీనికి సంబంధించిన ఏ సమాచారం అయినా పౌర విమానయాన మంత్రిత్వ శాఖ విడుదల చేస్తుందన్నారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో బంధువుల పరిస్థితి విషమంగా ఉంది. మూడవ రోజు కూడా, తమవారి మృతదేహాల కోసం చాలా మంది బంధువులు ఇబ్బంది పడుతున్నట్లు కనిపిస్తోంది. కాగా, ఇప్పటి వరకు 240 మంది వ్యక్తుల నమూనాలను తీసుకున్నట్లు సివిల్ ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.జూన్ 12వ తేదీ గురువారం అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్తున్న విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. విమానం బిజె మెడికల్ కాలేజీ హాస్టల్‌ను ఢీకొట్టింది. దీని వల్ల హాస్టల్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది. 5 మంది విద్యార్థులు మరణించారు. ఎయిర్ ఇండియా విమానంలో 242 మంది ప్రయాణికులతో పాటు 12 మంది సిబ్బంది ఉన్నారు, వీరిలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్, ఒక కెనడియన్ పౌరుడు ఉన్నారు. ఈ విమానంలో ఉన్న 242 మంది ప్రయాణికులలో 241 మంది మరణించారు. మొత్తం ప్రయాణీకులలో, ఒకరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదం నుండి బ్రిటిష్ పౌరుడు విశ్వాస్ కుమార్ రమేష్ బయటపడ్డాడు. కానీ అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నాడు.అహ్మదాబాద్‌లో సహాయక చర్యలకు సహాయం చేయడానికి నేషనల్ సెక్యూరిటీ గార్డ్ బృందాన్ని శనివారం ఉదయం మోహరించినట్లు పేర్కొంది. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో , డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్, స్థానిక పోలీసులు సహా బహుళ సంస్థలు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నాయి. జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు కూడా శుక్రవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# భార్య తనపై పెట్టిన కేసు సెక్షన్ పేరుతో టీ స్టాల్




**న్యూఢిల్లీ-నవభూమి:**భార్య తనపై పెట్టిన కేసులకు నిరసనగా అత్తారింటి ముందు టీకొట్టు పెట్టి చేతులకు బేడీలు వేసుకొని ఓ భర్త టీ అమ్ముతున్న ఘటన రాజస్థాన్‌లోని అంటా జిల్లాలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్‌కు చెందిన కృష్ణ కుమార్ ధాకడ్ అనే వ్యక్తికి మీనాక్షి మాలవ్ అనే యువతితో 2018లో వివాహం జరిగింది. పెళ్లైన కొన్ని రోజులకు ఈ దంపతులు తేనెటీగల పెంపకం వ్యాపారాన్ని స్టార్ట్ చేశారు. ఈ వ్యాపారంతో వీరు చుట్టుపక్కన ఉన్న మహిళలకు కూడా ఉపాధి కల్పించారు. దీంతో వీరికి మంచి గుర్తింపు వచ్చింది. అయితే కొన్ని రోజుల తర్వాత తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి పుట్టింటికి వెళ్లిపోయిందని కృష్ణ కుమార్ తెలిపారు.అయితే ఇంటి నుంచి వెళ్లిపోయిన భార్య కొన్ని నెలల తర్వాత తన తీవ్ర ఆరోపణలు చేస్తూ వరకట్న వేధింపుల సెక్షన్ 498ఏ, సెక్షన్ 125 కింద కేసులు పెట్టిందని కృష్ణ కుమార్ తెలిపాడు. ఒక తప్పుడు కేసు వల్ల తన జీవితమంతా నాశనమైందని.. మూడేళ్లుగా తాను న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగట్లేదని భావోద్వేగానికి గురయ్యాడు. ఇక తనకు అన్యాయం చేసిన భార్యకు తగిన గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకున్నాడు. భార్య తనపై పెట్టిన కేసుకు నిరసనగా అత్తారింటి ముందు ఓ టీ కొట్టును ప్రారంభించాడు.అయితే, ఆ టీకొట్టుకు కృష్ణకుమార్ వినూత్నమైన పేరు పెట్టాడు. అదే భార్య తనపై పెట్టిన వరకట్న వేధింపుల సెక్షన్ 498కేఫ్ పేరుతో టీకొట్టును ప్రారంభించాడు. భార్య పెట్టిన కేసులో మూడేళ్ల పాటు తాను అనుభవించిన బాధను తెలియజేసేలా చేతులకు బేడీలు వేసుకొని టీ అమ్మడం స్టార్ట్ చేశాడు. అంతే కాకుండా టీ షాప్‌లో కొన్న బ్యానర్స్ కూడా ఏర్పాటు చేశాడు. తనకు న్యాయం జరిగే వరకు ఈ టీ మరుగుతూనే ఉంటుందని, 125 కింద ఎంత ఖర్చు ఇవ్వాల్సి వస్తుందో చాయ్ తాగుతూ చర్చించుకుందా రండి అంటూ ఉన్న నినాదాలతో కొన్ని బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేశాడు. చట్టాన్ని దుర్వినియోగం చేసి తనను తప్పుడు కేసులో ఇరికించిన ప్రాంతంలో టీ అమ్ముతూ నిష్పక్షపాతంగా ఈ న్యాయపోరాటం చేయాలని తాను నిర్ణయించుకున్నట్టు కృష్ణ కుమార్ తెలిపాడు.

ఇదిలా ఉండగా ఆయన భార్య మాత్రం అతనిపై తీవ్ర ఆరోపణలు చేసింది. తన భర్త భూమి కొనుగోలు చేసేందుకు తన తండ్రిని డబ్బు అడిగాడని.. దానికి తన తండ్రి నిరాకరించడంతో తనను వేధింపులకు గురిచేశాడని ఆమె ఆరోపించింది. అందుకే తాను తన పెట్టింటికి వెళ్లిపోయినట్టు చెప్పుకొచ్చింది. తాను కృష్ణకుమార్ నుంచి విడాకులు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని.. కానీ దానికి ముందు భర్త తన తండ్రి నుంచి ఇదువరకు తీసుకున్న అప్పులన్నీ తిరిగి ఇవ్వాలని ఆమె తెలిపింది.మరోవైపు భార్య పెట్టిన సెక్షన్ల పేరుతో కృష్ణకుమార్ ప్రారంభించిన '498ఏ టీ కేఫ్' ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇతని కథ విన్న నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై ఎన్ఎంసీ సీరియస్



**హైదరాబాద్-నవభూమి:**రాష్ట్రంలోని 26 మెడికల్ కాలేజీలపై జాతీయ వైద్య మండలి ( ఎన్ఎంసీ) సీరియస్ అయింది. ఆయా కళాశాలల్లో వసతుల లేమిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధ్యాపకుల కొరత, సరైన హాస్టల్ భవనాలు, క్లినికల్ పారామీటర్లు, ప్రయోగశాలలు, విద్యార్థులు పాఠాలు నేర్చుకునేందుకు సరిపడా మృతదేహాలు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది.ఆయా కాలేజీల్లో గుర్తించిన లోపాలపై చర్చించేందుకు ఈనెల 18న ఢిల్లీలోని ఎన్ఎంసీ కార్యాలయానికి రావాలని వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డీఎంఈలకు ఎన్ఎంసీ నోటీసులు జారీ చేసింది. వసతులు లేవని గుర్తించిన 26 మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్‌లు ఈ సమావేశానికి వర్చువల్ గా హాజరు కావాలని ఎన్ఎంసీ ఆదేశించింది.కాగా, ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్ %-% యూజీ) ఫలితాలు శనివారం విడుదల కానున్నాయి. శనివారం ఏ క్షణాన్నైనా ఈ ఫలితాలు వెల్లడికానున్నాయి. మే 4న జాతీయంగా ఈ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ఫలితాల ముందు విడుదల చేసే ఫైనల్ కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) శనివారం ఉదయం విడుదల చేసింది. దీంతో ఫలితాల విడుదల ఒక్కటే మిగిలింది. అయితే ఫైనల్ కీలో ఎన్టీఏ ఒక్క మార్పు చేసింది. ఫిజిక్స్ లో ఒక ప్రశ్న సమాధానంగా రెండు ఆప్షన్లను ఖరారు చేసింది. రెండు ఆప్షన్స్ లో ఏ ఆప్షన్ను ఎంపిక చేసుకున్నా మార్కులేస్తారు.




## వర్షాల్లో కురుల సంరక్షణ ఇలా

వర్షాకాలం మొదలైపోయింది. వర్షం చినుకుల్లో జుట్టు తడిచిపోతుంటుంది. వర్షపు నీటిలో ఆమ్లత్వం ఉండడం వలన అనేక కేశ సమస్యలు వస్తాయి. కాబట్టి ఈ కాలంలో శిరోజాల రక్షణకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ కాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉండడం వలన మాడు జిడ్డుగా మారడంతో పాటు కురులు గడ్డిలా మారుతాయి. దీనివలన కేశాలు బలహీనపడి రాలిపోతుంటాయి. కాబట్టి వారానికి కనీసం రెండు లేదా మూడుసార్లు తలస్నానం చేయాలి. సల్ఫేట్ లేని షాంపూలు వాడితే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వర్షాకాలంలో చుండ్రు సమస్య ఎక్కువ అవుతుంది. కలబంద గుజ్జులో నిమ్మరసం కలిపి రాసుకుంటే చుండ్రు తగ్గుతుంది. కలబంద గుజ్జును మాడుకు బాగా పట్టించి మసాజ్ చేయాలి. అరగంట తరువాత కడిగేయాలి. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది. తడి జుట్టును దువ్వడం వలన కూడా జుట్టు రాలుతుంది. కాబట్టి జుట్టును ఆరిపోయాక మాత్రమే దువ్వాలి. కురులను బిగుతుగా కట్టి ఉంచేలా జడలు, ఫోనిటైల్స్‌ను వేసుకోకూడదు. వర్షాకాలంలో స్ట్రైట్‌నర్‌లు, కర్ల్ ఐరన్‌లు వంటివిని వాడకపోవడం మంచిది.



# ఇంతి చేతికి.. ఇంపైన నగలు






**ఆభరణాలు ఎంచుకోవడంలో అతివల అభిరుచులే వేరు. ఒక్కొక్కరూ ఒక్కోరకాన్ని ఇష్టపడతారు. సందర్భాన్ని బట్టి నచ్చిన వాటిని అలంకరించుకుంటారు. అయితే, పెళ్లి లాంటి వేడుకల్లో మాత్రం.. సంప్రదాయ నగలకే 'జై' కొడతారు. అలాంటి వాటిలో ముందుండేవి.. హాత్ఫూల్ జువెల్లరీ! ఇవే అసలు సిసలైన హస్త భూషణాలు! ఇంతిచేతిపై కొలువుదీరే.. ఈ ఇంపైన నగల విశేషాలేంటో తెలుసుకుందాం..**

భారతీయ వివాహ వేడుకల్లో హాత్ఫూల్ నగలది ప్రత్యేక స్థానం. వధువు వస్త్రధారణలో ముఖ్యమైన ఆభరణం. ఇవి మహిళల సౌందర్యానికి, శుభానికి, వైవాహిక బంధానికి ప్రతీకలుగా నిలుస్తాయి. వివాహాలతోపాటు, పండుగలు, సాంస్కృతిక వేడుకల్లోనూ చెలియల చేతులపై సందడి చేస్తాయి. బంగారం, వెండిలాంటి ఖరీదైన లోహాలకు వజ్రాలు, రూబీలు, ఎమరాల్డ్, ముత్యాల లాంటి విలువైన రత్నాలు జతకూడి.. ఈ హాత్ఫూల్ ఆభరణాలు తయారవుతున్నాయి. క్లిష్టమైన ఫిలిగ్రీలాంటి సంప్రదాయ డిజైన్ల నుంచి, మినిమలిస్ట్, ఎనామెల్ లాంటి ఆధునిక డిజైన్ల వరకూ.. ఈ నగల్లో ఒదిగి పోతున్నాయి.

కొన్ని డిజైన్లలో పూల నమూనాలు, రేఖాగణిత ఆకారాలు, నెమళ్లు, ఏనుగులు, హంసల వంటి ఆకృతులూ కొలువు దీరుతున్నాయి. సాంస్కృతిక ప్రాముఖ్యతనూ పెంచుతున్నాయి. వీటి తయారీలో ఉపయోగించే ఆకారాలు, రాళ్లు, డిజైన్లను బట్టి.. ఈ నగల్లో చాలారకాలు ఉంటాయి. కుందన్లను పొదిగిన వాటిని 'కుందన్ హాత్ఫూల్' అంటారు. వీటిని బంగారం లేదా వెండితో చేస్తారు. రంగురంగుల రత్నాలు, ముత్యాలను ఉపయోగించి జాడవ్ పద్ధతిలో వీటిని తయారుచేస్తారు.

లోహాలపై ఎనామెల్ మెరుపులను జోడించేది.. మీనాకారీ హాత్ఫూల్. ఆకర్షణీయమైన రంగుల్లో రకరకాల ఆకృతులను పొదిగిన ఈ నగలు.. హస్తకళకు తార్కాణంగా నిలుస్తాయి. అన్నిరకాల దుస్తులకూ సంప్రదాయ కళను తీసుకొస్తాయి. ముత్యాలను జోడించి చేస్తే.. 'పెర్ల్ హాత్ఫూల్'. వీటిని స్వచ్ఛత, దయకు చిహ్నంగా భావిస్తారు. కట్ డైమండ్స్‌ను పొదిగిన డిజైన్లను.. 'పోల్కీ హాత్ఫూల్' అంటారు. ఇవి మిలమిల మెరుస్తూ.. అందరి దృష్టినీ ఆకర్షిస్తాయి.

ఇక గులాబీలు, చామంతుల వంటి పూల డిజైన్లతో కనిపించేవి 'ఫ్లోరల్ హాత్ఫూల్'. ఈరకం డిజైన్లు లోహాలతోనే కాకుండా.. నిజమైన పూలు, ప్లాస్టిక్ పూలతోనూ రూపుదిద్దుకుంటున్నాయి. ధరించే దుస్తులను బట్టి.. వాటికి నప్పేలా రంగులను ఎంచుకోవచ్చు. ఇవేకాకుండా.. సిల్వర్ హాత్ఫూల్, క్రిస్టల్ హాత్ఫూల్, గోల్డ్ హాత్ఫూల్, రాజస్థానీ హాత్ఫూల్, వింటేజ్ హాత్ఫూల్, ట్రైబల్ హాత్ఫూల్.. ఇలా దీని లిస్టు చాంతాడంత! మగువల మనసుకు నచ్చినట్టుగా ఎంచుకోవచ్చు! మరెందుకు ఆలస్యం.. మీరూ ఓసారి ట్రై చేసి చూడండి!




## వేడి తగ్గించే వినూత్న పదార్థం!



నాటింగ్‌హామ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఓ వినూత్న ఆవిష్కరణ చేశారు. తనంతట తానే ఉష్ణోగ్రతను తగ్గించుకునే ఓ పదార్థాన్ని తయారు చేయగలిగారు. అంతేకాదు.. ఈ పదార్థంతో కాలిన గాయాలకు మెరుగైన చికిత్స కల్పించవచ్చు... అంతరిక్షంలో రేడియోధార్మికత తదితర శక్తుల నుంచి రక్షణ పొందవచ్చు కూడా. క ృత్రిమ ప్లాస్టిక్... అతిసూక్ష్మస్థాయి చానెళ్లు.. కొన్ని ద్రవాలతో రూపొందిన ఈ కొత్త పదార్థం ధర్మాన్ని ఎప్పుడు కావాలంటే అప్పుడు మార్చుకోవచ్చు. మొక్కలు, మానవ శరీరాల మాదిరిగా పనిచేసే ఈ పదార్థం కాలిన గాయాల నుంచి వేడిని తొలగించేందుకు బాగా ఉపయోగపడుతుందని.. తద్వారా గాయం తొందరగా మానేందుకు అవకాశం ఏర్పడుతుందని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త డాక్టర్ మార్క్ ఆల్ట్‌సన్. అంతేకాకుండా.. అంతరిక్ష ప్రయాణాల్లో సౌర రేడియోధార్మికత కారణంగా వేడి విపరీతంగా పెరిగిపోతూంటుందని.. ఈ వేడిని క్రమ పద్ధతిలో తగ్గించడం.. ఒక దగ్గర కేంద్రీక ృతమయ్యేలా చేయడం.. ఆ తరువాత ఆ వేడిని విద్యుత్తుగా మార్చగలగడం ఈ పదార్థం ప్రత్యేక లక్షణమని వివరించారు. ప్రస్తుతం తాము ఈ పదార్థాన్ని పరిశోధనశాలలో ప్రయోగాత్మకంగా పరిశీలించి చూశామని.. తగినన్ని నిధులు సమకూర్చుకున్న తరువాత వాణిజ్య స్థాయిలో పరిశోధనలు చేస్తామని వివరించారు.

**మూర్ఛను ముందుగా గుర్తించే పరికరం...**మూర్ఛ లక్షణాలు ఎప్పుడు కనిపిస్తాయో చెప్పడం కష్టం. ఏమాత్రం ముందు తెలిసినా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అనవసరమైన గాయాలు, ప్రాణాపాయం నుంచి రక్షణ పొందవచ్చు. ఐండోహూవెన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు ఇప్పుడు అచ్చంగా అలాంటి యంత్రాన్ని తయారు చేశారు. చేతి కంకణం మాదిరిగా తొడుక్కునే ఈ యంత్రాన్ని తాము 28 మంది రోగులపై పరీక్షించి సత్ఫలితాలు సాధించామని... మూర్ఛ వచ్చే ముందు ఈ యంత్రం ఓ అలారం మోగిస్తుందని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త డాక్టర్ జొహాన్ అరెండ్స్ తెలిపారు.

## ఒక ట్వీట్‌తో ఆమె ప్రయత్నం నెరవేరింది!



ఆమె ఐఐటీ గ్రాడ్యుయేట్... బ్యాంకింగ్ రంగంలో మంచి ఉద్యోగాన్ని వదులుకుని, వ్యాపారవేత్తగా ఎదగాలనుకుంది. 'సరళ్ డిజైన్స్' పేరిట స్టార్టప్‌ను ప్రారంభించి శానిటరీ న్యాప్‌కిన్స్ తయారుచేసింది. 'కొవిడ్-19' విస్తరిస్తున్న ఈ సమయంలో న్యాప్‌కిన్స్ ఉత్పత్తి చేసే మిషన్‌ను 'త్రీ ప్లై మాస్క్'ల తయారీకి అనుగుణంగా మార్చేసింది. అయితే ఈలోపు అనుకోని అవాంతరాలు ఎదురయ్యాయి. ఆమె సమస్యల ట్వీట్ ఎట్టకేలకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాకు చేరింది. ఇంకేం... కథ సుఖాంతమైంది. 'హీరోస్ కంటిన్యూస్ టు రైజ్...' అంటూ ఆయన చేసిన ఒక ట్వీట్‌తో ముంబయికి చెందిన సుహానీ మోహన్ ఒక్కసారిగా వార్తల్లో వ్యక్తిగా మారింది. ఇంతకీ ఎవరీ సుహానీ?

సుహానీ మోహన్ (29) ఐఐటీ గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే ఒక అంతర్జాతీయ బ్యాంకులో కొన్నాళ్లు ఉద్యోగం చేశారు. ఆ తర్వాత వ్యాపారవేత్తగా ఎదగాలని అనుకుంటున్న సమయంలో ఆమె ఐఐటీ మిత్రుడు కార్తీక్ మెహతా చేసిన సూచన మేరకు ఉద్యోగం మానేసి, శానిటరీ న్యాప్‌కిన్స్ తయారీ రంగంలోకి ప్రవేశించారు. ఆలోచనను ఆచరణలోకి పెట్టేముందు చాలా పరిశోధనలు చేశారు. 'సరళ్ డిజైన్స్' అనే సంస్థను ఏర్పాటు చేసి ఇద్దరూ వ్యవస్థాపకులుగా ఉన్నారు. ఈ క్రమంలో భారతదేశంలోనే తొలిసారిగా శానిటరీ ప్యాడ్స్ తయారు చేసే డీ సెంట్రలైజ్డ్ ఆటోమేటిక్ మెషీన్‌ను రూపొందించారు. ఈ మిషన్లను 30కి పైగా వ్యాపారులకు, ఎన్జీవో సంస్థలకు అమ్మడంతో చిన్న చిన్న పట్టణాల్లో సైతం శానిటరీ ప్యాడ్స్ తయారీ సులువైంది. ఆ విధంగా ఈ యంత్రాలపై రెండు లక్షలమంది మహిళలకు పైగా ఉపాధి లభించింది. ఐదేళ్లలో వారు సుమారు 70లక్షల ప్యాడ్స్‌ను తయారు చేశారు. ఇప్పటికే కేంద్రప్రభుత్వంతో పాటు అనేక సంస్థలు వీరి క ృషిని గుర్తించి ప్రశంసించాయి.

**ఏ సీక్వెల్ టు ది 'ప్యాడ్‌మ్యాన్'...**

కరోనా మనదేశంలో అడుగుపెట్టగానే సుహానీ అప్రమత్తమయ్యారు. ప్రస్తుత సమయంలో మాస్క్‌లు చాలా అవసరమని గుర్తించారు. ప్యాడ్స్ తయారుచేసే మిషన్లనే '3 ప్లై మాస్క్'ల తయారీకి అనుగుణంగా మార్చేలా పథకరచన చేశారు. "మార్చి 15వ తేదీకే మా డిజైన్లు పూర్తయ్యాయి. అయితే లాక్‌డౌన్ కారణంగా ఉత్పత్తికి అనుకోని అవాంతరం ఏర్పడింది. నాకు తెలసిన ఎంతోమందిని ట్విట్టర్‌లో సంప్రదిస్తూనే ఉన్నా సాయం చేయమని. వారిలో ఐఐటీలో నా జూనియర్ అయిన శ ృతీ అగర్వాల్ కూడా ఉన్నారు. ఆమె ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర వద్ద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దాంతో నా విన్నపం ఆయనకు చేరింది" అన్నారు సుహాని. విషయం తెలిసిన వెంటనే ఆనంద్ మహీంద్ర 'ఏ సీక్వెల్ టు ది మూవీ ప్యాడ్‌మ్యాన్' అంటూ సుహానీ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ట్వీట్ చేశారు. ఆమెకు సాయం చేసేందుకు తమ కంపెనీ సిద్ధంగా ఉందని అభయం ఇచ్చారు. దాంతో ఒక్కసారిగా సుహానీ ప్రయత్నానికి చేయూత లభించినట్లయ్యింది. "ఆనంద్ ట్వీట్ చేసిన నాలుగు గంటల్లో సీన్ మారిపోయింది. ఆయన 'మహీంద్రా ఆటోమోటివ్' హెడ్‌ను మాకు కనెక్ట్ చేశారు. వారి సిబ్బంది మాకు అన్నివిధాల సాయపడ్డారు. మాస్కుల ఉత్పత్తి మొదలెట్టాం. ప్రతీ రోజూ పదివేల మాస్కుల తయారీకి రంగం సిద్ధమైంది. మహీంద్రా గ్రూప్‌నకు చెందిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) విభాగం ద్వారా ఈ మాస్కులను ప్రభుత్వ ఆసుపత్రులు, పోలీసులు, ఇతర సిబ్బందికి అందిస్తున్నాం. ఈ '3 ప్లై మాస్క్'లను ప్రజలకు కూడా అందించేందుకు సన్నాహాలు

## ముఖంపై ముడతలు వచ్చాయా?





ఎవరికైనా అందమైన చర్మం కావాలని ఉంటుంది. చిన్న వయసులో ఎవరి స్కిన్ అయినా నిగనిగలాడుతూ ఉంటుంది. కానీ, వయసు పెరిగేకొద్దీ చర్మ సమస్యలు, ముడతలు వంటివి వచ్చి ముసలివారిలా కనిపిస్తారు. దీనికి చెక్ పెట్టేందుకే చాలా మంది వందలు, వేలు పోసి యాంటీ ఏజింగ్ క్రీమ్స్, ఫేషియల్స్ చేయించుకుంటారు. అన్నీ సమస్యలకి డబ్బు పెట్టాల్సిన అవసరం లేదు. కొన్ని ఇంటి చిట్కాలను వాడి కూడా ముఖంపై ముడతలు, మచ్చల్ని తగ్గించుకుని స్కిన్‌ని యవ్వనంగా మార్చుకోవచ్చు. అదే విధంగా ఇంట్లోనే కొన్ని పదార్థాలతోనే యాంటీ ఏజింగ్ క్రీమ్ తయారు చేయొచ్చు. అదెలానో తెలుసుకోండి.

ముందుగా మెంతుల్లో కొన్ని నీరు పోసి 10 నిమిషాల పాటు ఉడికించాలి.



దీనిని చల్లారనివ్వాలి. తర్వాత బ్లెండర్‌లో వేసి మెత్తని పేస్టులా మిక్సీ పట్టాలి.

ఇందులోనే తాజా అలోవెరా జెల్, విటమిన్ ఈ క్యాప్సూల్‌లోని ఆయిల్ వేసి కలపాలి.

దీనిని ముఖం క్లీన్ చేసుకుని ముఖానికి రాసి మసాజ్ చేయాలి. 15 నుంచి 20 నిమిషాలు అలానే ఉంచాలి.

తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి.

వాడే ముందు మీకు పడుతుందా లేదా అనేది ప్యాచ్ టెస్ట్ చేయండి.

వారానికి 2 నుంచి 3 సార్లు చేస్తే మంచి రిజల్ట్ ఉంటుంది.

**మెంతులు**

మెంతుల్లోని గుణాలు మన చర్మంలో కొల్లాజెన్ ప్రొడక్షన్‌ని పెంచుతాయి. దీంతో చర్మానికి సాగే గుణం పెరుగుతుంది. ఈ కారణంగా వయసుతో వచ్చే ముడతలు, ఫైన్ లైన్స్ వంటి సమస్యలు తగ్గుతాయి. ముఖంపై ఉన్న మచ్చలు కూడా దూరమవుతాయి.

**అలోవెరా**

అలోవెరాలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా వయసు పెరగడం వల్ల వచ్చే వృద్ధాప్య లక్షనాలను దూరం చేసి స్కిన్‌ని నేచురల్‌గానే మాయిశ్చర్ చేస్తాయి. ఇది స్కిన్ ప్రాబ్లమ్స్, డ్యామేజ్‌ని ముందుగానే తగ్గిస్తాయి. దీని కారణంగా ఫైన్‌లైన్స్, ముడతలు కూడా తగ్గుతాయి.

యాంటీ ఏజింగ్ క్రీమ్

**విటమిన్ ఈ ఆయిల్**

విటమిన్ ఆయిల్ కూడా మన చర్మంపై ఉన్న సమస్యలన్నింటినీ తగ్గిస్తాయి. దీనిని రాయడం వల్ల చర్మంపై వచ్చే ముడతలు దూరమవుతాయి. దీనిని చర్మానికి రాయడం వల్ల స్కిన్ నరిష్ అవుతుంది. దీంతోపాటు స్కిన్ హెల్దీగా మారుతుంది. వృద్ధాప్య లక్షణాలను దూరం చేయడంలో ఈ ఆయిల్ బాగా పనిచేస్తుంది.

?గమనిక :ఇది సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఇది ఏ విధంగానూ ఏ మెడిసిన్ లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. వీటిని పాటించేముందు మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి. తెలుగు సమయం ఈ విషయాల్ని ధృవీకరించడం లేదు. ఖచ్చితత్వం, ప్రభావానికి సమయం తెలుగు బాధ్యత



## తీయ తీయ్యని 'తర్బూజా'



వేసవి తాపాన్ని తీర్చే పళ్లలో చెప్పుకోదగినది తర్బూజా. నీటి శాతం ఎక్కువగా ఉండే తర్బూజా ముక్కలు తింటే పొట్టలో చల్లగా ఉండటంతోపాటు చలువ కూడా చేస్తుంది. ఇక తర్బూజా పండుతో పొందే ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఎక్కువే!

ఈ పండులో ఉండే పొటాషియం రక్తపోటును క్రమపరిచి హైపర్‌టెన్షన్‌ని దూరంగా ఉంచుతుంది.

తర్బూజాలో ఉండే విటమిన్ ఎ, బీటా కెరొటిన్ దృష్టిని మెరుగుపరిచి శుక్లాలు రాకుండా కాపాడుతుంది.

తర్బూజాలోని చక్కెరను శరీరం తేలికగా జీర?ం చేసుకోగలదు. తర్బూజా విత్తనాల్లో ఉండే ప్రత్యేకమైన పీచు వల్ల బరువు తగ్గే అవకాశం కూడా ఉంటుంది. వీటిలో ఉండే పొటాషియం పొట్ట దగ్గరి కొవ్వును కరిగిస్తుంది.

ఈ పండు తినటం వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి.

దీన్లోని విటమిన్ సి రోగనిరోధకశక్తిని పెంచుతుంది. తెల్ల రక్తకణాల సంఖ్య పెంచి వ్యాధికారక బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షణ కల్పిస్తుంది.

తర్బూజా తింటే మలబద్ధకం సమస్య నుంచి విముక్తి కలుగుతుంది.

ఆక్సికైన్' అనే పదార్థం వల్ల మూత్రపిండాల వ్యాధులు తగ్గుముఖం పడతాయి.

తర్బూజా తింటే కండరాలు, నరాలు రిలాక్స్ అయి మంచి నిద్ర పడుతుంది.

దీనికుండే 'యాంటి కోయాగులెంట్'(రక్తపు గడ్డలు కరిగించే స్వభావం) వల్ల నెలసరి నొప్పులు తగ్గుతాయి.

## అవకాడోతో ఆరోగ్యం



అవకాడోలో విటమిన్ బి6, సి, ఇ, కె వంటివి పుష్కలంగా ఉంటాయి. ఈ శరీరంలో రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తాయి.

అవకాడోలోని మెగ్నీషియం, పొటాషియం రక్తపోటును నియంత్రిస్తాయి.

శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయులు పెరగకుండా అవకాడో నియంత్రిస్తుంది. దీని వలన గుండె సంబంధిత వ్యాధుల ముప్పు తగ్గుతుంది.

అవకాడోలోని ఫొలేట్ మెదడు చురుగ్గా పనిచేసేలా సహాయపడుతుంది.

అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు (ఫ్యాటీ యాసిడ్స్), ఫైబర్ ఆకలిని నియంత్రించి శరీర బరువు తగ్గడంలో సహాయపడతాయి.

ఫైబర్ అజీర్తి సమస్యలను కూడా నివారిస్తుంది. పేగు ఆరోగ్యానికి సహాయ పడతుతుంది.

అవకాడోలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మంట, వాపులను తగ్గించడంలో ఉపయోపడతాయి.

గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు అవకాడో వల్ల ఉపయోగాలు ఉన్నాయి. అవకాడోలోని పోషకాలు ప్రెగ్నెన్సీలో సమస్యలను నివారించడంతో పాటు, ప్రసవం తర్వాత తల్లిలో పాల ఉత్పత్తిని పెంచుతుంది.

## బంగారం మళ్లీ లక్ష



**న్యూఢిల్లీ-నవభూమి:** పశ్చిమాసియా ఉద్రిక్తతలతో శుక్రవారం బులియన్ మార్కెట్ రేసుగుర్రంలా పరిగెత్తింది. ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి (24 కేరట్స్) బంగారం ధర రూ.2,200 లాభంతో రూ.1,01,540ని తాకింది. ఈ ఏడాది ఏప్రిల్ 22న నమోదైన రికార్డు ధర రూ.1,01,600తో పోలిస్తే ఇది రూ.60 మాత్రమే తక్కువ. కిలో వెండి ధర రూ.1,100 లాభంతో రూ.1,08,200కు చేరి సరికొత్త రికార్డును నెలకొల్పింది. తెలుగు రాష్ట్రాల్లోనూ 10 గ్రాముల మేలిమి పసిడి ధర శుక్రవారం రూ.1.02 లక్షలపైన ట్రేడైంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.2,000 లాభంతో రూ.1.2 లక్షలకు చేరింది. మల్టీ కమోడిటీస్ ఎక్స్ఛేంజ్‌లోనూ ఆగస్టులో డెలివరీ ఇచ్చే 10 గ్రాముల మేలిమి పసిడి ధర శుక్రవారం ట్రేడింగ్ ప్రారంభంలోనే రూ.2,011 లాభంతో రూ.1,00,403 రికార్డు స్థాయికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పరుగు: అంతర్జాతీయ మార్కెట్లలోనూ పసిడి ధర సెగలు కక్కుతోంది. గురువారం 3,386 డాలర్ల వద్ద వద్ద ముగిసిన ఔన్స్ (31.10 గ్రాములు) పసిడి ధర శుక్రవారం ఒక దశ లో 57.19 డాలర్ల లాభంతో 3,343 డాలర్ల (సుమారు రూ.2,87,732) స్థాయికి చేరింది. ఏప్రిల్‌లో నమోదైన రికార్డు ధర 3,509 డాలర్ల కంటే ఇది 166 డాలర్లు తక్కువ. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల్లో ఔన్స్ పసిడి ధర అంతర్జాతీయ మార్కెట్‌లో త్వరలోనే 3,550 డాలర్లకు చేరే అవకాశం ఉందని కోటక్ సెక్యూరిటీస్ సంస్థ (కమొడిటీస్ రీసెర్చ్) విభాగం ఏవీపీ కయనత్ చైన్‌వాలా తెలిపారు. ఔన్స్ ధర 3,400 డాలర్ల పైన ట్రేడైనంత వరకు పసిడికి ఢోకా ఉండకపోవచ్చన్నారు.

## కార్లు కొంటలేరు..
### డీలర్ల వద్ద పేరుకుపోయిన రూ.52 వేల కోట్ల ఇన్వెంటరీస్!



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ వ్యాప్తంగా ఆటోమొబైల్ షోరూంలు వెలవెలబోతు న్నాయి. వ్యాపారాన్ని భారీగా విస్తరించాలనే ఉద్దేశంతో గలి కోక షోరూంలను నెలకొల్పిన ఆటోమొబైల్ సంస్థలు ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఒకవైపు నిర్వహణ ఖర్చులు అధికమవగా..మరోవైపు అమ్మకాలు పడిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి సంస్థలు. దేశవ్యాప్తంగా ఉన్న కారు డీలర్ల వద్ద రూ.51-52 వేల కోట్ల విలువైన కార్ల ఇన్వెంటరీ పేరుకుపోయింది. రిటైల్‌గా డిమాండ్ పడిపోవడం, మరోవైపు ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచేయడంతో కొనేవారు కరువయ్యారు. రోజుకొక కొత్త మాడల్‌ను మార్కెట్లోకి విడుదల చేస్తున్న ఆటోమొబైల్ దిగ్గజాలు..పాతవాటిని పట్టించుకోవడం లేదు.

దీనికోసం డీలర్ల ఎగబడి బుకింగ్ చేసుకొని కొనుగోలుదారులు ఆకట్టుకోవాలని అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంటే వారికి మాత్రం నిరాశే ఎదురవుతున్నది. అమ్మకాలను పెంచుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఇబ్బడిముబ్బడిగా ఉత్పత్తి చేసి మార్కెట్లోకి విడుదల చేయడం కూడా నిల్వలు పెరగడానికి ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. సంఖ్యపరంగా చూస్తే స్వల్పంగా తగ్గినప్పటికీ విలువ పరంగా చూస్తే మాత్రం రికార్డు స్థాయికి చేరుకున్నది. దీంతో డీలర్ల ఆందోళన ఆకాశానికి చేరుకున్నది. గతేడాది దీపావళి సమయంలో ఇన్వెంటరీ స్టాక్ 40 నుంచి 45 రోజులు ఉండగా, గత నెలలో ఇది 34-38 రోజులకు తగ్గినప్పటికీ విలువ పరంగా చూస్తే మాత్రం భారీగా పెరిగింది.

**ధరల పెరుగుదలే కారణం**

ఆటోమొబైల్ సంస్థలు ఇబ్బడిముబ్బడిగా ధరలు పెంచడంతో కొనుగోళు చేయడానికి కస్టమర్లు జంకుతున్నారు. గడిచిన ఏడాదికాలంలో వాహన ధరలు సుమారుగా 10 శాతం వరకు అధికమయ్యాయి. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు డాలర్-రుపీ ఎక్స్ఛేంజ్ రేట్ల కారణంగా చూపించి ధరలు పెంచాల్సి వస్తున్నదని సంస్థలు చెబుతున్నాయి. కానీ, ఈ నిర్ణయంతో సామాన్యుడిని కారును దూరం చేస్తున్నాయి. ఆటోమొబైల్ డీలర్ల అసోసియేషన్ సమాఖ్య(ఫాడా) ఇన్వెంటరీ స్థాయి గరిష్ఠ స్థాయికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తున్నదని, ప్రస్తుతం ఇది 52-53 రోజుల స్థాయిలో ఉన్నదని, దీంతో డీలర్ల నిర్వహణ ఖర్చులు అధికమై తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొంది.

**రిటైల్ అమ్మకాల దెబ్బ**

దేశవ్యాప్తంగా రిటైల్ వాహన అమ్మకాలు అంతకంతకు పడిపోతున్నాయి. గతేడాదితో పోలిస్తే స్వల్పంగా పెరిగినప్పటికీ, గడిచిన ఎనిమిది నెలల్లో ఇదే కనిష్ఠ స్థాయి కావడం విశేషం. హోల్‌సేల్ అమ్మకాలతో పోలిస్తే రిటైల్ సేల్స్ తగ్గాయని ఫాడా వెల్లడించింది. గత నెలలో 3,02,214 కార్లు అమ్ముడయ్యాయి. అంతక్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన దాంతో పోలిస్తే 3.14 శాతం తగ్గాయి. పెరుకుపోతున్న కార్ల నిల్వలపై డీలర్లు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కానీ, మారుతి, హ్యుందాయ్ ఉన్నతాధికారులు మాత్రం ఇన్వెంటరీలు ఆరోగ్యకరమైన స్థాయిలో ఉన్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. మారుతి ఇన్వెంటరీ 35 రోజుల స్థాయిలో ఉన్నదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

కొన్ని మాడళ్లను కొనుగోలు చేసేవారు కరువయ్యారు. కానీ, మరికొన్ని మాడళ్లకు మాత్రం డిమాండ్ అధికంగా ఉన్నది. వీటికోసం రెండు నుంచి మూడు నెలల వరకు వేచివుండే కస్టమర్లు ఉన్నారు. మారుతికి చెందిన ఎస్‌యూవీ బ్రెజ్జా, ఎర్టిగా, మహీంద్రా థార్, థార్ రోక్స్, స్కార్పియో-ఎన్ కోసం వేచిచూస్తున్నారు. మరోవైపు, ఇటీవలకాలంలో బ్యాంకులు కీలక వడ్డీరేట్లను తగ్గిస్తుండటం, ఆదాయ పన్ను ప్రయోజనాలతో భవిష్యత్తులో వాహనాలకు డిమాండ్ అధికంగా ఉంటుందని పలువురు ఆటోమొబై దిగ్గజ నిపుణులు అంచనావేస్తున్నారు.తక్కువ ఆదాయం కలిగిన వారికి కేంద్రం శుభవార్తను అందించడం, వరుసగా బ్యాంకులు వాహన రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తుండటంతో ఈ ఏడాది రెండో అర్థభాగం నాటికి డిమాండ్ అధికంగా ఉండే అవకాశాలున్నాయి. - కపిల్ సింగ్, నోమురా గ్లోబల్ మార్కెట్ రీసర్చ్ హెడ్

## జీవితాంతం నెలకు రూ.20 వేలు గ్యారెంటీ




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రభుత్వ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తమ కస్టమర్లకు తగినట్లుగా చాలా పాలసీలు అందిస్తోంది. ప్రజల అవసరాలు, ఆర్థిక స్తోమతకు తగ్గట్లుగా ప్లాన్లను ఆఫర్ చేస్తోంది. ప్రస్తుతం అందిస్తున్న పాలసీల్లో ఎల్ఐసీ జీవన్ ఉత్సవ్ పాలసీ మంచి ఆదరణ పొందుతోంది. ఇందులో చేరడం వల్ల జీవితాంతం ( రిటైర్మెంట్ ప్లాన్) గ్యారెంటీ రిటర్న్స్ అందుకోవచ్చు. పాలసీదారు జీవించి ఉన్నంతకాలం బీమా ప్రీమియంలో 10 శాతం చొప్పున వెనక్కి ఇస్తారు. నెలకు కనీసం రూ.4 వేలు గ్యారెంటీగా పొందవచ్చు. అయితే, నెలకు రూ.20 వేలు అందుకోవాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం.జీవన్ ఉత్సవ్ ప్లాన్‌లో 90 రోజుల నుంచి 65 సంవత్సరాల వరకు వయసు ఉన్నవారెవరైనా చేరవచ్చు. ఇందులో కనీస సమ్ అష్యూర్డ్ అనేది రూ. 5 లక్షలు. ఇక ప్రీమియం చెల్లింపులు కాల వ వ్యవధి 5- 16 సంవత్సరాలు. ప్రీమియం టర్మ్ పూర్తయిన తర్వాత సమ్ అష్యూర్డ్‌లో ప్రతి ఏడాది 10 శాతం చొప్పున పాలసీదారుకి జీవితాంతం చెల్లిస్తారు. పాలసీదారుకి 100 సంవత్సరాలు వచ్చే వరకు డబ్బులు వస్తూనేఉంటాయి. ఆ తర్వాత జీవించి ఉంటే సమ్ అష్యూర్డ్ మొత్తం చెల్లిస్తారు.ఇందులో బేసిక్ సమ్ అష్యూర్డ్ రూ.5 లక్షలు ఎంచుకుని 5 ఏళ్ల ప్రీమియం చెల్లించాలనుకున్నారు అనుకుందాం. ప్రతి సంవత్సరం రూ. 1.16 లక్షలు ప్రీమియం కట్టాలి. ప్రీమియం చెల్లింపుల సమయం తర్వాత మరో 5 ఏళ్లు వేచి ఉండాలి. ఆ తర్వాతి ఏటి నుంచే సమ్ అష్యూర్డ్ మొత్తం నుంచి ఏడాదికి 10 శాతం తిరిగి ఇస్తారు. అంటే రూ. 5 లక్షల్లో 10 శాతం ఏడాదికి రూ. 50 వేలు వెనక్కి ఇస్తారు. ఇలా ఏడాదికి రూ.50 వేలు జీవితాంతం ఇస్తారు. దీని ప్రకారం నెలకు రూ.4,166 చేతికి వస్తున్నట్లు అవుతుంది. అదే సమ్ అష్యూర్డ్ రూ.18 లక్షలు అయ్యేలా ప్రీమియం కడితే ఏడాదికి రూ.1.80 లక్షలు ఇస్తారు. అంటే నెలకు రూ.15 వేలు వస్తాయి. అదే మీరు నెలకు రూ.11 వేల చొప్పున 16 సంవత్సరాలు చెల్లించారు అనుకుందాం. ఆ తర్వాత 2 సంవత్సరాలు అగితే అప్పటి నుంచి ఏడాదికి రూ.2.50 లక్షలు తిరిగి ఇస్తారు. దీని ప్రకారం మీకు నెలకు రూ.20 వేలకుపైగా అందుతాయి.ప్రీమియం చెల్లింపు వ్యవధిని అనుసరించి వెయిటింగ్ పీరియడ్ మారుతుందని గమనించాలి. 5 సంవత్సరాలు వ్యవధి ఎంపిక చేసుకుంటే మరో 5 సంవత్సరాలు ఆగాలి. 6ఏళ్ల టర్మ్ అయితే వెయిటింగ్ పీరియడ్ 4 ఏళ్లు, ఏడేళ్ల టర్మ్ ప్రీమియం చెల్లిస్తే వెయిటింగ్ పీరియడ్ 3 ఏళ్లుగా ఉంటుంది. 8 ఏళ్ల నుంచి 16 ఏళ్ల మధ్య ప్రీమియం టర్మ్ ఎంచుకుంటే వెయిటింగ్ పీరియడ్ 2 సంవత్సరాలు మాత్రమే.

### రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం..
## ఆయుష్మాన్ కార్డ్ ఎలా పొందాలంటే?




**న్యూఢిల్లీ-నవభూమి:** భారత ప్రభుత్వం వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం ఒక అద్భుతమైన పథకాన్ని అమలు చేస్తోంది. అదే ఆయుష్మాన్ భారత్-ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన ఈ పథకం కింద, 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజెన్లకు ఆయుష్మాన్ వయ వందన కార్డును అందిస్తున్నారు. దీని ద్వారా వారు రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స పొందొచ్చు. ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా అర్హులైన వృద్ధులు దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత సేవలు పొందొచ్చు. ఈ కార్డును ఆయుష్మాన్ యాప్ ద్వారా ఎలా పొందాలి, ఎవరు అర్హులు వంటి వివరాలు ఇప్పుడు చూద్దాం.ఆయుష్మాన్ భారత్ పథకం అంటే ఏంటి?

ప్రభుత్వం 2018 సెప్టెంబర్ 23న ఈ ఆయుష్మాన్ భారత్-PM-JAY పథకాన్ని ప్రారంభించింది. నేషనల్ హెల్త్ అథారిటీ దీనిని దేశవ్యాప్తంగా అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా, అర్హులైన వారికి ప్రభుత్వంతో పాటు, పథకంలో చేరిన ప్రైవేట్ ఆసుపత్రులలో కూడా నగదు రహిత వైద్య చికిత్స లభిస్తుంది.70 ఏళు పైబడిన సీనియర్ సిటిజన్లు అందరూ, వారి ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా సరే, ఈ పథకం కింద రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్సకు అర్హులు. ఈ కార్డు ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్య అవసరాలను తీర్చడానికే రూపొందించారు.

**ఆయుష్మాన్ యాప్ ద్వారా కార్డును ఎలా పొందాలి?**

ఆయుష్మాన్ వయ వందన కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి, మీరు ఆయుష్మాన్ యాప్ ఉపయోగించొచ్చు. ఏమేం స్టెప్స్ ఉంటాయో చూద్దాం.

యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి: ముందుగా, మీ మొబైల్‌లో ఆయుష్మాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి.

లాగిన్ అవ్వండి: యాప్‌లోకి లబ్ధిదారుడిగా లేదా ఆపరేటర్‌గా లాగిన్ అవ్వండి.

మొబైల్ నంబర్ ధ్రువీకరణ: మీ మొబైల్ నంబర్, కాప్చా కోడ్ ఎంటర్ చేయండి. మీ నంబర్‌కు వచ్చే %OTP% ఎంటర్ చేసి లాగిన్ అవ్వండి.

యాప్ మీ ఫోన్ లొకేషన్‌ను యాక్సెస్ చేయడానికి అనుమతి ఇవ్వండి.

వివరాలు నమోదు చేయండి: మీ రాష్ట్రం, ఆధార్ నంబర్‌తో సహా మీ వివరాలను నమోదు చేయండి.

**ఈ-కేవైసీ పూర్తి చేయండి:** సిస్టమ్ మిమ్మల్ని గుర్తించకపోతే, %ఆూ% ధ్రువీకరణ కోసం మీ అనుమతి ఇవ్వడం ద్వారా ఇ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయండి. అవసరమైన చోట సమాచారం నింపి, డిక్లరేషన్ ఇవ్వండి.

**అదనపు వివరాలు:** లబ్ధిదారుడి మొబైల్ నంబర్, దానికి వచ్చిన ఓటీపీ ఎంటర్ చేయండి. అలాగే.. పిన్ కోడ్ వంటి అదనపు వివరాలు నింపి, కుటుంబ సభ్యుల సమాచారం యాడ్ చేయండి.

ఫారం సమర్పించండి: చివరగా, ఫారమ్‌ను సమర్పించండి.ఈ ఇ-కేవైసీ ప్రక్రియ విజయవంతంగా పూర్తయి, ఆమోదం పొందిన తర్వాత, మీరు మీ ఆయుష్మాన్ వయ వందన కార్డును డౌన్‌లోడ్ చేసుకోగలుగుతారు. ఈ కార్డుతో, అర్హులైన వృద్ధులు ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందొచ్చు. ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ తప్పనిసరి అని గుర్తుంచుకోండి. ఈ పథకం ద్వారా వృద్ధులు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన వైద్య సేవలను పొందొచ్చు. ఆరోగ్య భద్రతకు ఇది ఒక మంచి మార్గం.

## ఎస్బీఐ షాక్.. స్పెషల్ స్కీమ్ వడ్డీ రేట్లు మళ్లీ తగ్గింపు




**న్యూఢిల్లీ-నవభూమి:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోనే అతిపెద్ద బ్యాంక్.. తన ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం "అమృత్ వృష్టి" వడ్డీ రేట్లను మరోసారి తగ్గించింది. ఈ కొత్త రేట్లు జూన్ 15, 2025 నుంచి అమల్లోకి వస్తాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన తర్వాత, చాలా బ్యాంకులు (ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కెనరా బ్యాంక్ వంటివి) ఎఫ్‌డీ వడ్డీ రేట్లను తగ్గించాయి. అదే బాటలో ఎస్‌బీఐ కూడా "అమృత్ వృష్టి" రేట్లను తగ్గించింది. అయితే, ఎస్‌బీఐ తమ ఇతర రెగ్యులర్ ఎఫ్‌డీ రేట్లను మాత్రం మార్చలేదని స్పష్టం చేసింది. దీనికి ముందు ఎస్బీఐ లోన్ వడ్డీ రేట్లను భారీగా తగ్గించి గుడ్‌న్యూస్ చెప్పగా.. వెంటనే డిపాజిట్ వడ్డీ రేట్లు తగ్గించి షాక్ ఇచ్చిందని చెప్పొచ్చు.'అమృత్ వృష్టి'పై వడ్డీ రేట్ల మార్పులివే! "అమృత్ వృష్టి" పథకం 444 రోజుల కాలపరిమితితో ఉన్న ప్రత్యేక పథకం. ఇక్కడ వడ్డీ రేట్లు ఏకంగా 25 బేసిస్ పాయింట్లు తగ్గాయి. సాధారణ పౌరులకు గతంలో వార్షిక ప్రాతిపదికన 6.85 శాతంగా ఉన్న వడ్డీ రేటు ఇప్పుడు 6.60 శాతానికి తగ్గింది. స్కీమ్ ప్రారంభంలో వడ్డీ రేటు ఏకంగా 7.25 శాతంగా ఉండేది. సీనియర్ సిటిజెన్లకు చూస్తే ఇప్పుడు వడ్డీ రేటు 7.10 శాతంగా ఉంది. దీనికి ముందు 7.35 శాతం, అంతకుముందు 7.75 శాతంగా ఉండేది. సూపర్ సీనియర్ సిటిజెన్లకు (80 ఏళు , ఆపైన).. సీనియర్ సిటిజెన్స్ కంటే అదనంగా 10 బేసిస్ పాయింట్లు ఎక్కువ వస్తాయి.

బ్యాంకులు ఎఫ్‌డీ రేట్లను తగ్గించడానికి ప్రధాన కారణం, ఆర్‌బీఐ ఇటీవల రెపో రేటును తగ్గించడం. రెపో రేటు తగ్గితే, బ్యాంకులు ఆర్‌బిఐ నుంచి తక్కువ వడ్డీకి డబ్బు తీసుకోవచ్చు. కాబట్టి, డిపాజిట్లపై కూడా వడ్డీ తగ్గించుకుంటాయి. అమృత్ వృష్టి రేట్లు మారినప్పటికీ, ఎస్‌బీఐ ఇతర సాధారణ ఎఫ్‌డీ రేట్లలో ప్రస్తుతానికి మార్పు లేదు. సాధారణ పౌరులకు ప్రస్తుతం 7 రోజుల నుంచి పదేళ్ల వరకు డిపాజిట్లపై కనీసం 3.30 శాతం నుంచి 6.7 శాతం వరకు వడ్డీ రేట్లు లభిస్తాయి. సీనియర్ సిటిజెన్లకు 3.80 శాతం నుంచి 7.30 శాతం వడ్డీ రేట్లు ఉన్నాయి.

రూ. 5 లక్షలపై ఎంతొస్తుంది?

ఎస్‌బీఐ 'అమృత్ వృష్టి' పథకం కింద రూ. 5 లక్షలు జమ చేస్తే, 444 రోజుల తర్వాత ఎవరికి ఎంత వస్తుందో లెక్కించి చూద్దాం. ఇక్కడ వడ్డీ రేట్లు

సాధారణ పౌరులకు: 6.60 శాతం

సీనియర్ సిటిజన్‌లకు: 7.10 శాతం

సూపర్ సీనియర్ సిటిజన్‌లకు (80 ఏళ్లు, ఆపైన): 7.20 శాతం

సాధారణ పౌరులకు 6.60 శాతం వడ్డీ రేటు చొప్పున రూ. 5 లక్షలపై 444 రోజులకు రూ. 40 వేల నుంచి రూ. 41 వేల వరకు వడ్డీ రావొచ్చు. సీనియర్ సిటిజెన్లకు చూస్తే 7.10 శాతం వడ్డీ రేటు చొప్పున రూ. 43-44 వేల మధ్య వస్తుంది. సూపర్ సీనియర్ సిటిజెన్లకు రూ. 5 లక్షలపై రూ. 44-45 వేల వరకు వస్తుంది.

## పన్ను చెల్లింపు లాస్ట్ డేట్ జూన్ 15 ఆదివారం.. మండే చెల్లించవచ్చా..




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో ఆదాయం ఉన్న ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించాల్సిందే. కానీ పన్నుల చెల్లింపు తేదీ చివరి రోజు ఆదివారం వస్తే ఎలా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఈ ఏడాది జూన్ 15, 2025 ఆదివారం వచ్చింది. దీంతో అడ్వాన్స్ టాక్స్ ఇన్‌స్టాల్‌మెంట్ జూన్ 16న చెల్లించవచ్చా లేక పెనాల్టీ పడుతుందా? అని అనేక మంది ప్రశ్నిస్తున్నారు. వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, ఫ్రీలాన్సర్లు అందరూ దీని గురించి అడుగుతున్నారు. ఇది సాధారణమైన సందేహమే అయినా, అసలు సండే వచ్చిన నేపథ్యంలో ఏం చేయాలనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

**సండే వచ్చిన వేళ**

అంటే జూన్ 15, 2025 ఆదివారం వచ్చినందున జూన్ 16 (సోమవారం) పన్ను చెల్లించినా పెనాల్టీ లేకుండా కంప్లీట్ చేసుకోవచ్చు. ఈ విషయాన్ని ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ డాక్టర్ సురేశ్ సురానా కూడా ధృవీకరించారు. సర్క్యూలర్ నెం. 676 ప్రకారం ఏదైనా టాక్స్ డ్యూ డేట్ ఒక పబ్లిక్ హాలిడే రోజు వస్తే, తదుపరి రోజును అధికారిక గడువు తేదీగా పరిగణించవచ్చు. దీంతో జూన్ 15న ఆదివారం కావడంతో, జూన్ 16న సోమవారం అడ్వాన్స్ టాక్స్ చెల్లిస్తే సరిపోతుంది. ఎలాంటి పెనాల్టీ ఉండదు.అడ్వాన్స్ టాక్స్ అనేది వార్షిక పన్ను భారం అధికంగా ఉండే వ్యక్తులకు వర్తించేది. అంటే సంవత్సరానికి రూ.10,000 కన్నా ఎక్కువ పన్ను బాకీ ఉన్నవారు (ఉద్యోగులు, వ్యాపారులు, స్వతంత్ర వృత్తిదారులు) ఈ పన్నును నాలుగు విడతలుగా చెల్లించాలి. అంటే ముందుగా 15 శాతం జూన్ 15లోగా చెల్లించాలి. అంటే 16న కూడా చెల్లించుకోవచ్చు. మిగతా 45% సెప్టెంబర్ 15 వరకు, మరో 75% డిసెంబర్ 15 వరకు, 100% మార్చి 15లోపు చెల్లించుకోవాలి. కానీ మొదటి విడత మిస్ అయితే %ావష్ఱశీఅ 234జ% ప్రకారం పన్నుపై 1% వడ్డీ వసూలు చేస్తారు.

**చెల్లించకపోతే ఏం జరుగుతుంది..**

అంటే, ఆదివారం వచ్చినందున పన్ను చెల్లింపునకు సోమవారం వరకూ గడువు ఉంది. ఇది పూర్తిగా చట్టబద్ధమైనది. కానీ, మీ బ్యాంక్ లేదా మీ ట్యాక్స్ పోర్టల్ ఆదివారం కూడా పని చేస్తే మీరు అప్పుడే పేమెంట్ చేసుకోవచ్చు. చెల్లింపులు సమయానికి చేయడం వల్ల మీరు అదనపు వడ్డీ లేదా రుసుముల నుంచి తప్పించుకోవచ్చు. అడ్వాన్స్ టాక్స్‌ను సమయానికి చెల్లించడం వల్ల మీరు మిగతా సంవత్సరంలో ప్రశాంతంగా ఉండవచ్చు. నోటీసుల గొడవ లేకుండా జీవించవచ్చు.

## ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం..
## పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు




**న్యూఢిల్లీ-నవభూమి:** ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య భీకరంగా యుద్ధం నడుస్తోంది. రెండు దేశాలు మిస్సెల్స్, డ్రోన్లతో దాడులు చేసుకుంటున్నాయి. నిన్న ఇరాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఇందుకు ప్రతిగా ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై దాడులకు దిగింది. ఈ రెండు దేశాల మధ్య యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. సాధారణం కంటే 10 శాతం ఎక్కువైపోయాయి. ముడి చమురు ధరలు ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి పెరగటం జనవరి నుంచి ఇదే మొదటి సారి.బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.23 డాలర్ల దగ్గర ట్రేడ్ అయింది. రానున్న రోజుల్లో ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం మరింత పెరిగే అవకాశం ఉంది. అలా అయితే.. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 80 నుంచి 100 డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉంది. ముడిచమురు ధరలు పెరిగితే.. ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ వంటి దేశీయ ఇంధన విక్రయ కంపెనీలపై తీవ్ర ప్రభావం పడుతుంది. క్రూడ్ ఆయిల్ ధర ఒక డాలర్ పెరిగితే, మన ఇంధన కంపెనీల లాభానికి 200-300 కోట్ల రూపాయల వరకు గండి పడుతుందని అంచనా.ముడిచమురు ధర 80 డాలర్లు దాటి మరింత ఎగబాకితే దేశీయంగా ఇంధన కంపెనీలు పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచాల్సి రావచ్చు. దాంతో వాహనదారులపై భారం పెరగడంతో పాటు సరుకు రవాణా వ్యయం పెరుగుతుంది. మార్కెట్లో నిత్యావసరాల ధరలు కూడా ఎగబాకే ప్రమాదం ఉంది. ద్రవ్యోల్బణం పెరిగితే ఆర్‌బీఐ వడ్డీరేట్ల తగ్గింపు ప్రక్రియకూ అడ్డుకట్ట పడుతుంది. మొత్తానికి ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధంతో ప్రపంచ దేశాలు భారీగా నష్టపోనున్నాయి.

## బ్యాంకుల్లో గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా?
### ఒక్కసారి ఆలోచించండి!

**హైదరాబాద్-నవభూమి:** మీకు గోల్డ్ లోన్ కావాలా? వెంటనే కావాలా? కుదువబెట్టిన బంగారం తక్కువ వడ్డీకి మరో చోట పెట్టాలనుకుంటున్నారా? వంటి ప్రకటనలు ఆకట్టుకుంటాయి. ప్రజల ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్లు ఒక ఆకర్షణీయ ఎంపికగా కనిపిస్తాయి. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా జారీ చేసిన నూతన నిబంధనలు గోల్డ్ లోన్ తీసుకునే వారికి కొత్త సవాళ్లను తెచ్చిపెట్టాయి. అవి ప్రజల పాలిట పిడుగులా మారాయి. గోల్డ్ లోన్ల చెల్లింపు కాలం, వడ్డీ రేట్లు, ఇతర షరతులు కఠినతరంగా మారాయి. ఒక్కో బ్యాంకులో ఈ నిబంధనలు వేర్వేరుగా అమలవుతున్నాయి. కానీ, రుణగ్రహీతలు ఇకపై జాగ్రత్తగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. వైద్య చికిత్స కోసం, పిల్లల చదువుల కోసం, వ్యాపారం నిమిత్తం, వ్యవసాయ అవసరాల కోసం తీసుకొనే రైతులు, మహిళలు, యువత ఇకపై జాగ్రతగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తీసుకున్న అప్పు మొత్తం వడ్డీసహా ఏడాదిలోగా చెల్లించాలంటే యాడికెళ్లి తేవాలని బాధపడవద్దు.ముందే ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకొని గోల్డ్‌లోను కోసం ముందుకెళ్లాల్సి ఉన్నది. ఎందుకంటే.. ఆర్బీఐ 2025 డ్రాఫ్ట్ మార్గదర్శకాలు గోల్డ్ లోన్లపై కఠిన నియంత్రణలను తీసుకొచ్చింది. గతంలో గోల్డ్ లోన్ తీసుకుంటే ఏడాదికి ఏడాది రెన్యూవల్ చేసుకొనే సౌలభ్యం ఉండేది. కానీ, ఇప్పుడు దానికి తొలగించారు. 12 నెలలు గరిష్ఠ పరిమితి విధించారు. 12 నెలలు దాటితే కచ్చితంగా రుణంతోపాటు వడ్డీ మొత్తం చెల్లించాల్సిందే. మళ్లీ రుణంగా కూడా అదే రోజు ఇవ్వరు. రుణం చెల్లించిన తర్వాత మరుసటి రోజు తిరిగి ఆ బంగారం ద్వారా రుణం నిబంధన పెట్టారు. నిబంధనల్లో కీలక అంశాలు:లోన్-టు-వాల్యూ నిష్పత్తి ప్రకారం బంగారం విలువలో 75 శాతం వరకు మాత్రమే రుణం పొందవచ్చు. రుణ మొత్తాన్ని వడ్డీతోసహా గరిష్ఠంగా 12 నెలల్లోగా చెల్లించాలి. ఈఎంఐ ఆధారిత రుణాలకు 36 నెలలు వరకు గడువు ఉన్నది. రుణం పునరుద్ధరించాలంటే కూడా కొన్ని షరతులు విధించింది. రుణం స్టాండర్డ్ స్థితిలో ఉండాలి. మొత్తం వడ్డీ చెల్లించబడి, కొత్త క్రెడిట్ అంచనా ఉండాలి. బంగారం విలువ నిర్ధారణ, వేలం ప్రక్రియలో పూర్తి పారదర్శకత తప్పనిసరిగా ఉండాలి. రుణ చెల్లింపు విఫలమైతే, బంగారం వేలం వేస్తారు. ఈ మేరకు రుణగ్రహీతకు సమాచారం ఇస్తారు. ఈ నిబంధనలు రుణగ్రహీతల రక్షణ, పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినవైనప్పటికీ, చెల్లింపు కాలం తగ్గడం, కఠిన షరతులు ప్రజలకు ఆర్థిక ఒత్తిడిని తెచ్చిపెట్టే ప్రమాదం ఉన్నది.

ఒక్కో బ్యాంకు ఒక్కో వడ్డీ:గోల్డ్ లోన్ల వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు కూడా బ్యాంకును బట్టి మారుతున్నాయి. కొన్ని బ్యాంకులు 88 శాతం వడ్డీ వేస్తే, మరికొన్ని కొంత ఎక్కువగా, మరికొన్ని తక్కువ వడ్డీలు విధిస్తున్నాయి. ప్రాసెసింగ్ ఫీజు విషయంలో కూడా వివిధ టారీఫ్‌లను కొనసాగిస్తున్నాయి. కొన్ని బ్యాంకులు 3 లక్షల వరకు ప్రాసెసింగ్ ఫీజు విధించకపోగా, మరికొన్ని బ్యాంకులు విధిస్తున్నాయి.

బ్యాంక్ ఆఫ్ బరోడా :వడ్డీ రేటు: 8.85 శాతం-9.6 శాతం (వ్యవసాయ రుణాలకు 8.85 శాతం నుంచి).చెల్లింపు కాలం: బుల్లెట్ చెల్లింపు కోసం 12 నెలలు, ఈఎంఐ కోసం 36 నెలలు.ప్రాసెసింగ్ ఫీజు: రూ. 3 లక్షల వరకు రుణాలకు ఫీజు లేదు, ఆపై 0.50%.ప్రత్యేకత: తక్కువ ప్రాసెసింగ్ ఫీజు మరియు వ్యవసాయ రుణాలకు అనుకూల వడ్డీ రేట్లు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వడ్డీ రేటు: 8.75%-9.45%.
చెల్లింపు కాలం: 12 నెలలు (బుల్లెట్), 36 నెలలు (ఈఎంఐ).
ప్రాసెసింగ్ ఫీజు: 0.50% ం జీఎస్టీ.
ప్రత్యేకత: వేగవంతమైన ప్రాసెసింగ్, తక్కువ డాక్యుమెంటేషన్.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు
వడ్డీ రేటు: 8.50%-9.90%.
చెల్లింపు కాలం: 12 నెలలు (బుల్లెట్), 24-36 నెలలు (ఈఎంఐ).
ప్రాసెసింగ్ ఫీజు: 0.50%-1% ం జీఎస్టీ.
ప్రత్యేకత: డిజిటల్ గోల్డ్ లోన్ సౌకర్యం.

ఐసీఐసీఐ బ్యాంక్
వడ్డీ రేటు: 8.75%-9.50%.
చెల్లింపు కాలం: 12 నెలలు (బుల్లెట్), 36 నెలలు (ఈఎంఐ).
ప్రాసెసింగ్ ఫీజు: 0.50%-1% ం జీఎస్టీ.
ప్రత్యేకత: వ్యక్తిగత అవసరాల కోసం ఫ్లెక్సిబుల్ రుణాలు.

కెనరా బ్యాంక్
వడ్డీ రేటు: 8.85%-9.25%.
చెల్లింపు కాలం: 12 నెలలు (బుల్లెట్), 36 నెలలు (ఈఎంఐ).
ప్రాసెసింగ్ ఫీజు: 0.50% ం జీఎస్టీ.
ప్రత్యేకత: వ్యవసాయ,వ్యక్తిగత రుణాలకు అనుకూలం.

వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు పోల్చిచూడాలి..

గోల్డ్ లోన్ తీసుకునే ముందు రుణగ్రహీతలు వివిధ బ్యాంకుల వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులను పోల్చి చూడాలి. ఏది మనకు అనుకూలంగా ఉంటుందో అంచనా వేసుకొని ఆ బ్యాంకులోనే రుణం తీసుకోవాలి. రుణం చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేసుకోవాలి. లేదంటే బంగారం వేలం వేయబడే ప్రమాదం ఉంటుంది. తీసుకున్న రుణం ఎంత? వడ్డీ ఎంత? ఈఎంఐ ఎంత? మొత్తం పరిగణనలోకి తీసుకోవాలి. ఆర్బీఐ నూతన నిబంధనలు గోల్డ్ లోన్‌లను మరింత క్రమబద్ధీకరించినప్పటికీ, రుణగ్రహీతలు తమ ఆర్థిక స్థితిని జాగ్రత్తగా విశ్లేషించి నిర్ణయం తీసుకోవాలి. లేదంటే, బంగారం కోల్పోవడంతో పాటు ఆర్థిక కష్టాలు కొని తెచ్చుకోవాల్సి ఉంటుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ ఆదివారం 15 । జూన్ । 2025

# సినీ, టీవీ నటుడు ఎ. గోపాలరావు మృతి



టాలీవుడ్ సీనియర్ నటులు, టీవీ ఆర్టిస్ట్ ఏ. గోపాలరావు (75) శనివారం నాడు ఉదయం పూట కన్నుమూశారు. ఆయన అంత్యక్రియలు నేటి సాయంత్రం మహాప్రస్థానంలో జరగనున్నాయి. అనిల్, సునీల్ అని ఆయనకు ఇద్దరు కుమారులున్నారు. అందులో అనిల్ ఇప్పటికే సీరియల్స్, సినిమాలు అంటూ బిజీగా ఉన్నారు. గోపాలరావు మృతి పట్ల సినీ, టీవీ సెలెబ్రిటీలు ప్రస్తుతం సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు. గోపాలరావు మరణంటాలీవుడ్ సీనియర్ నటుడు, టీవీ ఆర్టిస్ట్ అల్లం గోపాలరావు (75) శనివారం ఉదయం కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ఆయన తుది శ్వాస విడిచినట్టుగా తెలుస్తోంది. ఆయనకు సునిల్, అనిల్ అని ఇద్దరు కుమారులున్నారు. అందులో అనిల్ ఇప్పటికే సినిమాలు, సీరియల్స్ అంటూ బిజీగా ఉన్నారు. ఇక గోపాల రావు మరణ వార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు, టీవీ ఆర్టిస్టులు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు.

గోపాలరావు ఇప్పటికీ కొన్ని సీరియల్స్‌లో కనిపిస్తుంటారు. మేఘ సందేశం, నిండు నూరేళ్ల సావాసం అనే సీరియల్స్‌లో గోపాలరావు నటించారు. ఆయన చివరి సమయం వరకు నటిస్తూనే ఉన్నారని తెలుస్తోంది. ఇక ఆయన వెండితెరపై, బుల్లితెరపై కొన్ని వందల పాత్రలను పోషించినట్టుగా తెలుస్తోంది. ఈటీవీ, జీతెలుగు సీరియల్స్‌లో ఆయన ఎక్కువగా నటించినట్టుగా కనిపిస్తోంది.

## నవచిత్ర



# సీనియర్ స్టార్‌తో హిట్ బ్యూటీ రొమాన్స్!



తల అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో మరో సక్సెస్ ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన సినిమా తెలుగులోనూ బాగానే ఆడింది. రొటీన్ గ్యాంగ్ స్టర్ డ్రామా అనే రివ్యూలు వచ్చినా? వాటితో పనిలేకుండా బాక్సాఫీస్ వద్ద వసూళ్లతో సత్తా చాటింది. తాజాగా ఇదే కాంబినేషన్‌లో మరో చిత్రానికి రంగం సిద్ద మవుతోంది. అజిత్-ఆధిక్ కాంబినేషన్‌లో ఇది 2వ చిత్రం. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సక్సెస్ చూసి అజిత్ ఇచ్చిన అవకాశం ఇది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరు గుతున్నాయి. నవంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని సన్నాహాలు చేస్తున్నా రు. దీనిలో బాగంగా హీరోయిన్ గా శ్రీనిధి శెట్టిని తీసుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెతో సంప్రదింపులు జరుపుతున్నారు. మరికొంత మంది భామల్ని పరిశీలించినా వాళ్లకన్నా శ్రీనిధి ఆ పాత్రకు పర్ఫెక్ట్ గా సెట్ అవ్వడంతో ఆమెనే ఎంపికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవలే శ్రీనిధి 'హిట్ 3' తో తెలుగులో భారీ విజయం అందుకుంది. అంతకు ముందు కేజీఎఫ్ తో పాన్ ఇండియాలోనే ఫేమస్ అయింది. కానీ ఆ క్రేజ్ తో బిజీ నటి కాలేకపోయింది. ఇప్పుడిప్పుడే అవకాశాలు వస్తున్నాయి. తెలుగులో 'తెలుసు కదా' అనే చిత్రంలో నటిస్తోంది. ఇందులో సిద్దు జొన్నగడ్డకు జోడీగా కనిపించనుంది. అజిత్ తో ఛాన్స్ వస్తే తిరుగుండదు. శ్రీనిధికి కోలీవుడ్ లో మరో టర్నింగ్ పాయింట్ అవుతుంది. విక్రమ్ తో 'కోబ్రా'లో నటించినా ఆసినిమా పెద్దగా ఆడలేదు. అటుపై అక్కడ అవకాశాలు కూడా రాలేదు. తాజాగా అజిత్ సినిమాలో ఛాన్స్ అంటూ శ్రీనిధి పేరు తెరపైకి రావడంతో అమ్మడు నెట్టింట వైరల్ అవు తోంది. యాక్షన్ చిత్రాలకు శ్రీనిధి సెంటిమెంట్ గాను మారుతోంది. 'కేజీఎఫ్', 'హిట్' రెండు భారీ యాక్షన్ థ్రిల్లర్లే. శ్రీనిధి నటించిన ఆ రెండు సినిమాలు భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే.

# మీనాక్షి మేడం ఏంటి ఇలా తయారైంది?



ఈ ఏడాది ఆరంభంలో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సూపర్ హిట్ దక్కించుకున్న మీనాక్షి చౌదరి కెరీర్‌లో దూసుకు పోతుంది.

గత ఏడాది ఈమె నుంచి పలు సినిమాలు వచ్చాయి. వాటిల్లో లక్కీ భాస్కర్ మినహా మరే సినిమాలు అంతగా ఆడలేదు. అందుకే ఈసారి కాస్త జాగ్రత్తగా సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. ఇప్పటికే ఈమె చేస్తున్న సినిమాలను చూస్తే పక్కా హిట్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో కామెడీ యాంగిల్‌ను చూపించిన మీనాక్షి చౌదరి ముందు ముందు మరిన్ని గ్లామర్ షో పాత్రలను చేయడంతో పాటు, నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంపిక చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. సంగీతంలో మెరిసిన 'సౌండ్ ఆఫ్ లవ్' ప్రస్తుతం ఈ అమ్మడు నాగ చైతన్యకు జోడీగా ఒక సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇక నవీన్ పొలిశెట్టి మోస్ట్ అవైటెడ్ ఎంటర్‌టైనర్ అనగనగ ఒక రాజు సినిమా సైతం ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలోనూ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించబోతుంది. ఈ రెండు సినిమాలు కాకుండా మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఈ ఏడాది మరో రెండు సినిమాలకు కమిట్ కావాలని ఈ అమ్మడు భావిస్తుంది. కానీ రెండు సినిమాలు మాత్రమే ఈ ఏడాదిలో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. సినిమాల సంఖ్య పెంచకుండా ఎక్కువ హిట్స్ కొట్టాలని ఈమె కోరుకుంటుంది. మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలో ఈ మధ్య చాలా యాక్టివ్‌గా ఉంటుంది. గత ఏడాది నుంచి ఈమె ఫాలోవర్స్ సంఖ్య అత్యధికంగా పెరుగుతూ వస్తుంది. ఇన్‌స్టాలో దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మీనాక్షి చౌదరి వరుసగా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా స్టిఫ్‌గా కనిపించిన ఈ అమ్మడు, ఇప్పుడు చాలా సన్నగా కనిపిస్తోందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈమధ్య కాలంలో మీనాక్షి చౌదరి కొంత బరువు తగ్గి ఉంటుందా అనే చర్చకు ఈ ఫోటోలు తెర తీశాయి.

కెరీర్ ఆరంభంలో సన్నగా కనిపించిన మీనాక్షి చౌదరి మధ్యలో కాస్త బరువు పెరిగింది. ఇప్పుడు తిరిగి బరువు తగ్గింది. ముఖ్యంగా ఈమె ఈ ఔట్ ఫిట్‌లో సన్నని నడుముతో కనిపించడంతో అంతా కూడా వావ్ అంటున్నారు. ఈ విభిన్నమైన ఔట్ ఫిట్ కారణంగా మీనాక్షి మరింత అందంగా కనిపించడంతో పాటు, నెటిజన్స్ చూపు తిప్పనివ్వడం లేదు అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ముందు ముందు ఇలాగే మీనాక్షి ఫిజిక్‌ను మెయింటెన్ చేస్తే యంగ్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ గా మారే అవకాశాలు ఉంటాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# మేఘాలు చెప్పిన ప్రేమ కథ.. సంగీతంలో మెరిసిన 'సౌండ్ ఆఫ్ లవ్'



నరేష్ అగస్త్య, రుబియా ఖాతూన్ జంటగా నటిస్తున్న 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' సినిమా మీద మంచి పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతోంది. టీజర్‌తోనే ఆకట్టుకున్న ఈ సినిమా మ్యూజికల్ లవ్ స్టోరీగా వస్తోంది. ఇక సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా వచ్చిన 'సౌండ్ ఆఫ్ లవ్' అనే పాట అం దరినీ ఆ క ర్షి స్తోంది. ఈ పాటకు జస్టి న్ ప్రభా కరన్ సంగీతం అందించగా, రెహ్మాన్ రాసిన లిరిక్స్ చక్కగా కలిసిపోయాయి. అలాగే ఎస్పీబీ చరణ్, శశాతి రూపతి పాడిన గానం చాలా ఫీల్ ఇచ్చేలా ఉంది. మ్యూజిక్ కూడా సింపుల్‌గా ఎమోషనల్ టచ్ తో ఉంది. ప్రేమలో ఉండే భావాలను ఈ పాట బాగా హైలెట్ చేస్తోంది. ఇక పాటలో నరేష్, రుబియా జంటగా కనిపించారు. వీరి మధ్య కెమిస్ట్రీ చాలా నేచురల్‌గా కనిపించింది. రుబియా ట్రెండీ ఎండు కలర్ డ్రెస్సులో ఉండగా, నరేష్ కూల్ లుక్‌లో కనిపించడం ఆకర్షణీయంగా ఉంది. వీరి మధ్య ఉన్న భావోద్వేగాలు ఈ పాటకు మరింత బలాన్నిచ్చాయి. . న్యూ గ్లామర్‌తో ఇంకొంచెం ఘాటుగా! సినిమాకి విపిన్ రచయితగా, దర్శకుడిగా పనిచేస్తున్నారు. ఇక ఉమా దేవి కోటా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సినిమాలో రాధికా శరత్‌కుమార్, ఆమని వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరి అభినయం కూడా కథలో బాగా సహాయపడుతుందని అంచనా. 'సౌండ్ ఆఫ్ లవ్' పాట సినిమాపై అంచనాలను ఇంకా పెంచింది. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను త్వరలో ప్రకటించనున్నట్టు మేకర్స్ చెప్పారు. ప్రేమ కథల్ని ఇష్టపడే ప్రేక్షకులకు ఇది మంచి అనుభవాన్ని అందించబోతుందని అంటున్నారు. మొత్తంగా ఈ పాటతో సినిమాపై మంచి క్రేజ్ వచ్చింది. జస్టిన్ సంగీతం, విపిన్ దర్శకత్వం కలిపి ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా మార్చే అవకాశముంది. నరేష్ అగస్త్య, రుబియా ఖాతూన్ లవ్ జంటగా మంచి గుర్తింపు తెచ్చుకోవచ్చు. ఇక థియేటర్‌లో ఈ ప్రేమ ప్రయాణం ఎలాంటి మేజిక్ చేస్తుందో చూడాలి.

# బాత్ రూమ్ వీడియో షేర్ చేసి షాకిచ్చిన బిగ్‌బాస్ శివజ్యోతి



తీన్మార్ సావిత్రిగాబిగ్ బాస్ శివజ్యోతిగా బుల్లితెర ప్రేక్షకుల్ని తెలంగాణ యాసతో ఎంతగానో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. తీన్మార్ వార్తలతో పాపులర్ యాంకర్‌గా పేరు సంపాదించిన తీన్మార్ సావిత్రి అలియాస్ శివజ్యోతి.. బిగ్ బాస్ సీజన్ 3 కంటెస్టెంట్‌గా హౌజ్‌లోకి వెళ్లి మంచి పాపులర్ అయింది. దాదాపు 98 రోజుల పాటు హౌజ్‌లో ఉన్న ఈ భామ కంటెస్టెంట్స్‌కి గట్టి పోటే ఇచ్చింది. ఇక హౌజ్ నుండి బయటకు వచ్చాక పలు షోస్‌లో సందడి చేస్తూ అలరిస్తుంది. అలానే సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తనకి సంబంధించిన పలు వీడియోలు షేర్ చేస్తూ రచ్చ చేస్తుంది. శివజ్యోతి ఎక్కువగా తన భర్తతో కలిసి చేసిన వీడియోలే షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా బాత్ రూమ్ వీడియో షేర్ చేసి షాకిచ్చింది. బాత్ రూమ్ లో స్నానం చేస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. భర్తని ఇంప్రెస్ చేయడం ఎలా అనే రొమాంటిక్ క్యాప్షన్‌తో వీడియోని షేర్ చేయగా, ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుంది. శివజ్యోతి గ్లామర్ విషయంలో ఎప్పుడు హద్దులు దాటింది లేదు. కాని ఒక్కసారిగా ఇలా బాత్ రూమ్ వీడియో షేర్ చేయడంతో అందరు అవాక్కవుతున్నారు. ఈ వీడియోపై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఆ మధ్య శివ జ్యోతి ఓ వీడియోలో తన ఇంటిని పరిచయం చేస్తూ.. నాకు జీవితంలో రెండే రెండు కోరికలు ఉండేవి. ఒకటి ప్రేమించిన గంగూలిని పెళ్లి చేసుకోవడం, రెండోది సొంత ఇల్లు ఉండాలని. అలా జీవితంలో రెండు కోరికలు పూర్తయ్యాయి అని చెప్పింది. తన భర్తతో కలిసి ఇంటి తలుపులు తెరిచి ఇల్లు మొత్తం తన ఫ్యాన్స్ కి చూపించింది. అయితే ప్రస్తుతానికి శివజ్యోతి రాయల్ లైఫ్ అనుభవిస్తున్నా గతంలో మాత్రం చాలా కష్టాలు పడిందట. ఆ విషయాలు కూడా పలు సందర్భాలలో చెప్పుకొచ్చింది.

# నిజమైన సక్సెస్ అంటే అదే.. సమంత ఇంట్రెస్టింగ్ కామెంట్స్



టాలీవుడ్ అగ్ర నటి సమంత సక్సెస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. గతంలో తానకి విజయాలంటే కేవలం సినిమాల విజయాలు, స్టార్‌డమ్ అని భావించేదాన్నని అయితే ఇప్పుడు తన దృష్టిలో స్వేచ్ఛ అనేదే అసలైన సక్సెస్ ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంపై ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ.. విజయానికి నిర్వచనం ఏమిటని అడిగితే నేను వెంటనే స్వేచ్ఛ అని చెబుతాను. నిరంతరం అభివృద్ధి చెందడం, పరిణతి సాధించడం, దేనికీ బందీగా ఉండకపోవడమే నా దృష్టిలో నిజమైన స్వేచ్ఛ. అదే అసలైన విజయం అని సమంత వివరించారు. ప్రస్తుతం తాను చేస్తున్న పనులు తనకు ఎంతో ఉత్సాహాన్నిస్తున్నాయని, వాటిని పూర్తి చేయడం కోసం ప్రతిరోజూ ఎంతో ఆనందంగా నిద్రలేస్తున్నానని ఆమె తెలిపారు. బహుశా నా చుట్టూ ఉన్నవారు గతంతో పోలిస్తే నేను ఇప్పుడు విజయం సాధించలేదని అనుకోవచ్చు. కానీ నా వ్యక్తిగత దృష్టిలో నేను గతం కంటే ప్రస్తుతం ఎక్కువ సక్సెస్‌గా ఉన్నాను అని సమంత తెలిపారు.ప్రస్తుతం రక్త బ్రహ్మాండ్ అనే సినిమాలో నటిస్తున్న సమంత ఇటీవల 'శుభం' అనే చిత్రంతో నిర్మాతగా కూడా మారిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో అతిథి పాత్రలో మెరిసిన సమంత, ఇప్పుడు 'మా ఇంటి బంగారం' అనే మరో చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే మరిన్ని వరుస చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తానని ఆమె అభిమానులకు హామీ ఇచ్చారు.

# కుమారుడి అడ్మీషన్ కోసం ఇక్రిశాట్‌కి వెళ్లిన పవన్ కళ్యాణ్



పవన్ కళ్యాణ్, అన్నా లెజీనోవా ముద్దుల తనయుడు మార్క్ శంకర్ ఇటీవల పెద్ద ప్రమాదం నుండి తప్పించుకున్న విషయం తెలిసిందే. సింగపూర్‌లోని స్కూల్‌లో తాను చదువుకుంటుండగా, ఆ స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదం వలన మార్క్ శంకర్‌కి గాయాలయ్యాయి. కొంత కోలుకున్నాక కుమారుడిని హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. ఇక అప్పటి నుండి ఇక్కడే ఉంటున్న మార్క్ ఇప్పుడు స్కూల్‌కి వెళ్లేందుకు సిద్ధమయ్యాడట. స్కూల్స్ ప్రారంభమైన నేపథ్యంలో మార్క్ శంకరును ఇక్కడే చదివించాలని పవన్ కళ్యాణ్ డిసైడ్ అయినట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో పటాన్ చెరులోని ఇక్రిశాట్ ను పవన్ కళ్యాణ్ సందర్శించారు. కుమారుడి అడ్మిషన్ కోసం ఇక్రిసాట్ కి వెళ్లిన పవన్ కళ్యాణ్ అక్కడి టీచర్లతో మాట్లాడారు. అదే విధంగా ఇంటర్నేషన్ స్కూల్ లో సిలబస్, విద్యార్థులకు సదుపాయాలు, వసతులు మొదలైన విషయాల గురించి పవన్ అడిగి తెలుసుకున్నట్టు సమాచారం. ఇక ఇదే పాఠశాలలో మహేష్ బాబు పిల్లలు చదివారు. అల్లు అర్జున్ పిల్లలు కూడా ఈ స్కూల్‌లోనే చదువుతున్నట్టు తెలుస్తుంది.అయితే పవన్ కళ్యాణ్ రాక సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.. మరోవైపు ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ వాళ్ళు కూడా పవన్ కళ్యాణ్ వస్తున్నట్టుగా ఎవరికి తెలియకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మీడియాని కూడా లోపలికి రానివ్వలేదు. ఇక ఇదిలా ఉంటే పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ చిత్ర షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా సెట్స్‌లో ఇటీవలే పవన్ అడుగుపెట్టారు. ఇప్పటికే హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు తన పూర్తి కాన్సన్‌ట్రేషన్ ఉస్తాద్ భగత్ సింగ్ పైనే పెట్టాడు.పవన్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం జూన్ 12న విడుదల కావలసి ఉండగా, వీఎఫ్ఎక్స్ పనులు పూర్తి కాకపోవడంతో వాయిదా పడింది. జూలైలో రిలీజ్ అవుతుందని అంటున్నారు.

# స్వదేశానికి టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్.. కారణం ఏంటంటే..



**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రస్తుతం ఇంగ్లండ్‌లో ఉన్న టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ భారత్‌కు బయలుదేరినట్టు తెలుస్తోంది. ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా ఆయన స్వదేశానికి పయనమైనట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. త్వరలో భారత్, ఇంగ్లండ్ జాతీయ జట్ల మధ్య టెస్టు సిరీస్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే, ఈలోపే గంభీర్ ఇంగ్లండ్‌కు వెళ్లారు. ఇంగ్లండ్ లయన్స్ జట్టుతో భారత జూనియర్ జట్టు మ్యాచ్ తీరుతెన్నులను దగ్గరుండి పరిశీలించేందుకు గంభీర్ ఇంగ్లండ్‌కు వెళ్లారు. ఇంతలో ఫ్యామిలీ ఎమర్జెన్సీ గురించి తెలియడంతో గంభీర్ మళ్లీ స్వదేశానికి బయలుదేరాల్సి వచ్చింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా కూడా గంభీర్ ఇలాగే మధ్యలో స్వదేశానికి తిరిగి రావాల్సి వచ్చింది.ఈ నేపథ్యంలో గంభీర్ బాధ్యతలను అసిస్టెంట్ కోచ్ రయాన్ నిర్వహించనున్నారు. ఇంట్రాడే స్క్వాడ్ మ్యాచ్‌లో కోచ్ బాధ్యతలు రయాన్ నిర్వహిస్తారు. బౌలింగ్ కోచ్ మోర్కెల్, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ ఎప్పటిలాగే టీమ్‌కు అందుబాటులో ఉంటారు. ఇక వారంలోపు గంభీర్ తిరిగొచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. జూన్ 20న టెస్టు సిరీస్ ప్రారంభమయ్యే నాటికి గంభీర్ టీమిండియాకు అందుబాటులో ఉంటారు.స్టార్ బ్యాటర్‌లు విరాట్, రోహిత్ శర్మ టెస్టుల నుంచి తప్పుకోవడంతో ఈసారి ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ భారత్‌కు సవాలుగా మారనుంది. అనుభవజ్ఞులైన బ్యాటర్లు లేని టీమిండియా.. ఇంగ్లండ్‌ను ఎలా ఎదుర్కొంటుందో అన్న ఆసక్తి నెలకొంది. యువ క్రీడాకారులు టీమిండియాను ముందుకు నడిపించగలరన్న ధీమా టీమిండియా మేనేజ్‌మెంట్‌లో కనిపిస్తోంది. టీమిండియా చరిత్రలో కొత్త శకం ఆరంభమైందని కూడా అభిమానులు కామెంట్ చేస్తున్నారు. లీడ్స్, బర్మింగ్‌హామ్, లండన్‌లోని లార్డ్స్, ఓవల్, మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫర్డ్ స్టేడియాల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి.

# 20 ఏళ్ల రికార్డు.. కప్పు కష్టమే.. అంతా ఆ ఒక్కడి వల్లే!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఊహించిన దాని కంటే మరింత ఆసక్తికరంగా సాగుతోంది వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్. ఆస్ట్రేలియా-సౌతాఫ్రికా జట్లు నువ్వానేనా అంటూ పోటీపడుతుండటంతో సెషన్ సెషన్‌కు ఆధిపత్యం చేతులు మారుతోంది. ఆట రెండో రోజు అనేక అనూహ్య ఘటనలు జరిగాయి. ఆసీస్ స్కోరుకు దగ్గరగా వస్తుందనుకున్న ప్రొటీస్ కాస్తా 138 పరుగులకే కుప్పకూలింది. కంగారూ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 6 వికెట్లతో బవుమా సేన నడ్డి విరిచాడు. డేవిడ్ బెడింగ్‌హామ్ (45) తప్పితే మిగతా సౌతాఫ్రికా బ్యాటర్లంతా ఫెయిల్ అయ్యారు. అయితే డే-2 హీరో మాత్రం అలెక్స్ కేరీ అనే చెప్పాలి. అతడు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు.ప్రొటీస్ ఆలౌట్ అయ్యాక రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఆసీస్ వరుసగా వికెట్లు కోల్పోతూ వచ్చింది. 73 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ తరుణంలో ఒక ఎండ్‌లో స్తంభంలా పాతుకుపోయాడు అలెక్స్ కేరీ. 50 బంతుల్లో 5 బౌండరీల సాయంతో 43 విలువైన పరుగులు చేశాడతను. డబుల్ డిజిట్‌కు చేరడమే గొప్పగా మారిన పరిస్థితుల్లో అతడు ఒక ఎండ్‌ను కాపాడుతూ స్ట్రైక్ రొటేషన్ కొనసాగిస్తూ 43 పరుగులు చేశాడు. మిచెల్ స్టార్క్ (16)తో కలసి ఎనిమిదో వికెట్‌కు 60 పరుగులు

## నవక్రీడ

# పసిడి పట్టేసింది



**మ్యూనిచ్ (జర్మనీ)-నవభూమి:** భారత యువ షూటర్ సురుచి సింగ్ మరోసారి సంచలన ప్రదర్శనతో ఆకట్టుకుంది. 19 ఏళ్ల ఈ హరియాణా స్టార్ ఈ ఏడాది వరుసగా మూడోసారి ఐఎసఎసఎఫ్ వరల్డ్‌కప్‌లో వ్యక్తిగత స్వర్ణం కొల్లగొట్టింది. శుక్రవారం ఇక్కడ జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్లో సురుచి 241.9 పాయింట్లు స్కోరు చేసి చాంపియన్‌గా నిలిచింది. పారిస్ ఒలింపిక్స్ రన్నరప్, ఫ్రాన్స్ షూటర్ కామిల్లె (241.7) రజతానికి, చైనాకు చెందిన యావో కియాన్‌గ్జువాన్ (221.7) కాంస్యానికి పరిమితమయ్యారు.

ప్రస్తుత వరల్డ్ కప్‌లో భారత్‌కిదే తొలి పసిడి పతకం. ఇప్పటికే అంజుమ్, సిఫ్ట్ కౌర్ కాంస్యాలు నెగ్గారు. ఇక.. ఈ ఏడాది ఆరంభంలో బ్యూనస్ ఎయిర్స్, లిమా వేదికల్లో జరిగిన వరల్డ్ కప్‌లలో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో సురుచి రెండు స్వర్ణాలు నెగ్గిన సంగతి తెలిసిందే.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**